

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-2-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 21 పేజీలు: 16 వెల: 6.50


భారత్‌కు వీసా సేవలు పునరుద్ధరించిన బంగ్లా 5లో

'సర్' విధులకు న్యాయాధికారులు





# ట్రంప్‌కు షాక్!

## ప్రతీకార సుంకాలను కొట్టివేసిన అమెరికా సుప్రీంకోర్టు

### భారత్‌పై విధించిన 18% కూడా అనధికారికమే

### నా దగ్గర ప్లాన్-బి ఉంది: ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కి సుంకాల విషయంలో ఎదురుదెబ్బ తగిలింది. ట్రంప్ ప్రతీకార సుంకాలను ఆ దేశ సుప్రీంకోర్టు కొట్టివేసింది. టారిఫ్‌లను విధించే అధికారం అధ్యక్షుడికి లేదని కోర్టు తేల్చిచెప్పింది. ఆర్థిక విధానానికి కేంద్రబిందువుగా, ప్రధాన విదేశాంగ విధాన సాధనంగా సుంకాలను వాడుకోవడాన్ని వ్యతిరేకించింది అధ్యక్షుడి నిర్ణయం >>2



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు సమక్షంలో నైపుణ్య శిక్షణ, మౌలిక సదుపాయాల కల్పనపై ఎంఒయుల దృశ్యం

## ఎఐ డేటా హబ్‌గా మారనున్న విశాఖ

డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకు..

రాష్ట్రంలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ తదితర క్లస్టర్లు

ఢిల్లీ ఎఐ ఇంపాక్ట్ సదస్సులో సిఎం చంద్రబాబు

నైపుణ్యశిక్షణ, మౌలిక సదుపాయాల కల్పనపై 7ఎంఒయులు

# భవిష్యత్తు అమరావతి క్వాంటందే

**విజయవాడ,ఫిబ్రవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటం వ్యాలీపై సమీప భవిష్యత్‌లో ప్రపంచమంతా మాట్లాడే రోజు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖ, ఏఐ డేటా హబ్‌గా మారుతుంది. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్ పరికరాల తయారీకి క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన అయ్యింది. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారు. ప్రధాని మోదీ ఆకాంక్షను దేశం సాధించి తీరుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందన్న విశ్వాసం ఉంది. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐ వినియోగానికి ప్రయత్నిస్తున్నాం. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోంది. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయి. పెద్దఎత్తున పెట్టుబడుల ఆకర్షణతో పాటు క్వాంటం ఎకోసిస్టం తీర్చిదిద్దుతున్నాం. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.ఇందులో భాగంగా ఏఐ యాక్సిలరేటర్స్ ఫ్యూయలింగ్ ఇండియాస్ ఎకనామిక్ గ్రోత్ అనే అంశంపై జరిగే సెషన్‌లో అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, కేంద్రమంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి సీఎం >>2

# కల్తీ నెయ్యిపై రగడ..రగడ





దేవుడి ఫొటోలతో కౌన్సిల్‌లో వైసిపి సభ్యుల నిరసన

చెప్పులు వేసుకుని దేవుడి ఫొటోలతో మనోభావాలను దెబ్బతీసారు: టిడిపి

వరుసగా మళ్లీ శాసనమండలి వాయిదా

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎపి శాసనమండలి మరోసారి నిరసనలకు వేదికగా మారింది. అధికార, ప్రతిపక్షాల పరస్పర ఆరోపణలు దూషణలతో గందరగళ వాతావరణం నెలకొంది. తిరుమలలో కల్తీ నెయ్యి వినియోగంపై ఒకరిపై మరొకరు నిందారోపణలు చేసుకున్నారు. ముఖ్యంగా వైసీపీ ఎమ్మెల్సీలు తిరుమల వెంకటేశ్వరుడి ఫోటోలతో నిరసన తెలపడం నిప్పు రాజేసినట్లు అయ్యింది. శాసనసభావ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ నిరసన తెలుపుతున్న వైఖరి సరికాదని పదేపదే హెచ్చరించినా వైసీపీ సభ్యులు పట్టించుకోలేదు. సభ ప్రారంభం అయినప్పటి నుంచి గందరగోళ వాతావరణం కొనసాగింది. హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇంద్రాపూర్ నెయ్యి పూర్తిగా కల్తీతో కూడుకున్నాయని, వాటిని తిరుమలతో ఉపయోగించినందుకు సభముఖ్యంగా క్షమాపణలు చెప్పాలని వైసీపీ సభ్యులు పట్టు పట్టారు. అయితే చెప్పులు వేసుకుని దేవుడి బొమ్మలు పట్టుకుని తమ మనోభావాలను దెబ్బతీసారని టిడిపి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలిలో నిరసన వ్యక్తం చేయడానికి చేయడానికి తీసుకువచ్చిన దేవుడి ఫోటోలను వైసీపీ సభ్యులు విసిరేసి వెళ్లిపోవడం సరికాదని వారు ఆరోపించారు. హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి సరఫరాపై చర్చించాలని వైసీపీ సబ్యులు రవిబాబు, తూమాటి మాధవరావు, మంగమ్మలు ఇచ్చిన వాయిదా తీర్మానాలను మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు తిరస్కరించారు. దీనితో ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు, వెంకటేశ్వరస్వామి ఫోటోలను చేతపట్టుకుని, ప్లకార్డులతో పోడియంను చుట్టుముట్టి ఆందోళనకు దిగారు. తమకు సమాధానం ఇవ్వాలని, ఈ అంశంపై చర్చకు అనుమతి ఇవ్వాలని బొత్స సత్యానారాయణ డిమాండ్ చేశారు. వైసీపీ సభ్యుల ఆందోళనతో సభ వాయిదా పడింది. తిరిగి కొద్దిసేపటికి సభ మొదలైనా మరోమారు కూటమి సభ్యులు ఆందోళనకు దిగారు. >>2

## రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో ఏక సభ్య కమిటీ



**తిరుమల, ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీలో ,శాసనమండలిలో పెద్ద దుమారం రేపిన కల్తీనెయ్యి వ్యవహారంలో అసలు సూత్రదారులెవరనే నిగ్గుతేల్చేందుకు ఎట్టకేలకు ప్రభుత్వం విశ్రాంత ఐఎఎస్ అధికారి దినేష్‌కుమార్‌తో ఏకసభ్యకమిటీ ఏర్పాటుచేసింది. ఆయన త్వరలోనే బాద్యతలు చేపట్టి గతంలో సిబిఐ సిట్ ఇచ్చిన నివేదికపై పూర్తిస్థాయిలో >>2



## డిజిపి, డిఎస్పీలు ఏం చేస్తున్నారు?

అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో సుప్రీంకోర్టు ఆగ్రహం

మీరు దర్యాప్తు చేయలేకపోతే కేసు సిబిఐకి అప్పగిస్తామని హెచ్చరిక

నవంబరు 18లోపు ట్రయల్ కోర్టు విచారణ పూర్తికావాలని ఆదేశం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన వైసీపీ నేత అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో పోలీసులు ఈ కేసు విషయంలో వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్యాప్తు సంస్థలు, నిందితుడు ఒక్కటయ్యారు అనే రీతిలో వ్యవహరించారని మండిపడింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును >>2

# ప్రేమిస్తే.. చంపేస్తారా!

## రైల్వే ట్రాక్‌పై శవమై తేలిన ప్రేమికుడు

అమ్మాయి బంధువులే చంపారంటున్న తల్లిదండ్రులు

కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం చేసిందని ఆరోపణ

కర్నూలు నగరంలో ప్రేమ జంటపై పెద్దల దుర్మార్గం



హుస్సేన్ పీరా(ఫైల్)

**కర్నూలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** వయసులో ఉన్న పిల్లలు ప్రేమించుకుంటే.. చంపేస్తారా.. ఇదేనా న్యాయం.. ఇదెక్కడి దుర్మార్గం అంటూ ఓ అబ్బాయి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతూ ప్రశ్నిస్తున్నారు. ఇన్ని చట్టాలు.. ఇంత అభివృద్ధి జరిగినా ఇలాంటి ఆటవిక చర్యలు ఆగవా అంటూ దుమ్మెత్తి పోస్తున్నారు. గతంలో తమ కళ్ళెదుటే దారుణంగా కొట్టారు.. మళ్ళీ కర్నూలులో కనిపిస్తే చంపేస్తామంటూ.. వార్నింగ్ ఇచ్చారు. ప్రేమ మోహంలో కర్నూలుకు వచ్చిన అబ్బాయిని చంపి రైల్వే ట్రాక్ పై పడవేశారంటూ రోదిస్తున్నారు. తమ బిడ్డను చంపిన వారికి కఠిన శిక్షలు వేసి న్యాయాన్ని బతికించాలని ఆ తల్లిదండ్రులు ప్రాధేయ పడుతున్నారు. మరి ఆ బడా బాబులను చట్టం శిక్షిస్తుందా..లేక..కర్నూలు నగర శివారులలోని సాయి కృష్ణ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హుస్సేన్ పీరా అనే అబ్బాయి గురువారం ఉదయం రైల్వే ట్రాక్ పై శవమై కనిపించాడు. మొదట రైల్వే పోలీసులు గుర్తుతెలియని శవంగా తేల్చి మీడియాకు వివరాల అందించారు. మీడియా కథనాలతో విషయం తల్లిదండ్రులకు తెలిసింది. నంద్యాల జిల్లా వెలుగోడు మం డలం మంచాలకట్ట గ్రా మానికి చెందిన హుస్సేన్ వల్లి, రమీజాభి దంప తుల కుమారుడు హు స్సేన్ పీరా కర్నూలు నగర శివారులోని సాయి కృష్ణ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. అదే కళా శాలలోని ఒక అమ్మాయితో ప్రేమలో పడ్డట్టు తెలుస్తోందని హుస్సేన్ తల్లిదండ్రులు చెబుతున్నారు. గతంలో అమ్మాయి బంధువులు కళాశాలకు వచ్చి కళాశాలలో విచారించి అబ్బాయిని వారి స్టైల్ లో మందలించారు. అప్పుడే అబ్బాయి తల్లిదండ్రులు తమ కుమా రుడుని కళాశాల నుంచి తీసుకెళ్తామని సర్టి ఫికెట్లు ఇవ్వమని అడిగారు. అయితే కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వ కుండా ఇక్కడేఉండి చదవాలని >>2

# శ్రీశైలంలోను కల్తీ నెయ్యి!



సమగ్ర విచారణ జరపాలన్న చైర్మన్ రమేష్‌నాయుడు

జగన్ హయాంలోని ఓ మంత్రి, ఎమ్మెల్యే, అధికారి హస్తం ఉందని ఆరోపణ

మరికొన్ని పుణ్యక్షేత్రాలకూ అదే కల్తీ నెయ్యి?

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వ హాయంలో శ్రీశైలదేవస్థానంకు కల్తి నెయ్యి సరఫరపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని శ్రీశైలందేవస్థానం దర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి.రమేష్‌నాయుడు డిమాండు చేసారు.శుక్రవారం చైర్మన్ రమేష్ నాయుడు విలేఖర్లతో మాట్లాడుతూ విజయడైరి నుండి తప్పించి రాజేష్ కార్పోరేషన్‌కి ఎలాంటి అనుభవం లేకపోయిన విష్ణు దగ్గర నుండి నెయ్యి తీసుకోని బోలేబాబా నుండి సరఫరా చేయించడం జరిగిందని చెప్పారు.కల్తి నెయ్యిని సరఫరా చెయించడం వెనుక ఆనాడు జగన్‌మొహన్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్న ఒక మంత్రి,ఎమ్మెల్యే,రాష్ట్ర స్థాయి అధికారి హస్తం ఉందని ఆరోపించారు.మే 2023 నుండి మార్చి 2024 వరకు జరిగిన కల్తి నెయ్యిపై విచారణ జరపాలని కోరారు.వైసిపి హాయంలో జరిగిన కల్తి నెయ్యి వ్యవహారంపై రాష్ట్ర స్థాయిలో ఒక సిట్‌లాంటి కమిటి ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ని డిమాండు చేయడం జరుగుతుందని చెప్పారు.వైస్ జగన్‌మొహన్‌రెడ్డి ఎన్నడు కూడా హిందూ ధర్మంను పాటించలేదని,తిరుమలకు పట్టు వస్త్రాల సమర్పణకు ఎనాడు కూడా సతీసమేతం >>2

20 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు

# 200 యూనిట్లు ఉచిత విద్యుత్



100 శాతం సబ్సిడీతో పిఎం సూర్యఘర్

ఆక్వా రైతులకు రూ.1.50కే విద్యుత్ సరఫరా

ఏప్రిల్ 1నుంచి చేనేత, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్: మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,ఫిబ్రవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంగా ఇంధన రంగం ఉందని ఆ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఇంధనశాఖమంత్రి మాట్లాడుతూ దేశంలో విద్యుత్ సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని, విద్యుత్ సంస్కరణలతోనే హైదరాబాద్ లో ఐటీ రంగం అభివృద్ధి చెందిందన్నారు. 2014–19లో అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపామని తెలిపారు. 2014–19లోనే రెన్యుబుల్ ఎనర్జీని 7 గిగావాట్లకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదేన్నారు.2019– 24 మధ్య కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేసిందని, 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.30 వేల కోట్లు భారం వేశారన్నారు. రెన్యుబుల్ ఎనర్జీ పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి వైసీపీ ప్రభుత్వం తరిమి కొట్టిందన్నారు.అప్పుల్లో కూరుకుపోయిన విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది అన్నారు.దేశంలో తొలిసారి 13 పైసలు ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్‌ఎనర్జీ పాలసీ ద్వారా 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నామని,.వ్యవసాయ, అనుబంధ రంగాలకు రోజుకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. అన్నీ వర్గాల వినియోగదారులకు 24 గంటల నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఈ బడ్జెట్‌లో 13 వేల కోట్లు సబ్సిడీకి కేటాయించామన్నారు. విద్యుత్ సబ్సిడీ ద్వారా 22 లక్షల మంది >>2





## లా సెట్ నోటిఫికేషన్ విడుదల

మార్చి 12లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

**తిరుపతి,పిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం- 2026 లాసెట్, పిజిలాసెట్ ప్రవేశపరీక్షలను నిర్వహిస్తుంది. ఇందుకు మూడు సంవత్సరాల ,ఐదు సంవత్సరాల ఎల్.ఎల్.బి. ఎల్.ఎల్.ఎం. కోర్సుల్లో ప్రవేశాల పరీక్ష ఆన్లైన్ దరఖాస్తుల వివరాలు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభమైందని, ఆలస్య రుసుము లేకుండా మార్చి 12వతేదీ లోపు >>2



# బిడ్డకు తల్లే సర్వస్వం..

## తండ్రి పేరు అక్కర్లేదు: బాంబే హైకోర్టు చరిత్రాత్మక తీర్పు

**ముంబై, ఫిబ్రవరి 20:** సమాజంలో పాతుకుపోయిన పితృస్వామ్య విధానాలకు చరమగీతం పాడుతూ బాంబే హైకోర్టుకు చెందిన ఔరంగాబాద్ బెంచ్ ఒక చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. బిడ్డ గుర్తింపునకు తండ్రి పేరు తప్పనిసరి కాదని, తల్లి పేరు, కులంతోనే అన్ని హక్కులు వర్తిస్తాయని స్పష్టం చేసింది. అత్యాచారం వల్ల జన్మించిన 12 ఏళ్ల బాలిక స్కూల్ రికార్డుల నుంచి ఆమె తండ్రి పేరును పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన 12 ఏళ్ల కుమార్తె తరఫున హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై జరిగిన అత్యాచారం వల్లే పాప జన్మించిందని,ఆ తర్వాత నిందితుడు 2022లో జరిగిన ఒక సెటిల్మెంట్‌లో బిడ్డతో తనకు ఎలాంటి సం బంధం లేదని రాసిచ్చాడని ఆమె పేర్కొన్నారు.

అయినప్పటికీ, స్కూల్ రికార్డుల్లో తండ్రి పేరు, ఆయన కులం (మరాఠా) ఉండటం వల్ల తన కుమార్తె సామాజికంగా ఇబ్బందులు పడుతోం దని తెలిపారు. తన కుమార్తెకు తన కులమైన 'మహార్' (ఎస్సీ)ని వర్తింపజేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఒంటరి తల్లిని బిడ్డకు పూర్తిస్థాయి సంరక్షకురాలిగా గుర్తించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అది దయతో చేసే పని కాదని స్పష్టం చేసింది. బాధ్యతలేని తండ్రి కులాన్ని బిడ్డ మోయాల్సిన అవసరం లేదని, తల్లి సామాజిక హోదానే బిడ్డకు వర్తిస్తుందని తేల్చిచెప్పింది. స్కూల్ నిబంధనల పేరుతో ఈ మార్పులు చేయలేమని విద్యాశాఖ అధికారులు చెప్పడాన్ని కోర్టు తోసి పుచ్చింది. గతంలో సుప్రీంకోర్టు కూడా పాస్ పోర్ట్, జనన ధ్రువీకరణ పత్రాల విషయంలో తండ్రి పేరు లేకుండా తల్లి అనుమతితోనే జారీ చేయవచ్చని తీర్పు ఇచ్చింది. ఇప్పుడు బాంబే హైకోర్టు కులం విషయంలోనూ స్పష్టతనివ్వడం దేశవ్యాప్తంగా ఉన్న ఒంటరి తల్లులకు గొప్ప ఊరటనిచ్చింది.

21-2Pg2exHNWMJQE.qxd:21-2Pg2exHNWMJQE.qxd 1/1/02 7:07 AM Page 1





శుక్రవారం హిందూపురంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న బాలయ్య దంపతులు

# నా కేర్ ఆఫ్ హిందూపురమే..

## బాలయ్య సొంతింటి నిర్మాణానికి భూమి పూజ

**హిందూపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** పుట్టింది చెన్నైలో.. పెరిగింది హైదరాబాదులో.. నేను సొంతంగా ఇల్లు కట్టుకుంటున్నది హిందూపురంలోనే.. నా కేర్ ఆఫ్ అడ్రస్ ఇక్కడే అని స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో శుక్రవారం ఉదయం 10:42 నిమిషాలకు బాలయ్య, వసుంధర దేవి దంపతులు సొంత ఇంటి నిర్మాణానికి వేద మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ చేశారు. హిందూపురం శివారు ప్రాంతంలో పెనుకొండకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కొట్నూరు చెరువు కట్ట ఎదురుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సర్వే నంబర్ 445లో 81 సెంట్ల జాగా నందు ఇంటి నిర్మాణం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి నందమూరి తారక రామారావును ఇక్కడి నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా గెలిపించిన ప్రజలు తనను కూడా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించాలని కృతజ్ఞతలు చెప్పారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శరవేగంగా పనులు చేపడుతున్నామన్నారు. అభివృద్ధికి సహకరించిన టీడీపీ నాయకులు, మీడియాకు ప్రత్యేకంగా చెప్పారు. ఇందు గలడు అందు గలడు ఎందెందు వెతికినా అందందే గలడు అన్నట్టుగా.. తాను ఇక్కడ ఎమ్మెల్యేగా.. హైదరాబాద్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ గా.. సినీ హీరోగా ఉన్నానని చెప్పారు. విశాలమైన ఇల్లు తన కోసమే కాకుండా ఇక్కడికి వచ్చే కార్యకర్తలకు కూడా ఉపయోగపడేలా నిర్మాణం ఉంటుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో తానుంటున్న ఇల్లు నాన్న ఎన్టీ ఆర్ కట్టించింది అని చెప్పారు. తాను సొంతంగా ఇల్లు కట్టుకుంటున్నది హిందూపురంలోనే అని సంతోషంగా ఉందన్నారు. కాగా ధర్మవరం ఆర్ అండ్ బిడివిజన్ నుంచి హిందూపురం కేంద్రంగా ఆ శాఖ డివిజన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోజారీ చేసిందని వెల్లడించారు. డివిజన్ కేంద్రం ఇక్కడ రావడానికి తనతోపాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృషి చేశారని చెప్పారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ పర్యవేక్షించారు. అనంతరం నాయకులు, ప్రజాప్రతి నిధులు, అధికారులు బాలయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుం డుమల తిప్పేస్వామి, ఎంపీ పార్థసారథి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున దంపతులు, డీఎస్పీ మహేష్ దంపతులు, నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# కల్తీ నెయ్యిపై రగడ..రగడ

>> ఛైర్మన్ పోడియం వద్దకు వెళ్లి.. దేవుడిని అవమానించిన వైసీపీ సభ్యులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేవదేవుడిని వైసీపీ సభ్యులు అవమానించారంటూ కూటమి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. దేవుడిని తాము అవమానించలేదంటూ వైసీపీ ఎమ్మెల్సీలు పోడియం వద్దకు వచ్చారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వెంటనే మండలి సమావేశాన్ని ఛైర్మన్ సోమవారానికి వాయిదా వేశారు. మండలి సమావేశాలు వాయిదా వేసిన తరువాత కూటమి సభ్యులు మండలి ఛైర్మన్‌కు కలిసి దేవుడిని అవమానించిన అంశంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ సభ్యులను పిలిచి మాట్లాడతానని ఛైర్మన్ తెలిపారు. అయితే బహిరంగంగా క్షమాపణలు చెప్పించి, లెంపలేసుకునేలా చర్యలు తీసుకోవాలని కూటమి సభ్యులు డిమాండ్ చేశారు. నిరసనలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, గొట్టిపాటి రవి, స్వామి, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర తదతరులు పాల్గొన్నారు. ఈసారి మండలి సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి గందరగోళ వాతావరణం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా గత మూడు రోజులుగా పరిస్థితి మరింతగా దిగజారింది. కూటమి, ప్రతిపక్ష సభ్యుల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. పదేపదే సభను వాయిదా వేసినప్పటికీ పరిస్థితి అదుపులోకి రావడం లేదు. ఇరువర్గాలు పోడియంను చుట్టుముట్టి ఆరోపణలు చేయడంతోనే సరిపోతోంది. గతంలో హుందాగా జరిగిన మండలి సమావేశాలు గందరగోళవాతావరణంలో కొనసాగడం సరికాదని చంద్రాబాబునాయుడు. లోకేష్‌లు వ్యాఖ్యానించారు.

# శ్రీశైలంలోను కల్తీ నెయ్యి!

>> గా రాలేదని అన్నారు.ఓంటరిగానే వచ్చి తిరుమల పట్టు వస్త్రాలను సమర్పిచారని అన్నారు. శ్రీశైలంకు ఎనాడు రాలేదని,మీ ప్రభుత్వ హాంయంలో విగ్రహాలను ధ్వంసం చేయడం,రథాలను తగలబెట్టడం వంటి కార్యక్రమాలు చేసారని అన్నారు.ఈ కల్తి నెయ్యి ఇతర పుణ్యక్షేత్రాలకు కూడా సరఫరా చేసిఉంటారని అనుమానం వ్యక్తం చేసారని అన్నారు.శ్రీశైలంలో 9వ తేది నాడు జరిగిన సంఘటనపై అవాస్తవాలను ఊదరగోట్టారని తెలిపారు.హిందూ దేవాలయాల గురించి,హిందు ధర్మం గురించి పాటించని వ్యక్తివి మీరు కూడా దేవాలయాల గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని అన్నారు.శ్రీశైలంలోశివస్వాములందరికి మంచి దర్శనం కల్పించామని తెలిపారు.శ్రీశైలంలో కుట్రకోణంగా జరిగినా సంఘటనపై కూడా ఒకహైలేవెల్ కమిటిని ఏర్పాటు చేసి విచారణ జరపాలని కోరారు.

### రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిటీ

>> మరింత సమగ్రంగా 45రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులో ఇప్పుడు ఏం వెలుగుచూడనుందనేది మాత్రం సంచలనమే. 2019-24 మధ్యకాలంలో తిరుమలకు లడ్డూలకు కల్తీనెయ్యిసరఫరా జరిగిన కేసులో ఇదివరకే సుప్రీంకోర్టు కలుగజేసుకుని నిపుణులతో సిట్ పేరుతో కమిటీని నియమించింది. ఈ కమిటీ అధికారులు క్షేత్రస్థాయిలో అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేపట్టి కీలక విషయాలను నివేదికగా ప్రభుత్వానికి అందజేశారు. పాత్రధారులను తేల్చిన సిట్ అసలు సూత్రధారుల జోలికెళ్ళకపోవడంతో దీనిపై లోతుగా అధ్యయనం చేసి ఎవరి పాత్ర ఎంత అనేది తేల్చాలనేది ప్రభుత్వం నిర్ణయం. కల్తీనెయ్యి బాగోతంలో టెండర్ నిబంధనలు మార్చి వారికి అనుకూలంగా తయారుచేసుకోవడం, ఆపై కల్తీనెయ్యిగా గుర్తించినా రద్దుచేయకపోవడం వంటివి ఇప్పుడు కీలకంగా ఏకసభ్యకమిటీ దర్యాప్తు సాగనుంది. కల్తీ వ్యవహారంలో కర్త,కర్మ,క్రియ ఎవరున్నారనేది తేల్చాలనే దృఢనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. ఈ ఏకపక్ష కమిటీ దర్యాప్తు చేపడితే ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయనేది కూడా అందరిలోనూ ఆందోళనకలిగిస్తోంది. విశ్రాంత ఐఎఎస్ అదికారి దినేశ్‌కుమార్ సమర్థవంతమైన పాలన అదికారిగా పేరుంది. ఆయన నాయకత్వంలో కల్తీనెయ్యి వ్యవహారంలో లడ్డూల తయారీకి 60లక్షల కిలోల కెమికల్స్ వాడారని సిట్ వెలుగులోకి తెచ్చిన నివేదికపై కీలకంగా విచారణ చేయన్నారు.

# ట్రంప్‌కు షాక్!

>> వినియోగదారులు, వ్యాపారాలకు ఖర్చులను పెంచిందని వ్యాఖ్యానించింది. ట్రంప్ వివాదాస్పద నిర్ణయానికి వ్యతిరేకంగా ఆ దేశ సుప్రీంకోర్టు ఇచ్చిన మొదటి తీర్పు ఇదే. గతేడాది ఏప్రిల్ 1న లిబరేషన్ డే పేరుతో ట్రంప్ పరస్పర సుంకాలను ప్రకటించి వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. ధర్మాసనంలో మొత్తం 9 మంది న్యాయమూర్తుల్లో ఆరుగురు ట్రంప్ సుంకాలను వ్యతిరేకించగా ముగ్గురు మాత్రమే సమర్థించారు. ఈ తీర్పును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ రాశారు. ఆయనతో పాటు ముగ్గురు లిబరల్ న్యాయమూర్తులు, సంప్రదాయవాదులైన నీల్ గోర్సు చ్,అమీ కోనీ బారెట్ కూడా ట్రంప్ సుంకాలను వ్యతిరేకించారు. ఏకపక్షంగా సుంకాలను విధించే అసాధారణ అధికారాన్ని అధ్యక్షుడు నొక్కి చెబుతున్నారు అని జస్టిస్ రాబర్ట్స్ పేర్కొన్నారు. ట్రంప్ యంత్రాంగం ఏ చట్టాన్ని సూచించలేదని, కాంగ్రెస్ గతంలో ఐఈఈపిఎ చట్టం సుంకాలకు వర్తింపజేయవచ్చని చెప్పిందని ఆయన అన్నారు. ఇంత వరకూ వివిధ దేశాల నుంచి వసూలు చేసిన సుంకాలను తిరిగి చెల్లించాలని తేల్చిచెప్పింది. భారత్‌పై కూడా ట్రంప్ 18 శాతం సుంకాలను విధించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ అనుమతి లేకుండానే ట్రంప్ ప్రధాన విధానపరమైన చర్యలు తీసుకోవడానికి అనుమతించిందని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది.

**నాదగ్గర ప్లాన్ బి ఉంది...ఇది ఎంతో అవమానకరం...ట్రంప్..!**

సుంకాల ఉత్తర్వులను రద్దుచేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అద్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. సుప్రీంకోర్టు తీర్పుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన తన వద్ద ప్లాన్ బి ఉందని వ్యాఖ్యానించారు. గవర్నర్లతో జరిగిన ప్రైవేట్ సమావేశంలో సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయం అవమానకరం అని అభివర్ణించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సుంకాలపై సుప్రీంకోర్టు నిర్ణయం వెలువడిన సమయంలో ట్రంప్ రెండు పార్టీలకు చెందిన దాదాపు 24 రాష్ట్రాల గవర్నర్లతో ప్రైవేట్‌గా సమావేశమయ్యారు. తీర్పుపై తక్షణమే వైట్‌హౌస్ స్పందించలేదు.

# భవిష్యత్తు అమరావతి క్వాంటందే

>> పాల్గొన్నారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకు వెళ్లడంపై ఏపీ దృష్టి సారిస్తోందని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించేలా క్వాంటం ఎకోసిస్టంను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్థలతో 7 ఒప్పందాలు చేసుకుంది. క్వాంటం, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు యుఎన్‌ఐసీసీతో ఒక ఎమ్ఓయు కుదుర్చుకుంది. క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో లక్ష మంది యువతకు శిక్షణ ఇచ్చేలా ఐబిఎంతో మరో ఎమ్ఓయు చేసుకుంది. ఏపీలో క్వాంటం ఏఐ వర్సిటీ ఏర్పాటుపై ఎన్ఐఇఎల్ఐటీ తో ఒకటి, రాష్ట్ర స్థాయి ఏఐ టెక్ హబ్ 5 లేయర్డ్ స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మించేలా మరొక ఒప్పందం చేసుకుంది. ఏపీలోని 50 ఉన్నత విద్యా సంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేలా భారత్ జెన్‌నెక్స్ జెన్ఐబీఎంలతో మరో ఒప్పందం కుదుర్చుకుంది. ఏఐ అకాడమీ, ఏఐ శాండ్ బాక్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థ కూడా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు వైజర్ సంస్థ మరో ఎంవోయు చేసుకుంది. ఏపీలో ఏఐ ట్యూటర్ ఏర్పాటుకు ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఇంకో ఎవోయుకుదుర్చుకుంది.

ఏపీలోని 50 ఉన్నత విద్యా సంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేలా భారత్ జెన్‌నెక్స్ జెన్ఐబీఎంలతో మరో ఒప్పందం కుదుర్చుకుంది. ఏఐ అకాడమీ, ఏఐ శాండ్ బాక్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థ కూడా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు వైజర్ సంస్థ మరో ఎంవోయు చేసుకుంది. ఏపీలో ఏఐ ట్యూటర్ ఏర్పాటుకు ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఇంకో ఎంవోయూ కుదుర్చుకుంది.

# ప్రేమిస్తే..చంపేస్తారా!

>> నిర్ణయించింది. అయితే అక్కడి విద్యార్థులకు కావలసిన కట్టుదిట్టమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో అమ్మాయి అబ్బాయి తిరిగి కలిసినట్లు తెలుస్తోందన్నారు. దీంతో విషయం వివాదంగా మారింది. గత వారంలో అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు కళాశాల వద్దకు వచ్చి అబ్బాయిని మాధవి నగర్ శకుంతల కళ్యాణమండపం ప్రాంతంలోని ఒక కార్యాలయానికి తీసుకెళ్లి దారుణంగా హింసించారు. అంతేగాక గాయపడిన అబ్బాయితో అతని తండ్రికి ఫోన్ చేయించి కర్నూలుకు పిలిపించారు. తన ముందే ఆ అబ్బాయిని మరింత దారుణంగా హింసించారని బాధిత తండ్రి కన్నీరు మున్నీరవుతూ చెబుతున్నారు. అంతటితో ఆగక ఇకపై కర్నూలులో కనిపిస్తే చంపేస్తామంటూ హెచ్చరించారు. దీంతో హుస్సేన్ ను తీసుకొని ఆయన తండ్రి స్వగ్రామమైన మంచాలకట్టకు వెళ్లిపోయారు. అయినప్పటికీ అమ్మాయి తల్లిదండ్రులు అతనిపై నిఘా పెట్టారు. హుస్సేన్ మిత్రుల ద్వారా అతన్ని కర్నూలుకు వచ్చేలాగా చేశారు. తమ కుమారుడి స్నేహితుల పాత్ర ఇందులో ఉందని బాధితులు చెప్తున్నారు. దాంతో బుధవారం తల్లిదండ్రులకు చెప్పకుండా హుస్సేన్ కర్నూలుకు వచ్చాడు. గురువారం ఉదయం కర్నూలు నగర శివారులో రైల్వే ట్రాక్ పై అతని మృతదేహం కనిపించింది. రైల్వే పోలీసుల సమాచారంతో బాధిత కుటుంబ సభ్యులు కర్నూలుకు చేరుకున్నారు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసి.. ఫలానా ఫలానా వ్యక్తులు తమ కుమారుని తన ముందే కొట్టారని... మరియు చంపేస్తామని హెచ్చరించారని.. ప్రస్తుతం వారే తమ కుమారుని చంపేశారంటూ ఫిర్యాదులో వివరించారు. అంతేకాక కళాశాలపై నమ్మకంతో తమ కుమారుని కళాశాలలో చేర్పితే... సరైన క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడమే కాక.. తమ కుమారుడిని అమ్మాయి తల్లిదండ్రులు తీసుకెళ్లి హింసించినప్పటికీ వారికి తెలియనట్లు ఉండిపోయారన్నారు. విషయం తెలిసిన తర్వాత తమ విద్యార్థి పై దాడి చేశారంటూ పోలీసులకు సమాచారం ఇవ్వలేదన్నారు. అప్పుడే వారు పోలీసులకు ఫిర్యాదు చేసి ఉంటే...పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదంటున్నారు. కావున తమ కుమారుడు మృతిలో కళాశాల పాత్రను కూడా విచారించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఆ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



రైల్వే ట్రాక్‌పై హుస్సేన్ పీరా మృతదేహం

## టీవి సౌండ్ తగ్గించమంటే.. భర్తను చంపిన భార్య

**గుంటూరు ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి :** ఓ భార్య క్షణికావేశానికి కట్టుకున్న భర్త బలైపోయాడు. టీవీ సౌండ్ తగ్గించు అన్నందుకు భర్తను ఏకంగా పొడిచి చంపేసింది. ఈ ఘటన గుంటూరు జిల్లా మంగళగిరిలో కలకలం రేపింది. మంగళగిరికి చెందిన క్రాంతికి ఏసీ మెకానిక్‌గా పనిచేసే అహ్మద్‌తో కొంత కాలంగా పరిచయం ఉంది. ఈ పరిచయం కాస్తా ప్రేమగా మారి ఎనిమిది నెలల క్రితమే పెళ్లి చేసుకున్నారు. మంగళగిరి టిడ్కో అపార్ట్‌మెంట్స్‌లో అద్దెకు ఉంటూ జీవనం సాగిస్తున్నారు. రంజాన్ మాసం కావడంతో అహ్మద్ ఉపవాసం ఉంటున్నాడు. ఇంటికి వచ్చిన అహ్మద్‌కు, ఇంట్లో టీవీ సౌండ్ భారీగా వినిపించింది. ఉపవాసంలో ఉన్న తనకు ఆ శబ్దం ఇబ్బందిగా అనిపించడంతో టీవీ వాల్యూమ్ తగ్గించాలని క్రాంతిని కోరాడు. కానీ ఈ చిన్న విషయంపై క్రాంతి అహ్మద్‌తో గొడవకు దిగింది. ఆగ్రహంతో ఊగిపోయిన క్రాంతి కత్తి తీసుకువచ్చి అహ్మద్ ను పొడిచింది.తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన అహ్మద్‌ను స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృత్యువుతో పోరాడుతూ అహ్మద్ కన్నుమూశాడు. కన్నకొడుకును కోల్పోయిన అహ్మద్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితురాలు క్రాంతిని పోలీసులుఅదుపులోకితీసుకుని విచారిస్తున్నారు.

# మన చరిత్ర, సంస్కృతికి చిహ్నంగా అమరావతి స్టేట్ సెంట్రల్ లైబ్రరీ

## ప్రపంచస్థాయి ప్రమాణాలతో జ్ఞాన కేంద్రంగా సెంట్రల్ లైబ్రరీని తీర్చిదిద్దాలి

### విద్యాశాఖపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం



శుక్రవారం సెంట్రల్ లైబ్రరీ నమూనాను పరిశీలిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా రాజధాని అమరావతిలో నిర్మించబోయే స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతికి చిహ్నంగా ఉండాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అమరావతిలో త్వరలో నిర్మించబోయే స్టేట్ సెంట్రల్ లైబ్రరీ భవన నమూనాను మంత్రి పరిశీలించారు. సెంట్రల్ లైబ్రరీకి సంబంధించి నిపుణులు రూపొందించిన వీడియోను వీక్షి ంచారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ఆధునిక సాంకేతిక వసతులతో జ్ఞాన కేంద్రంగా సెంట్రల్ లైబ్రరీని తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఘన చరిత్ర, వారసత్వానికి చిహ్నంగా నిలవాలి. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా సెంట్రల్ లైబ్రరీ ఉండాలి. ఆర్కైవ్స్, ఆడిటోరియం వసతులతో పాటు 15 లక్షలకు పైగా పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూడాలి. జ్ఞానకేంద్రంగానే కాకుండా విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడాలి. అన్నివర్గాల ప్రజలు సెంట్రల్ లైబ్రరీతో అనుసంధానం కావాలి. ఇందుకు సంబంధించి మొత్తం ఎకోసిస్టమ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. పదో తరగతి పరీక్షలు, అభ్యసన సామర్థ్యాల పెంపుపై చర్చ ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ అమలుతీరు, క్లిక్కర్ వీడియోలు, పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికపైనా సమావేశంలో చర్చించారు. విద్యార్థుల హాజరు, మార్కులు వంటివి తెలుసుకునేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన లీప్ (ఎల్ఇఎపి) యాప్ ను ఎంత మంది తల్లిదండ్రులు డౌన్ లోడ్ చేసుకున్నారో మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ట్యూటర్ వినియోగం, నిడమర్రు పాఠశాల అభివృద్ధి పనులతో పాటు పదో తరగతి పబ్లిక్ పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం, డీఎస్సీ వంటి అంశాలపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎస్ ఆర్టీసీ ఎండిగా బాల సుబ్రహ్మణ్యం బాధ్యతలు

**సచివాలయం,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** సంస్థ వైస్ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎస్.బాల సుబ్రహ్మణ్యం ఐపిఎస్ శుక్రవారం ఆర్టీసీ ప్రధాన కార్యాలయం,ఆర్టీసీ హౌస్‌లోని ఆయన చాంబర్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణీకుల భద్రత,సమయపాలన, పరిశుభ్రత,సేవల మెరుగుదలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామన్నారు.

ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులందరూ క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# గ్లోబల్ హెల్త్‌కేర్ డెస్టినేషన్‌గా ఇండియా

### అపోలో యూనివర్శిటీ ఛాన్సలర్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి

**చిత్తూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవల కేంద్రంగా ఇండియాను తీర్చిదిద్దడమే లక్ష్యంగా అపోలో సంస్థ ముందడుగు వేస్తున్నదని అపోలో గ్రూప్ సంస్థల ఛైర్మన్, అపోలో యూనివర్సిటీ ఛాన్స లర్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి అన్నారు. అపోలో నాలెడ్జ్ సిటీ క్యాంపస్‌లో శుక్రవారం అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే-2026 వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి బాధ్యతతో కూడుకున్నదని, రోగుల పట్ల కరుణ, నిబద్ధతతో సేవలందించాలంటూ యువ వైద్యులకు సూచించారు. అపోలో నుండి ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో నైపుణ్యవంతులైన వైద్యులు బయటకు రావడం గర్వకారణమన్నారు. అపోలో హాస్పిటల్స్‌ను ప్రపంచ స్థాయి వైద్య సంస్థగా తీర్చిదిద్దడానికి నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. దేశంలో మొదటి సిటీ స్కానర్‌ను అపోలోలోనే ఏర్పాటు చేశామని, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 2 వేలకు పైగా సిటీ స్కానర్లు అపోలో హాస్పిటల్స్‌లో పని చేస్తున్నాయన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానంను దేశంలో ప్రవేశపెట్టడంలో అపోలో ముందంజలో వుందన్నారు. హీల్ ఇన్ ఇండియా, హీల్ ద వరల్డ్, హాల్ బై ఇండియా అనే నినాదాలతో ఇండియాను గ్లోబల్ హెల్త్‌కేర్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నామన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పులాల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజారోగ్య సవాళ్ళను ఎదుర్కోవడంలో యువవైద్యులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఈ వేడుకల్లో 16 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 166 మంది ఇంటర్న్లు పట్టాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోస్ట్ గ్రాడ్యుయేట్‌లకు పట్టాలు అందజేస్తున్న ప్రతాప్ సి.రెడ్డి.

## లా సెట్ నోటిఫికేషన్ విడుదల

>> దరఖాస్తుచేసుకోవాలని వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ,కన్వీనర్ ఆచార్య సీతాకుమారి తెలిపారు. వెయ్యి రూపాయలు ఆలస్య రుసుముతో మార్చి 16వరకు, 2వేల రూపాయలు రుసుంతో మార్చి 20వరకు, 4వేల రూపాయలు అపరాద రుసుంతో మార్చి 24వరకు, 10వేల అపరాదరుసుంతో మార్చి 28వతేదీ లోపు దరఖాస్తుచేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు సవరణకు మార్చి 30 వరకు అవకాశం ఉంది. దరఖాస్తులు అనంతరం హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌ను ఏప్రిల్ 20వతేదీ నుండి పొందవచ్చన్నారు. మే 4వతేదీ సోమవారం ప్రవేశపరీక్ష ఉంటుంది.ప్రాథమిక కీ మే 7న విడుదల చేస్తారు. లాసెట్ కోసం ఓసి అభ్యర్థులు 900రూపాయలు, బిసి 850, ఎస్సీ,ఎస్టీ 800 రూపాయలు, ఫీజుగా నిర్ణయించారు. పిజిలాసెట్‌కు ఓసి అభ్యర్థులు వెయ్యిరూపాయలు, బిసి 950, ఎస్సీ,ఎస్టీ 900 రూపాయలు చెల్లించాలి. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సెట్ కన్వీనర్ తెలిపారు. అర్హత ప్రమాణాలు, సిలబస్, పరీక్ష విధానం ,ఇతర వివరాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని అధికారిక నోటిఫికేషన్‌లో పరిశీలించాలి. పూర్తివివరాలకు హెల్ప్‌డెస్క్ ఎపిలాసెట్‌అట్‌దిరేట్ ఎపిఎస్‌హెచ్ఇ.ఒఆర్‌జి మెయిల్ సందర్శించాలి.

# డిజిపి, డిఎస్పీలు ఏం చేస్తున్నారు?

>> విచారిస్తూ నాటి దర్యాప్తులో పోలీసుల వైఖరిని ఎండగట్టింది. 'నిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇంత దారుణంగా వ్యవస్థలు నిర్వీర్యం అవుతుంటే డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారు?' అని ధర్మాసనం నిలదీసింది. వైసీపీ ఎమ్మెల్సీకి బెయిల్ వచ్చేలా ఉద్దేశపూర్వకంగానే ఛార్జిషీట్ దాఖలు చేయడంలో జాప్యం చేశారని, నిందితుడితో పోలీసులు కుమ్మక్కు అయ్యారని ఇది స్పష్టం చేస్తోందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీకు దర్యాప్తు చేయడం చేతకాకపోతే చెప్పండి.. కేసును సీబీఐకి అప్పగిస్తాం' అని ఘాటుగా హెచ్చరించింది.

**ప్రస్తుత ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం:** గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంపైనా కోర్టు ప్రశ్నలు సంధించింది. తప్పు చేసిన పోలీసు అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? బాధ్యులైన వారిని ఎందుకు వదిలేశారు? అని నిలదీసింది.నవంబర్ 18లోపు ట్రయల్ కోర్టు విచారణను పూర్తి చేయాలని, కేసు విచారణ కోసం మార్చి 31 లోగా హైకోర్టు ఒక సీనియర్ జ్యుడిషియల్ అధికారిని ప్రత్యేకంగా నియమించాలని, జాప్యానికి తావులేకుండా రోజువారీ ప్రాతిపదికన విచారణ సాగాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో హైకోర్టు జోక్యం చేసుకుని అడ్డంకులు సృష్టించవద్దని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# 200 యూనిట్లు ఉచిత విద్యుత్

>> రైతులు ఉచిత విద్యుత్, ఆక్వా రైతుల సంక్షేమం కోసం కేవలం రూ. 1.50 కే యూనిట్ విద్యుత్ అందిస్తున్నాని పేర్కొన్నారు. 20 లక్షల ఎస్సీ,ఎస్టీ వినియోగదా రులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నాం అన్నారు. చేనేత, దోభీ, సెలూన్లకు కూటమి ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీని అందిస్తోంది అన్నారు. ఏప్రిల్ 1 నుంచి హ్యాండ్లూమ్ 200 యూనిట్లు, పవర్ లూమ్ కి 500 యూనిట్లు ఉచితంగా అందిస్తున్నాం అన్నారు విద్యుత్ ఉత్పత్తిలో కూడా రాష్ట్రం 21,457 మెగావాట్ల ఇన్స్టాల్డ్ కెపాసిటీతో ముందంజలో ఉంది అన్నారు ఇటీవల ఏపీజెన్కో రికార్డు స్థాయిలో 6 వేల మెగావాట్ల ఉత్పత్తితో రికార్డు సాధించింది అన్నారు. యూనిట్ కొనుగోలు ధరను రూ.7.71 నుంచి రూ.6.35కు తగ్గించి రూ. 340 కోట్లు ఆదా చేశామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీతో పీఎం సూర్యఘర్ అమలు చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

21-02-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
చవితి ప.12.59
రేవతి రా.7.05
వర్జ్యం : మ.2.05-3.36
దు.ఉ.6.31-8.06
శుభసమయం : సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** ఆత్మీయుల సహకారంతో సమస్యలు కొంతవరకు తీరతాయి. గృహనిర్మాణ యత్నాలలో తొందరపాటు వద్దు.

**వృషభం:** ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. ఋణాలు తీరుస్తారు.

**మిథునం:** మీ శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. స్వంత నిర్ణయాలను తీసుకుంటారు. విదేశీయాన ప్రయత్నాలు.

**కర్కాటకం:** విలువైన వస్తువులు తనఖాలు విడిపిస్తారు. ఉద్యోగస్థుల ఉన్నతాధికారుల మెప్పును సాధించగలుగుతారు.

**సింహం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్థులకు ఈ రోజు అనుకూలంగా ఉంది. వస్త్రలాభం.

**కన్య :** అస్తి తగాదాలకు సంబంధించిన వ్యవహారాలలో మధ్యవర్తిత్వం చేయవలసిన బాధ్యత నెత్తిన పడుతుంది.

**తుల :** డాక్యుమెంట్స్ పరంగా జాగ్రత్తలు వహించండి. తల్లి వైపు బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృశ్చికం:** ఒక సందర్భంలో వృత్తి, ఉద్యోగ బాధ్యతల వల్ల ఇతరులకు మీరు ఇచ్చిన వాగ్దానం నిలుపుకోలేరు. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** పెద్దగా కృషి చేయకపోయినా ఓవ్యక్తికి మీ లాభాలలో భాగం ఇస్తారు. స్వజనుల వలన కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటారు.

**మకరం :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరానికి డబ్బు ఏదో విధంగా అందుతుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి.

**కుంభం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. అనుకున్న పనులలో విజయం సాధిస్తారు.

**మీనం:** తనఖాలు విడిపిస్తారు. వినూత్న రీతిలో రాజకీయాలు చేసి కొన్ని అంశాలు అనుకూలంగా మార్చుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## మండలిలో వైసిపి సభ్యుల ప్రవర్తన బాధాకరం


### - ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

సచివాలయం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: శాసనమండలిలో శుక్రవారం జరిగిన సంఘటనలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించేవిగా, హిందూ సమాజాన్ని గాయపరిచేవిగా ఉన్నాయని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మీడియా పాయింట్ వద్ద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కలియుగ దైవంగా, ప్రత్యక్ష దైవంగా భావించే వెంకటేశ్వరస్వామి ఫోటోను పట్టుకుని, చెప్పులు వేసుకొని సభలోకి వచ్చి అవమానపరిచే రీతిలో ప్రవర్తించిన వైసిపి సభ్యుల తీరు క్షమించరానిదన్నారు.రాజకీయ ప్రతినిధిగానో, మంత్రిగానో కాకుండా ముందుగా భారత పౌరుడిగా, హిందూ సమాజం నేర్పిన సంస్కృతి సాంప్రదాయాల్లో పుట్టి పెరిగిన వ్యక్తిగా తాను స్పందించానని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. కళ్ళముందు వెంకటేశ్వరస్వామి ప్రతిమను లేదా ప్రతి రూపాన్ని అవహేళనం చేస్తున్న తీరు క్షమించరాని స్పందన, భావన వచ్చిందని, స్పాంటేనియస్‌గా రియాక్ట్ అయ్యానని ఆయన వివరించారు. 30సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో తీవ్ర మైన సమస్యలు, రాజకీయ వైరుధ్యాలు, ఎత్తుగడలు చూశానని, కానీ ఎక్కడా మతం దేవుడు రాజకీయాల్లోకి రాలేదని, కేవలం రెండు కొండలు చర్చ మాత్రమే 5, 10 నిమిషాలు జరిగిందని, ఆ రోజు ఏం జరిగిందో సమాజం చూసిందని ఆయన గుర్తు చేశారు. రోడ్డు మీద స్వామి ప్రసాదం ఇస్తే చెప్పులు వదిలి తీసుకునే సంస్కృతి మనది అని, స్వామి ఫోటోను క్యాలెండర్‌ను కూడా గౌరవంగా తీసుకునే సంస్కృతి మనది అని, అలాంటిది ప్లకార్డు పట్టుకున్నట్లు రోడ్డుమీద తీసుకురావడం, సభలో ప్రవర్తించిన తీరు జుగుప్సాకరంగా ఉందని మంత్రి అన్నారు. ఇది వైసీపీ లెజిస్లేటివ్ పార్టీ మొత్తంగా చేసిన చర్య అని, పార్టీ ఆదేశాల మేరకు జరిగిందిగా భావిస్తామని, ఒక ఇద్దరు కాదు మొత్తం పార్టీ చేసినప్పుడు జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు జరిగినట్టుగానే భావించాల్సి ఉందని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

# బౌద్ధ సర్క్యూట్ అభివృద్ధికి పెద్దపీట

- రాష్ట్ర విభజనకు ముందు ఏపిలో 65 ప్రాంతాల్లో, విభజనానంతరం 3 చోట్ల పురావస్తు శాఖ తవ్వకాలు
- శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో బదులిచ్చిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- తెలంగాణలో ఉన్న ఏపి పురావస్తు సంపద రప్పించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని చారిత్రక వారసత్వాన్ని కాపాడేందుకు, పురావస్తు తవ్వకాలను ముమ్మరం చేయడంతో పాటు బౌద్ధ సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అడిగిన ప్రశ్నలకు మంత్రి కందుల దుర్గేష్ క్లుప్తంగా సమాధానమిచ్చారు. రాష్ట్ర విభజనకు ముందు ఆంధ్రప్రదేశ్‌లో 65 ప్రాంతాల్లో, విభజన తర్వాత పురావస్తు శాఖ 3 ప్రధాన ప్రాంతాల్లో ఫీల్డ్ సీజన్ లో పురావస్తు శాఖ తవ్వకాలు జరిపిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. 2014-15, 2015-16లో జరిపిన తవ్వకాల్లో కాకినాడ జిల్లా ఎ.కొత్తపల్లి (పెద్దమెట్ట) బౌద్ధ క్షేత్రంలో మహాస్తూపాలు,8 ఓటివ్ స్తూపాలు (చిన్న స్తూపాలు), విహారాలు(నివాస ప్రాంతాలు), ఎర్రమట్టి పాత్రలు బయటపడ్డాయని.. అలాగే పోలవరం ప్రాజెక్టు పూర్వంతే తవ్వకాలు జరపడం కష్టమని భావించి పోలవరం ముంపు ప్రాంతాలైన రుద్రమకోట, రాయనపేటలలో 2017-18లో తవ్వకాలు జరపగా క్రీ.పూ. 1000-300 నాటి ప్రాచీన మానవుడి సమాధులు (మెగా లిథిక్స్), ఇనుప వస్తువులు, మట్టి పాత్రలు లభ్యమయ్యాయని వివరించారు. తద్వారా ప్రాచీన మానవుడి కాలంనాటి సంస్కృతి, అనుసరించిన విధానాలు గుర్తించామన్నారు. ఈ తవ్వకాలకు ప్రత్యేక బడ్జెట్ అంటూ ఏమీ లేదని పోలవరం ప్రాజెక్టులో భాగంగా పురావస్తు శాఖ ఎక్స్ కవేషన్ బడ్జెట్‌లో నుండి వినియోగించి తవ్వకాలు జరిపామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లుగా ఉన్న ఎపి పురావస్తు సంపదను తీసుకురావాలని, రాష్ట్ర విభజనకు ముందు జరిపిన తవ్వకాల నివేదికను



రాష్ట్ర ప్రజల ముందుంచాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మంత్రి దుర్గేష్‌ను కోరారు. తెలంగాణలో ఉండిపోయిన ఎపి పురావస్తు సంపదను తిరిగి రప్పించే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిగాయని, హైదరాబాద్‌లో ఒకసారి సమావేశం కూడా జరిగినట్లు వివరించారు. త్వరలోనే ఇరు రాష్ట్రాల అధికారుల సమన్వయంతో దీనిని పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. కళింగుల రాజధానిగా కీర్తిపొందిన శ్రీకాకుళం జిల్లా దంతపురం, విజయనగరం జిల్లా గుడివాడకొండలలో రాబోయే రోజుల్లో తవ్వకాలు చేపడతామని మంత్రి దుర్గేష్ ప్రకటించారు. పురావస్తు శాఖలో సిబ్బంది కొరతను తీర్చడం, తవ్వకాల్లో దొరికిన అవశేషాలను భద్రపరిచే మ్యూజియాల్లో ప్రదర్శనకు ఉంచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే. రంగారావు(బేబీ నాయన) అడిగినట్లుగా చిత్తకోట బౌద్ధక్షేత్రం అంశం తమ పరిగణలో ఉందన్నారు. ఏపిలో బౌద్ధమత వ్యాప్తికి నిలయాలైన అమరావతి, నాగార్జునకొండ, ఘంటసాల, అడుర్రు, తొట్లకొండ, బావికొండ, చిత్తకోట వంటి ప్రాంతాలను కలిపి 'బౌద్ధ సర్క్యూట్'గా అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు మాట్లాడుతూ తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక అంశాలపై మండలి బుద్ధప్రసాద్‌కు ఉన్న శ్రద్ధను, మంత్రి కందుల దుర్గేష్ ఆసక్తిని అభినందించారు. కేంద్రం నుండి నిధుల సాధన కోసం తామంతా కలిసి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## టిటిడి పథకాలకు రూ.50 లక్షలు విరాళం



తిరుమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలకు దాత శుక్రవారం రూ.50 లక్షలు విరాళమిచ్చారు. హైదరాబాద కు చెందిన శివకోటి సిద్ధార్థ ఎస్వీ విద్యాదాన ట్రస్ట్‌కు రూ.50లక్షలు చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.


ఇండియన్ బ్యాంక్ — 30-9-3, మొదటి అంతస్తు, శారద వీధి, సెంటర్ పాయింట్ హోటల్ ఎదురుగా, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ వారిచే ఉద్దేశ్య పూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించి నిర్ణయం / ఆమోదం ఋణగ్రహీత/హామీదారుకు తెలియచేస్తూ నోటీసు**

టు, తేది.03.02.2026

1. మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత కంపెనీ), ఫ్లాట్ నెం.302, సూర్యప్రభ ప్యారడైజ్, కెజిహెచ్ డౌన్ రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. 2.మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత కంపెనీ), ప్లాటు నెం.10, రాక్‌డేల్ లేఅవుట్, బ్లాక్ నెం.53, టి.ఎస్.నెం. 1187, వాల్తేరు వార్డు, విశాఖపట్నం-530002, 3.మంత్రపు సురేష్ నాయుడు (డైరక్టర్), తండ్రి: లేటు వెంకట నాయుడు, ఫ్లాట్ నెం.101, మౌర్య బీచ్ అపార్ట్‌మెంట్స్, డచ్ లేఅవుట్, విశాఖ మ్యూజియం దగ్గర, చిన్నవాల్తేరు, విశాఖపట్నం-530017, 4.శ్రీ మంత్రపు సుధీర్ (డైరక్టర్), తండ్రి: లేటు వెకంట నాయుడు, డి.నెం.2-11-1, మోక్ష హరిపురం, గవరమ్మపేట, జియ్యమ్మవలస, విజయనగరం-535526.

డియర్ సర్,

మా విశాఖపట్నం బ్రాంచ్ నుండి మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఋణ సదుపాయములను పొందినారు. ఈ ఖాతా తేది.25.09.2021 నుండి తేది:30.10.2022న ఎన్.పి.ఎ.గా వర్గీకరించారు. 30.12.2025 నాటికి మొత్తం బకాయిలు రూ.16.12 కోట్లు. ఋణగ్రహీత సంస్థ, దాని భాగస్వాములు మరియు హామీదారుల నిర్లక్ష్యం లేదా పనితీరు కారణంగా సదరు ఖాతా డిఫాల్ట్‌కు దారితీసిందని, ఈ చర్యలను 2024లో సూచించిన ఆర్‌బిఐ మార్గదర్శకాలు (ఉద్దేశపూర్వక డిఫాల్టర్లు మరియు పెద్ద డిఫాల్టర్లు ట్రీట్మెంట్) ప్రకారం తేది.05.08.2024న విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ (డబ్ల్యుడిఐసి) పరిశీలించినది. అవకతవకలు/లోపాలను గుర్తించిన కమిటీ విల్ఫుల్ డిఫాల్టర్‌గా (ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారు) వర్గీకరించడానికి ప్రమాణాలకు తగి ఉన్నట్టు కమిటీ ప్రాథమికంగా గుర్తించినది మరియు తదనుగుణంగా ఋణగ్రహీత కంపెనీ మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దీని యొక్క డైరక్టర్లు/హామీదార్లు శ్రీ మంత్రపు సురేష్ నాయుడు & శ్రీ మంత్రపు సుధీర్‌ని విల్ఫుల్ డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి షోకాజ్ నోటీసు (ఎస్‌సిఎన్) జారీ చేయడానికి అనుమతించినది.

ఈ క్రింద మూడు పట్టికలలో తెలిపిన విధంగా ఉద్దేశపూర్వక డిఫాల్ట్ యొక్క కారణాన్ని తెలియజేస్తూ ఎస్‌సిఎన్ జారీ చేస్తూ, ఋణగ్రహీత కంపెనీ మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దీని యొక్క డైరక్టర్లు/హామీదార్లు శ్రీ మంత్రపు సురేష్ నాయుడు & శ్రీ మంత్రపు సుధీర్ గారికి లెటరు తేది.04.02.2025 ద్వారా వివరిస్తూ వారిని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ఎందుకు వర్గీకరించకూడదో తమ ఫిర్యాదు/ఇబ్బందులును దాఖలు చేయుటకు 21 రోజుల గడువు ఇవ్వడమైనది.

**ఎస్‌సిఎన్ జారీ మరియు దాని ప్రతిస్పందన:**

డబ్ల్యుఐసి వారి 05.08.2024 నాటి ఆదేశాల ప్రకారం, పైన పేర్కొన్న ఋణగ్రహీత కంపెనీ మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దీని యొక్క డైరక్టర్లు/హామీదార్లు శ్రీ మంత్రపు సురేష్ నాయుడు & శ్రీ మంత్రపు సుధీర్‌కి 04.02.2025న లెటరు ద్వారా ఎస్‌సిఎన్ తేది:05.02.2025న జారీ చేయబడింది. షోకాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా తేది: 25.02.2025 నాటి లేఖ ద్వారా వారి నుండి ఎటువంటి సమాధానం రాలేదు. ఎస్‌సిఎన్ యొక్క జారీ ఫలితాన్ని మరింత చర్చ కోసం డబ్ల్యుడిఐసి వారికి దాఖలు చేయడమైనది.

**విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ వారు 03.01.2026న ఈ క్రింది సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు.**

1. చీఫ్ జనరల్ మేనేజర్ (రికవరీ), చైర్‌పర్సన్,
2. జనరల్ మేనేజర్ (తనిఖీ), సభ్యులు,
3. జనరల్ మేనేజర్ (రికవరీ), సభ్యులు

విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ 04.02.2025 నాటి షోకాజ్ నోటీసు (ఎస్‌సిఎన్)ను ఋణగ్రహీత కంపెనీ మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దీని యొక్క డైరక్టర్లు/హామీదార్లు శ్రీ మంత్రపు సురేష్ నాయుడు & శ్రీ మంత్రపు సుధీర్ గారికి బ్రాంచ్ మేనేజర్ విశాఖపట్నం బ్రాంచ్ వారు తేది:05.02.2025న జారీచేసినారు మరియు ట్రాకింగ్ వివరాల నివేదిక ప్రకారం అన్ని నోటీసులు అందజేసినట్టు నమోదు చేయడమైనది.

ఋణగ్రహీత కంపెనీ మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దీని యొక్క డైరక్టర్లు/హామీదార్లు శ్రీ మంత్రపు సురేష్ నాయుడు & శ్రీ మంత్రపు సుధీర్ షోకాజ్ నోటీసుకు సమాధానం ఇవ్వనందున, దానిని ముందు మూడు కాలమ్‌లలో చర్చ కోసం ఉంచారు మరియు దాని వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

| రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024 (ఉద్దేశపూర్వక డిఫాల్టర్లు మరియు పెద్ద డిఫాల్టర్ల ట్రీట్మెంట్) ఆదేశాల యొక్క పేరా-3 (1) (బి) సంబంధిత నిబంధన | ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి రుణగ్రహీత/ప్రమోటర్(లు)/డైరెక్టర్(లు)/హామీదారు(లు) వారి నిర్లక్ష్యం లేదా పనితీరు చర్యలను బహిర్గతం చేయు రుజువు | ఋణగ్రహీత కంపెనీ, దాని ప్రమోటర్(లు) / డైరెక్టర్(లు) మరియు హామీదారు(లు) దాఖలు చేసినవి | సహేతుకమైన కారణాలతో అంగీకారం/ అంగీకార కాదు దాఖలు చేసినది |
|---|---|---|---|
| ఖాతా -చెల్లించు సామర్థ్యత కలిగి చెల్లించక పోవుట: తేది:17.07.2021 నాటికి డైరక్టర్లు/హామీదారుల నికర విలువ క్రింది విధంగా వుంది. | | 1.డిఫాల్ట్ ఉద్దేశ పూర్వకంగా జరిగింది కాదు కోవిడ్-19 ప్రభావంతో పాటు ... | ఋణగ్రహీతల సమర్థన అస్పష్టంగా ఉంది ... |

| వ. నెం. | పేరు | నికర విలువ (రూ. కోట్లలో) | వ్యాపారంలోకి పెట్టుబడి |
|---|---|---|---|
| 1. | శ్రీ మంత్రపు సురేష్ నాయుడు | 38.89 | 6.00 |
| 2. | శ్రీమంత్రపు సుధీర్ | 1.44 | 0.00 |
| | మొత్తం | 40.33 | 6.00 |

ఋణగ్రహీత/హామీదారులు ఋణం తిరిగి చెల్లించే సామర్థ్యం ఉన్నప్పటికీ బ్యాంకుకు తిరిగి చెల్లించే బాధ్యతను నెరవేర్చలేదని ఇది స్పష్టంగా సూచిస్తుంది.

**నిధుల మళ్లింపు**

వితరణ చేసిన/డ్రా చేసిన మొత్తాలతో పోలిస్తే నిధుల కేటాయింపులో లోపం మరియు లెక్కించబడని వ్యత్యాసం.

తేది:30.04.2018 నాటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రా బ్యాంక్) యొక్క అసలు మంజూరు లేఖ ప్రకారం, ప్రాజెక్ట్ ఖర్చు రూ.33.16 కోట్లు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి బ్యాంకులు రూ.20.62 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించాయి మరియు ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి ఋణగ్రహీత రూ.12.54 కోట్ల మార్జిన్ మనీని (వర్కింగ్ క్యాపిటల్ మార్జిన్, కల్టింజెన్సీలు & నిర్మాణ సమయంలో వడ్డీతో సహా) తీసుకురావాలి.

అయితే ఎస్క్రో ఖాతాను పునఃపరిశీలించిన తర్వాత, ఋణగ్రహీత ద్వారా ఇన్ఫ్యూజ్ చేయబడిన మార్జిన్ రూ.8.08 కోట్లు మాత్రమే (ఋణగ్రహీత నేరుగా ఆస్తి విక్రేతకు చేసిన ప్రారంభ చెల్లింపుతో సహా, ఇది బ్యాంకులు పరిగణించే మార్జిన్ మనీలో భాగం.

ఋణగ్రహీత తగినంత మార్జిన్‌ను తీసుకురాలేదని ఇది స్పష్టంగా సూచిస్తుంది. దీని కారణంగా ప్రాజెక్ట్ పూర్తి కాలేదు.

**నిధులను సైఫన్ చేయడం:**

యూనిట్ ఋణదాతకు చెల్లింపు/తిరిగి చెల్లించాల్సిన బాధ్యతలను తీర్చగలో విఫలమైంది మరియు నిధులను స్వాహా చేసింది, తద్వారా నిధులు ఏ నిర్దిష్ట ప్రయోజనం కోసం ఉపయోగించబడ్డాయో దానికి ఉపయోగించబడలేదు మరియు యూనిట్ వద్ద నిధులు ఇతర ఆస్తుల రూపంలో అందుబాటులో లేవు.

ఫోరెన్సిక్ ఆడిటర్ మెస్సర్స్ కామసుదార్ & కంపెనీ వారి ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికలో ఈ క్రింది అవకతవకలను గమనించారు.

- మెస్సర్స్ జైన్ ఇంటీరియర్స్ & మెస్సర్స్ లైఫ్‌లైన్ ఐపిసిని, విక్రేతలకు చెల్లింపులు చేయడానికి ఉపయోగించిన రూ.66.26 లక్షల (యూబిఐ రూ.40.54 లక్షలు + ఇండియన్ బ్యాంక్ రూ.25.70 లక్షలు) బెట్టింగ్, ఈ విక్రేతలు పంచుకున్న కమ్యూనికేషన్ల ప్రకారం ఋణగ్రహీత యొక్క వివిధ బ్యాంకు ఖాతాలకు తిరిగి చెల్లించబడింది మరియు ఈ మొత్తాలను ఋణగ్రహీత యొక్క వ్యక్తిగత ఖాతాకు చెల్లింపుతో సహా వివిధ చెల్లింపులు ఉపయోగించారు. సంబంధిత రికార్డులు & ఖాతా పుస్తకాలను ఆడిటర్‌కు అందించలేదు. ఇది నిధుల తరువాయివినియోగానికి కారణాన్ని సమర్పిస్తుంది. అందువల్ల ఋణగ్రహీత నిధులను ఉద్దేశించిన ప్రయోజనం కోసం ఉపయోగించలేదని స్పష్టంగా తెలుస్తుంది.
- పైన పేర్కొన్న వాటికి అదనంగా, వివిధ విక్రేతలకు రూ.10.09 కోట్లు (యూబిఐ నుండి రూ.6.17 కోట్లు & ఐబి నుండి రూ.3.91 కోట్లు) చెల్లించారు. ఇందులో ప్రతిపాదిత ఆస్తులు డెలివరీ చేయబడలేదు లేదా ప్రతిపాదిత పనులు నిర్వహించలేదు. అధిక విలువ కలిగిన విక్రేతలో ఒకరైన మెస్సర్స్ స్టార్ ఎంటర్‌ప్రైజెస్ను మెయిల్ పోస్టు ద్వారా లేఖ ద్వారా సంప్రదించగా, వారి నుండి ఎటువంటి స్పందన రాలేదు.
- ఆసుపత్రి సివిల్‌నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. మంజూరు చేయబడిన టర్న్‌కీ పూర్తి కాలేదు. మంజూరు చేయబడిన టర్న్‌కీ పూర్తిగా పంపిణీ చేయబడినప్పటికీ యంత్రాలను వ్యవస్థాపించలేదు.

అనుగుణమైన చర్చలు మరియు రికార్డులను పరిశీలించిన తర్వాత, ఋణగ్రహీత కంపెనీ మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దీని యొక్క డైరక్టర్లు/హామీదార్లు శ్రీ మంత్రపు సురేష్ నాయుడు & శ్రీ మంత్రపు సుధీర్ ని ఆర్‌బిఐ మాస్టర్ సర్క్యులర్ (ఉద్దేశపూర్వక డిఫాల్టర్లు మరియు పెద్ద డిఫాల్టర్ల ట్రీట్మెంట్) 2024 సందలి ఖాతా ప్రకారం చెల్లించే సామర్థ్యం ఉన్నప్పటికీ చెల్లించడానికి ఇష్టపడకపోవటం - నిధుల మళ్లింపు చేయటం వలన ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ప్రకటించడానికి విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించినది.

పై వాటిని దృష్టిలో ఉంచుకుని, మీ అందరినీ "ఉద్దేశపూర్వక డిఫాల్టర్" గా వర్గీకరించడానికి డబ్ల్యుడిఐసి తీసుకున్న నిర్ణయాన్ని మేము ఇందుమూలముగా మీకు తెలియజేస్తున్నాము. డబ్ల్యుడిఐసి యొక్క ఈ నిర్ణయాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & 2 చీఫ్ జనరల్ మేనేజర్/జనరల్ మేనేజర్ వారితో కూడిన ఆర్‌బిఐ సర్క్యులర్ పరిధిలో ఏర్పాటు చేసిన డబ్ల్యుడిఆర్‌సి సమీక్షించాలి/స్వీకరించాలి. ఋణగ్రహీత కంపెనీ మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దీని యొక్క డైరక్టర్లు/హామీదార్లు శ్రీ మంత్రపు సురేష్ నాయుడు & శ్రీ మంత్రపు సుధీర్ కి వ్యక్తిగత విచారణ అవకాశాన్ని డబ్ల్యుడిఆర్‌సి కల్పిస్తుంది.

ఋణగ్రహీత కంపెనీ మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దీని యొక్క డైరక్టర్లు/హామీదార్లు శ్రీ మంత్రపు సురేష్ నాయుడు & శ్రీ మంత్రపు సుధీర్ ఈ నిర్ణయం పట్ల బాధపడితే, ఈ సమాచారం అందిన తేదీ నుండి 15 రోజుల వ్యవధిలోపు బ్యాంకు యొక్క విల్ఫుల్ డిఫాల్టర్ రివ్యూ కమిటీ (డబ్ల్యుడిఆర్‌సి) ముందు వారి ప్రాతినిధ్యాన్ని/వ్యక్తిగత విచారణ కోసం లిఖితపూర్వకంగా అభ్యర్ధనను దాఖలు చేయవచ్చును. నిర్దీత వ్యవధిలోపు ఎటువంటి ప్రాతినిధ్యాన్ని / అభ్యర్ధనను స్వీకరించకపోతే, మీరు వ్యక్తిగత విచారణ అవకాశాన్ని పొందేందుకు ఆసక్తి చూపనందున లేదా మీరు వ్యక్తిగతంగా లేదా వ్రాతపూర్వకంగా చేసిన ప్రాతినిధ్యాన్ని / దాఖలుతో డబ్ల్యుడిఆర్‌సి సంతృప్తి చెందకపోతే (సందర్భానుసరించి), అప్పుడు బ్యాంక్ యొక్క డబ్ల్యుడిఆర్‌సి మిమ్మల్ని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి సహేతుకమైన ఆదేశాన్ని జారీ చేస్తుంది మరియు డబ్ల్యుడిఆర్‌సి ద్వారా అటువంటి వర్గీకరణపై, మీ ఫోటో ప్రచురించబడుతుంది మరియు మీ పేరు ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఆర్‌బిఐ, సిబిల్ మరియు ఇతర క్రెడిట్ సమాచార కంపెనీలకు నివేదించబడుతుంది మరియు వర్తించే చట్టం ప్రకారం బ్యాంక్ తగిన చట్టపరమైన చర్యలను కూడా తీసుకోవచ్చును.

ఈ కమ్యూనికేషన్ బ్యాంక్ యొక్క విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ అనుమతితో జారీ చేయడమైనది.

ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి

తేది : 19-02-2026 ఇండియన్ బ్యాంక్


## వైసిపి సభ్యులు రాష్ట్రదైవాన్ని అవమానించారు

### - బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు

సచివాలయం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: శాసన మండలిలో వైసిపి సభ్యులు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని చెప్పులు ధరించి ఊరేగింపుగా తీసుకొచ్చి సభలోనికి ప్రవేశించడం హిందూ మనోభావాలను దెబ్బతీసే అత్యంత అవమానకరమైన చర్య అని బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు మీడియా పాయింట్ వద్ద తీవ్రంగా విమర్శించారు. కలియుగ దైవంగా, భారతీయ సంస్కృతికి ప్రతినిధిగా ఉన్న వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని షూస్‌తో తీసుకొచ్చి సభలో వాడి, తిరిగి వెళ్లి పోతూ విసిరివేయడం యావత్ హిందూ జాతికి అవ మానకరమన్నారు. ఇది వైసిపి నాయకుడు జగన్మో హనరెడ్డి పైనుంచి వచ్చిన డైరెక్షన్ ప్రకారమే జరిగిందని తాము భావిస్తున్నామని సోము వీర్రాజు స్పష్టంచేశారు. జగన్మోహనరెడ్డికి విశ్వాసం ఉంటే చెప్పులతో వెంకటేశ్వరస్వామిని తీసుకొని హౌస్‌లోనికి ఊరేగింపుగా వెళ్ళమన్నారా? అని, దీనికి ఆయన సమా ధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఆషా మాషిగా వదలకూడదని, ఇలా చేయడం వల్ల రేపు మరిన్ని అలాంటి కార్యక్రమాలు జరిగే అవకాశం ఉందని, దీనిపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజాస్వామ్య విలువలపై, దైవభక్తిపై ఏమాత్రం గౌరవంలేని పార్టీ వైసిపి

సచివాలయం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: శాసనమండలిలో బలం ఉందని వైసిపి సభ్యులు చేసిన అపచారం, అపవిత్రత హిందూవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ తరుపున మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని కాళ్ళకు చెప్పులు వేసుకొని ప్లకార్డులా వాడుతూ సభలోకి తీసుకురావడం చాలా పెద్ద అపచారమని అన్నారు. ఇది వైఎస్ జగన్మోహనరెడ్డి డైరెక్షన్‌తో నడిచిందని స్పష్టంగా కనిపిస్తుందని మంత్రి అన్నారు. హిందువుల మనో భావాలను దెబ్బతీసినందుకు హిందూ జాతికి జగన్మోహనరెడ్డి క్షమాపణ చెప్పాలని జనసేన పార్టీ తరుపున స్పష్టంగా డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే తగిన బుద్ది చెబుతారని, దీనిపై ఖచ్చితంగా చర్య తీసుకోవాలని చైర్మన్‌ను కూడా కోరుతున్నామని ఆయన తెలిపారు.





## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం పై బిజెపి యువమోర్చా కార్యకర్తలు దాడి

### జిల్లా ఎస్పీ జగదీష్ ని కలిసి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్, సిపిఐ నాయకులు

### ఢిల్లీలో ఏదో జరిగిందని ఇక్కడ దాడి చేయడం ఏంటని ప్రశ్న

అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై శుక్రవారం సాయంత్రం బీజేవైఎం కార్యకర్తలు చేసిన దాడిని కాంగ్రెస్ జిల్లా నాయకత్వం, సిపిఐ జిల్లా నాయకత్వం తీవ్రంగా ఖండించింది. సంఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ జగదీష్ ను కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి తదితరులు కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఇండియా కూటమి నాయకులు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యోగం రాష్ట్ర నాయకులు, శాలిని దాదా గాంధీ, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణ స్వామి విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువమోర్చ అధ్యక్షుడు సునీల్, ఆయన అనుచరులు కొందరు కలిసి కార్యాలయంపై రాళ్లు, కోడిగుడ్లు, టమోటాలతో దాడి చేసి, కార్యాలయ ఫ్లెక్సీలను చింపివేసి, తలుపులను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనతో కార్యాలయానికి ఆస్తి నష్టం కలగడమే కాకుండా, అక్కడ ఉన్న సిబ్బంది, సమీప ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి అన్నారు. దిల్లీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ఈ దాడి జరిగినట్లు సమాచారం అన్నారు. దాడి సమయంలో బీజేవైఎం కార్యకర్తలు అసభ్య పదజాలంతో దూషణలు చేస్తూ, వ్యక్తిగతంగా బెదిరింపులకు పాల్పడినట్లు పార్టీ నాయకులు తెలిపారు. జిల్లా కార్యాలయాలపై మరిన్ని దాడులు చేస్తామని హెచ్చరించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్త పరిస్థితులను సృష్టించడానికి ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నా, అవి చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య మార్గాల్లోనే వ్యక్తం చేయాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేసింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కే చర్యగా నాయకులు అభివర్ణించారు.

ఈ ఘటనపై తక్షణమే కేసు నమోదు చేసి, సంబంధిత సాక్ష్యాలను సేకరించి, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను డిమాండ్ చేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ సంఘటనపై జిల్లాఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాజకీయ కార్యాలయాలకు తగిన భద్రత కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, నగర కార్యదర్శి శ్రీరాములు, కాంగ్రెస్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర సమన్వయకర్త ఎనుముల నరేష్, ప్రధాన కార్యదర్శి సాయి, జిల్లా అధ్యక్షులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## టిటిడిలో మార్చి 9న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

తిరుమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలో మార్చి 9వన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై తిరుపతిలో శుక్రవారం టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఇందుకోసం టిటిడి మహిళా అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీ, స్పీకర్స్ కమిటీ, పర్చేజ్ కమిటీ, కల్చరల్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, ఫుడ్ కమిటీల విధులు, బాధ్యతలను తెలియజేశారు. వివిధ రంగాల్లో నిపుణులైన వారిని ఉపన్యాసకులుగా ఆహ్వానించాలని సూచించారు. టిటిడి మహిళా ఉద్యోగులకు అందించే పద్మావతి అవార్డులు ఈ ఏడాది మరిన్ని పెంచాలని, ఇందుకోసం నైపుణ్యం, ప్రతిభ ఆధారంగా అర్హులైన అన్ని తరగతుల ఉద్యోగులను ఎంపిక చేయాలని అన్నారు. పద్మావతి అమ్మవారి వేద ఆశీర్వచనంతో మహిళా దినోత్సవాన్ని ప్రారంభించాలని, పద్మావతి వైభవం నృత్య కార్యక్రమంతో ముగించాలని చెప్పారు. ఈ సమీక్షలో సంక్షేమ విభాగం డెప్యూటీ ఇఒ ఆనంద రాజు, మహిళా అధికారులు, మహిళా ఉద్యోగుల సంఘం నాయకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవి రద్దీలో డేటా ఆధారిత ప్రణాళికతో భక్తులకు మరింత సౌకర్యాలు

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి



తిరుమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: రానున్న వేసవి సెలవుల్లో విపరీతంగా ఉండే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సమర్థవంతంగా చేపడుతున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. గత రెండు, మూడు సంవత్సరాల వేసవి రద్దీ డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత రోజు దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యంలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలోపల సుధర్మ సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి అధికారులతో కలసి రానున్న వేసవి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవిసెలవుల్లో తిరుమలలో మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి, వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వేసవి సెలవుల్లో కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే నేపథ్యంలో వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈసారి ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియోగాన్ని మరింత వినియోగించుకుని, గంటల వారీగా ఇన్-అవుట్ ఫ్లో, వేచి ఉండే సమయాన్ని ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కేటగిరీల దర్శనాలను డేటా ఆధారంగా హేతుబద్ధంగా కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లలో భక్తులు వేగంగా దర్శనం పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇది సమర్థవంతమైన టైమ్ మేనేజ్‌మెంట్, అన్ని విభాగాల సమన్వయంతో సాధ్యమైందని అదనపు ఇఒ వివరించారు.

## జిడిసిసి బ్యాంక్ స్కామ్‌లో కొనసాగుతున్న అరెస్టులు

గుంటూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు డిసిసి బ్యాంక్ నల్లపాడు బ్రాంచ్‌లో నిధుల దుర్వినియోగం కేసులో మరో నింది తుడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. గత ఏడాది జిడిసిసి బ్యాంక్ స్కామ్ నమోదైన కేసులో వెలిసెల ఏడుకొండలు పదో నింది తుడుగా వున్నాడు. గతంలో నల్ల పాడు జిడిసిసి బ్యాంక్‌లో మేనేజర్‌గా పనిచేసిన దేవరకొండ అరుణ కుమా రి, అప్పటి సిఈఓ తొర్లికొండ కృష్ణ వేణి, నాటి బ్యాంక్ ఛైర్‌పర్సన్ రాతం శెట్టి సీతారామాంజనేయులు వురఫ్ లాల్పురం రాము, అప్పటి కమిటీ సభ్యులు యర్రంశెట్టి ఈశ్వర్ ప్రసాద్, నల్లపాటి రామయ్య, కోటా హరి బాబు, వట్టికొండ కోటేశ్వరమ్మ, దూ మావత్. గోవింద నాయక్, వెలిసెల ఏడుకొండలు, కూనిసెట్టి శివ నవీన్, పీటా వెంకటేశ్వరావు కలిసి బ్యాంకులో భారీ మొత్తంలో అవకతవకలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. ఈ కమిటీ సభ్యులు జిడిసిసి బ్యాంక్ నిబంధనలు, కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకింగ్ నియమాలను ఉల్లంఘిస్తూ తీసుకున్న నిర్ణయాల వల్ల బ్యాంకుకు ఆర్థిక నష్టం జరిగింది. ఈ అవకతవకలపై గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెనాలి డివిజినల్ కోఆపరేటివ్ సొసైటీ విచారణ చేపట్టారు.



## భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్న సజ్జనార్ దంపతులు

రాయచోటి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: రాయచోటి నందు వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని శుక్రవారం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ దంపతులు దర్శించుకున్నారు. రాయచోటి టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఏర్పాట్లు చేశారు.శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని దర్శించుకొనేందుకు విచ్చేసిన హైదరాబాద్ సిటీ కమిషనర్ సజ్జనార్ దంపతులకు ఆలయ పురోహితులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వీరభద్రస్వామి వారి దర్శన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్, ఈఓ రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మార్చి 20న ఉగాది ఆస్థానం

తిరుమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 20వ తేదీ శుక్రవారం తెలుగు నూతన "పరాభవ నామ సంవత్సర" ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 20వ తేదీ ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. అలాగే మార్చి 19న విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

### బంగారు వాకిలిలో ఆస్థానం

శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనంద నిలయానికి ముందు బంగారువాకిలిలో 20వ తేదీ శుక్రవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. స్వామివారి అభిషేకం సేవ నిర్వహించాక ఆ రోజు ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి వారికి, విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు.

ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది.


**టెండర్ ప్రకటిత పత్రం**

**నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ**

(భారత ప్రభుత్వ ఉన్నత విద్యా విద్యామంత్రిత్వ శాఖ యొక్క విభాగం అధీనంలోని స్వతంత్ర సంస్థ) మొదటి అంతస్తు, NSIC-MDBP బిల్డింగ్, ఒఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, న్యూఢిల్లీ 110020 ఫోన్: 011 69095250 వెబ్‌సైట్ www.nta.ac.in మెయిల్: procurement@nta.ac.in

రానున్న NEET (UG) 2026 పరీక్షకు సంబంధించి, క్రింది వివిధ కార్యకలాపాలకు అర్హత మరియు అనుభవం గల ఏజెన్సీలు/PSUs/సంస్థల నుండి NTA తరపున, టు బిడ్ పద్ధతి (Tech & Fin) టెండర్లు ఆన్‌లైన్‌లో కోరబడుతున్నవి.

| క్ర.సం. | టెండర్ నం. | పని పేరు | అంచనా ధర (రూ.) | బయానా (EMD) (రూ.) | దాఖలు యొక్క చివరి తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | GeM/2026/B/7238608 | CCTV నిఘా | రూ.25.00 కోట్లు | రూ.25 లక్షలు | 6వ మార్చి 2026 |
| 2 | GeM/2026/B/7240881 | ఫ్రిస్కింగ్ & గుంపు | రూ.7.00 కోట్లు | రూ.7 లక్షలు | 7వ మార్చి 2026 |
| 3 | GeM/2026/B/7238683 | బయోమెట్రిక్ (ఆధార్ బేస్డ్) | రూ.15 కోట్లు | రూ.15 లక్షలు | 7వ మార్చి 2026 |

GeM పోర్టల్‌పై ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. NTA యొక్క వెబ్‌సైట్ www.nta.ac.in పై అందుబాటు లింక్ & www.gem.gov.inవద్ద టెండర్ ఫారం అందుబాటులో ఉంది.

సం/- డైరెక్టర్ (ప్రొక్యూర్‌మెంట్)

CBC 21354/12/0009/2526

21-2P g7exHMNWJQE.qxd:21-2P g7exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1



# సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ



- జిఎడి, హెచ్ఓడి టవర్లలో శాఖలవారీగా అవసరమైన స్థలం కేటాయింపుపై చర్చ
- తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సెక్రటేరియట్‌లనూ పరిశీలించాలని నిర్ణయం
- శాఖలవారీగా కోఆర్డినేటర్లను నియమించి అభిప్రాయాలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు

విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతిలో నిర్మించే ఐకానిక్ భవనాల్లో ఏ శాఖకు ఎంతెంత కేటాయించాలని దానిపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. రాజధానిలో సాధారణ పరిపాలన శాఖ టవర్ తో పాటు నాలుగు బీవీడీ టవర్లను ప్రభుత్వం నిర్మిస్తుంది. ఈ టవర్లను ఐకానిక్ భవనాలుగా నిర్మించేలా ప్రభుత్వం డిజైన్లు రూపొందించింది. ఇప్పటికే పనులు కూడా ప్రారంభం అయ్యాయి. గతంలో సెక్రటేరియట్ లో కేవలం ముఖ్య కార్యదర్శుల తో పాటు ఆయా శాఖలకు చెందిన సెక్షన్లు మాత్రమే ఉండేవి. కానీ కొత్తగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల్లో సెక్రటేరియట్ విభాగాలతో పాటు శాఖాధిపతుల కార్యాలయాలు, కార్పొరేషన్ కార్యాలయాలు కూడా ఒకేచోట ఉండేలా నిర్మాణం చేస్తున్నారు.. అంటే రాష్ట్ర స్థాయి కార్యాలయాలకు చెందిన అన్ని విభాగాలు ఒకే చోట ఉంటాయన్న మాట.. దీనికోసం ఏ శాఖకు ఎంత స్థలం అవసరం అవుతుంది అనే దానిపై నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం నియమించింది. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, మనోహర్, బాల వీరాంజనేయ స్వామి, బీసీ జనార్దన్ రెడ్డి, సత్య కుమార్ సభ్యులు గా ఉన్నారు. ఈ కమిటీ మొదటి సమావేశం ఇవాళ సెక్రటేరియట్ లోని రెండో బ్లాక్‌లో జరిగింది. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. సబ్ కమిటీ సమావేశంలో ఐకానిక్ భవనాల నిర్మాణం, పార్కింగ్ సదుపాయాలు వంటి అంశాలతో పాటు రాష్ట్ర స్థాయి ఉద్యోగులు ఎంతమంది ఉన్నారనే దానిపై చర్చించినట్లు మంత్రి చెప్పారు. శాఖల వారీగా ఉద్యోగుల వివరాలు, వారికి కావాల్సి న స్థలం, సదుపాయాలపై చర్చించాలని అధికారులకు ఆదేశించా మన్నారు. 2014-19 మధ్యలో 52.72 లక్షల చ.అ. బిల్టప్ ఏరియాతో భవనాలు డిజైన్ చేసామని, దీంట్లో 31.71 లక్షల చ.అ. విస్తీర్ణంలో కార్పెట్ ఏరియాలో ఉంటుందన్నారు... అయితే ప్రస్తుతం ఉన్న అవసరాలపై పూర్తిగా అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు కేబినెట్ సబ్ కమిటీ నియమించినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం మొత్తం 39,882 శాంక్షన్ పోస్టులు ఉన్నాయన్నారు. అయితే ఖచ్చితమైన లెక్కల కోసం ప్రతి డిపార్ట్ మెంట్ నుంచి ఒకరిని నామినేట్ చేయాలని సీఎస్ ను కోరుతా మన్నారు. 2014-19లో 26,700 మంది ఉద్యోగులు ఉంటారని, దానికి తగినట్లుగా భవనాలు డిజైన్ చేసామని మంత్రి నారాయణ చెప్పారు. మరోవైపు ఇటీవల కొత్తగా నిర్మించిన నయారాయ పూర్, హైదరాబాద్‌లోని సచివాలయాలను కూడా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. వచ్చే సోమవారం మరోసారి కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై ఆయా అంశాలపై చర్చిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, అమరావతి గ్రోత్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శౌంరి శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తుల రక్షణే ధ్యేయంగా రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు



- వివాదాలు ఆస్కారం లేకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ
- భూ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: శాసనసభలో శుక్రవారం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్, విపత్తు నిర్వహణ పద్దు కింద రూ. 3,867.53 కోట్ల బడ్జెట్ కేటాయింపులను రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాన సత్యప్రసాద్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా బడ్జెట్ కేటాయింపులపై జరిగిన చర్చలో మంత్రి అనగాని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పాపాలను ఇప్పటికీ కడుగుతూ ఉన్నామని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో వైసీపీ నేతలు ప్రభుత్వ, ప్రజల భూములను కబళించారని అన్నారు. రీ సర్వే, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను అడ్డం పెట్టుకొని లక్షా 75 వేల ఎకరాలను కాజేయలని ప్రయత్నించారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థలో పూర్తి స్థాయి సంస్కరణలు తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. సర్వే, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే డిజిటల్ వ్యవస్థలో కలిపి..ట్యాంపర్ చేయడానికి వీలులేకుండా బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భూమి రికార్డులను భద్రంగా ఉంచుతున్నామన్నారు. పాత రెవెన్యూ రికార్డులను అత్యాధునిక టెక్నాలజీతో స్కాన్ చేసి, సురక్షిత శాశ్వత డిజిటల్ గుర్తింపుతో భద్రపరుస్తున్నామని, దీంతో ఫైల్ పోయింది అనే సమస్య ఉండదని, బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా లిటిగేషన్ సమస్యలను కూడా తగ్గుతాయని చెప్పారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న పాత పొరపాట్లను సరిచేసే ప్రత్యేక కార్యక్రమం చేపట్టా మని, దీని వల్ల విశ్వసనీయ, ఖచ్చితమైన, వివాదా లకు ఆస్కారం లేని భూ రికార్డులు సిద్ధమవుతాయని చెప్పారు. ప్రతి వారం జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్స్ నిర్వహించి రెవెన్యూ అధికారులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి అక్కడికక్కడే ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరిస్తున్నా మని చెప్పారు. కేసుల స్థితిని ఆన్లైన్‌లో తెలుసుకు నేందుకు మరియు పర్యవేక్షి ంచేందుకు ఆన్లైన్ రెవెన్యూ కోర్టు మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి తన బొమ్మల పిచ్చితో తప్పులతో కూడిన నాసిరకం పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని మిమర్శించారు. తమ ప్రభుత్వం మాత్రం పట్టాదార్ పాస్‌బుక్ ముద్రించే ముందు రీద్రి ద్వారా ప్రతి వ్యక్తి తన వివరాలను చెక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, పొరపాట్లు ఉంటే గ్రామానికే వచ్చి సరిచేస్తారని, కార్యాలయాల చుట్టూ తిరగాల్సి న అవసరం లేదని అన్నారు. రీసర్వే చేసిన గ్రామాల్లో రాజముద్రతో 15 రకాల రక్షణ అంశాలతో కూడిన పొరపాట్లు లేని పట్టాదార్ పాస్‌బుక్ అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ పాపాల కారణంగా పెరిగిపోయిన 22ఎ నిషేధిత జాబితా భూముల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. 22ఎ జాబితా నుండి ప్రయివేట్ భూముల తొలగింపు సరళతరం చేసేలా అధికారాల బదలాయింపు చేశామన్నారు. ఈ జాబితా నుండి ప్రయివేట్ భూములు తొలగించే అధికారం ఆర్డీవోలకు అప్పగించామన్నారు. ఒక వేళ ఏదైనా భూమిని 22ఎ జాబితాలో చేర్చాలంటే ఆ పట్టాదారునికి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా గానీ, ఈ కేవైసీ ద్వారా గానీ నోటీసులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఆ తర్వాత కచ్చితమైన విచారణ చేసి సరైన కారణాలతో ఉత్తర్వులు ఇవ్వాలని చెప్పారు. తాను అధికారులతో ప్రత్యేక సమావేశాలు పెట్టి జిల్లాల్లో ప్రత్యేక డ్రైవ్ లు పెట్టి సామాన్యులకు నష్టం లేకుండా 22ఎ భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. పదేళ్లకు పూర్వం అసైన్ చేసిన ఇంటి స్థలాలన్నింటికీ కన్వే యన్స్ డీడీలు ఇస్తామని, ఇక వాటిపై వారికి పూర్తి హక్కులు లభిస్తాయని చెప్పారు. ఇనాం భూములపై జీవోఎం త్వరలోనే పరిష్కారాన్ని చూపుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ లేదు

## - వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు వీరపాండియన్

విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ లేదని, ఎక్కడా అటువంటి కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు వీరపాండియన్ స్పష్టం చేసారు. చిత్తూరు, అన్నమయ్య, ఇతర జిల్లాల్లో మనుషులకు బర్డ్ ఫ్లూ సోకిన దాఖలాలు లేవని వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో ఓ యువకుడికి బర్డ్ ఫ్లూ సోకినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అనుమానిత వ్యక్తి నుంచి సేకరించిన నమూనాను వైరాలజీ ల్యాబ్‌లో పరీక్షి ంచగా, నెగిటివ్ రిపోర్టు వచ్చిందని తెలిపారు. దీనిపై ఎవరూ ఎటువంటి ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ మనుషుల వరకు రాకుండా ఉండేందుకు వైద్యారోగ్యశాఖ అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో పనిచేసే వారికి ఓసెల్టామివర్ మాత్రలను అందచేసినట్లు తెలిపారు అంతేకాకుండా ఎన్.95 మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలోని పరిస్థితుల గురించి తెలుసుకునేందుకు సదరు ప్రభావిత గ్రామాల్లోని కుటుంబ సభ్యుల నుంచి వైద్య సిబ్బంది ఆరోగ్య వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో అనుమానిత లక్షణాలు కలిగిన వారి నుంచి సేకరించిన నమూనాలను తిరుపతిలోని స్విమ్స్ ల్యాబ్‌లో పరీక్ష చేయించగా, ఇప్పటి వరకు వచ్చిన 54 రిపోర్టులు నెగిటివ్‌గా తేలిందన్నారు. ముందు జాగ్రత్తగా చిత్తూరు, మదనపల్లె పట్టణాల్లోని ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా పడకలు సిద్ధం చేశామని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం జిల్లాల్లో పర్యటిస్తుందని పేర్కొన్నారు.

# అజ్ఞాత మావోయిస్టులకు లొంగుబాట తప్ప మరోదారి లేదు

## గణపతి ఎక్కడున్నాడనేది తెలియదు: అగ్రనేత మల్లోజుల వ్యాఖ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మావోయిస్టుల లొంగుబాటుకు కేంద్రం విధించిన డెడ్ లైన్ దగ్గర పడుతుండడంతో అజ్ఞాతంలో ఉన్న పార్టీ నాయకులు, ఇతర కార్యకర్తలు లొంగిపోవడం మినహా మరో మార్గం లేదని కొన్ని నెలల క్రితం పోలీసులకు లొంగిపోయిన అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి ఉరఫ్ సోను అన్నారు. మావోయిస్టు పార్టీకి నేడు ఈ దుస్థితి రావడానికి పార్టీ పూర్తిగా సాయుధ విభాగం నియం త్రణలో వెళ్లి పోవడమేనని ఆయన తెలిపారు. ఆలోచనలు ఆయుధాలను నియంత్రించాల్సి వుండగా మావోయిస్టు పార్టీలో దీనికి భిన్నంగా మిలటరీ విభాగం ఆధీనంలో యావత్ పార్టీ వెళ్లి పోయిందని, దీని పర్యవసానాలే నేడు పార్టీ చవిచూస్తోందని ఆయన తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ గురించి, పార్టీలో మిగిలిన కొద్దిపాటి క్యాడర్ గురించి తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. మారిన ప రిస్థితుల వల్లే తాను తన అనుచరులతో కలిసి సాయుధ పోరాటాన్ని వదిలేయాల్సి వచ్చిందని, 1980లో వున్న పరిస్థితులు ఇప్పుడు లేవని ఆయన తెలిపారు. పరిస్థితులను అర్థం చేసుకుని తాము బయటకు వచ్చామని, విప్లవ పార్టీగా మారాల్సి న మావోయిస్టు పార్టీ అందుకు తగినట్లుగా మారలేక పోవడం వల్ల విపత్కర పరిస్థితులను చవిచూడాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. మావోయిస్టు పార్టీ చేసిన అతిపెద్ద తప్పు గురించి మల్లోజుల మా ట్లాడుతూ పార్టీని సాయుధ విభాగం పూర్తిగా తన నియంత్రణలోకి తీసుకోవడమని అన్నారు. ఈ తప్పు నుంచి పార్టీ కోలుకోలేక పోయిందని ఆయ న తెలిపారు. ఇక మావో యిస్టు పార్టీకి ప్రజల మద్దతు తగ్గడానికి సరైన మార్గంలో వెళ్లక పోవడమేనని ఆయన వెల్లడించారు. సాయుధ పోరాటం తో ప్రజల్లోకి వెళ్లే పరిస్థితులు ఇప్పుడు లేవని, అందుకే తమతో పాటు చాలా మంది రాజ్యాంగాన్ని పట్టుకుని ప్రజల వద్దకు వెళ్లేందుకు అడవులను వదిలామని ఆయన తెలిపారు. ఒకప్పుడు ఆయుధాలు కలిగి వుండడం సరైనదే అయినా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది ఆటంకంగా మారిందన్నారు. భారతదేశంలో ఆర్థిక సరళీకరణ తరువాత పరిస్థితులు వేగంగా మారాయని, వీటిని అందరు ఆమోదించారని, తాము దీనిని పాటి ంచాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఇక సాయుధ పోరాటం వీడాల్సి న పరిస్థితులపై 2003 నుంచే ఆలోచన లు మొదలయ్యాయని, 2024... 2024 ప్రాంతంలో తుపాకి వదలాల్సి న సమయం వచ్చిందని ఆయన తెలి పారు. ఈ విషయాన్ని గతంలోనే బసవరాజు, గణపతి వంటి నేతలతో చర్చ జరిగిందని మల్లోజుల తెలిపారు.

# కూటమి ప్రజాప్రతినిధులతో మంత్రి లోకేశ్ ఆత్మీయ విందులు

- రాజమండ్రి, నర్సాపురం నేతలకు ఉండవల్లిలో ఆతిథ్యం
- కుటుంబ సమేతంగా హాజరై సందడి చేసిన ఎమ్మెల్యేలు, ఎంపీలు
- మూడు పార్టీలు కాదు ఒకే కుటుంబమని చాటిచెప్పిన నేతలు
- మహిళలకు మంగళగిరి పట్టుచీరలను బహూకరించిన లోకేశ్



విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాజకీయాల్లో కుటుంబ విలువలకు, సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొత్త ఒరవడి సృష్టిస్తున్నారు. కూటమిలోని ప్రజాప్రతినిధుల కోసం ఆయన ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ విందు సమావేశాలు అందరినీ ఆకట్టుకుంటు న్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం రాజమండ్రి, నర్సా పురం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులకు ఘనంగా ఆతిథ్య మిచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ ల కోసం ఉండవల్లి లోని తన నివాసంలో కుటుంబసమేతంగా విందు ఏర్పాటు చేశారు. కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం వనభోజనా లను తలపించింది. గోదావరి జిల్లాల నుంచి వచ్చిన అతిథులకు లోకేశ్ దంపతులు ఘన స్వాగతం పలికి, మర్చిపోలేని ఆతిథ్యం ఇచ్చారు. పెద్దల మధ్య సంభాష ణలు, పిల్లల ఆటపాటలు, మహిళల పలకరింపులతో ఆ ప్రాంగణమంతా సందడిగా మారింది. టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన నేతలంతా తమ కుటుంబాలతో హాజరై.. కూటమి అంటే మూడు పార్టీలు కాదని, అదొకటేనని చాటిచెప్పారు. ఈ సందర్భంగా నేతలు మంత్రి లోకేశ్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తనకు ఎంతో ఇష్టమైన రత్నం పెన్‌ను లోకేశ్ కు బహుమతిగా ఇచ్చారు. నర్సా పురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.. లోకేశ్, బ్రాహ్మణి దంపతుల చిత్రాన్ని వస్త్రంపై ఎంతో కళాత్మకంగా ఎంబ్రాయిడరీ చేసి కానుకగా అందించారు. విందు అనంతరం మహిళలందరికీ లోకేశ్ దంపతులు మంగళగిరి పట్టుచీరలను బహూకరించారు.

ఈ ఆత్మీయ విందుకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, పులవర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, బత్తుల బలరామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు తమ కుటుంబసభ్యులతో కలిసి హాజరయ్యారు.




# మంగళగిరిలో జాతీయ పోలీస్ క్రికెట్ టోర్నమెంట్

గుంటూరు ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి: మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్స్ లో టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ను రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కలిసి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఛత్తీస్‌గడ్.. కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్ .. కేంద్ర సాయుధ బలగాలకు చెందిన మొత్తం 10 టీములు ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ లో తలపడనున్నాయి. జాతీయ స్థాయిలో రెండోసారి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ ఈ దఫా ఆతిథ్యమిచ్చింది. ఈ పోలీసు టోర్నమెంట్ మూలపాడులోని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ ప్రజా భద్రతకు పోలీసులు అహర్నిశలు కష్టపడతారని అటువంటి తరుణంలో క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని హోం మంత్రి అన్నారు. మహిళా పోలీసులకు కూడా స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డీజీపీని కోరారు. డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో స్పోర్ట్స్ మీట్ జరుగుతుందని అన్నారు. నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసులు స్పోర్ట్స్ మీట్లో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు.

# ఉగాదిన హెచ్‌డిపిటి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు




ఇఓతో హెచ్‌డిపిటి సంస్థ ప్రతినిథుల బృందం సమావేశం

- త్వరలో దీపం పెట్టని దేవాలయంలో దీపారాధన నిర్వహిస్తామని ఇఓ వెల్లడి

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: రాబోయే ఉగాది పర్వదినాన రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లోని దేవాలయాల్లో పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహిస్తామని హెచ్‌డిపిటి (హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్) చైర్మన్ డా దాసరి శ్రీనివాసులు వెల్లడించారు. శుక్రవారం దుర్గమ్మ వారి ఆలయ ఇఓ వికె శీనా నాయక్‌తో దుర్గమ్మవారి ఆలయంలో సమావేశమయి వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే గోదావరి, కృష్ణా పుష్కరాల సందర్భంగా ఇప్పటినుండే పవిత్ర పుణ్య నదులయిన కృష్ణా, గోదావరి నదుల వెంట దేవతా వృక్షాలను నాటించే ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. నాందిగా కంచి పీఠాధిపతి, వారి ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకాశం బ్యారేజ్ నుండి హంసల దీవి వరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇఓ వికె శీనా నాయక్ మాట్లాడుతూ వారికి తమ సంపూర్ణ సహకారమందిస్తామన్నారు. దేవస్థానం తరపున హిందూ ధర్మ రథం పంపిస్తామన్నారు. స్థానాచార్య శివప్రసాద్ శర్మ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, పారిశ్రామిక వేత్త వెలగపూడి గోపాలకృష్ణ, హిందూ సంఘం, బ్రాహ్మణ సంఘం ఐక్యంగా ఈ హిందూ ధర్మ ప్రచార కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. హిందూధర్మ పరిరక్షణ ట్రస్ట్ స్టేట్ కోఆర్డినేటర్ కొండలరావు, పలువురు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

**భక్తుల విరాళాలు:** దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన అరికట్ల వెంకటేశ్వర రెడ్డి, మల్లేశ్వరి, వెంకట రోసిరెడ్డి కుటుంబసభ్యులు రు.1,01,121ల విరాళం, నిత్య ఉచిత ప్రసాద పథకానికి రు.1,01,121లు, గోసంరక్షణ పథకానికి రు.50,121 లు వెరసి మొత్తం రు.2,52,363లను అందించారు. అలాగే నిత్యాన్నదాన పథకానికి రు.5,01,116ల విరాళం గుంటూరు జిల్లా రాజేంద్ర నగర్ కు చెందిన ముప్పవరకపు రమేష్‌కుమార్, మాధవి లత దంపతులు, యుఎస్ఎ లో వుండే కుమార్డు మెగా హర్ష పేరిట విరాళంగా అందించారు. అదేవిధంగా సికింద్రాబాద్‌కు చెందిన యలమంచిలి రాధాకృష్ణ, ఝాన్సీ లక్ష్మి కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళం అందించారు. ఆయా దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మవారి సేవలో హైకోర్టు జడ్జి:** ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెనుతురుమల్లి గోపాలకృష్ణారావు దంపతులు దుర్గమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**భక్తిపారవశ్యంతో భక్తిరంజని:** దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రముఖ గాయని లంక మీనాక్షి, శిష్యబృందం తమ భక్తిరంజనితో భక్తులను అలరించారు. వాతాపి గణపతిం, మాయాతీత స్వరూపిణీ, హిమగిరి తనయే, సరసిజనాభ సోదరి, కనకశైల విహారిణి వంటి ప్రసిద్ధ కీర్తనలాలపించి ముగ్ధులను చేశారు. కార్యక్రమం అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి మెమెంటో, ప్రసాదాలు అందించారు.



హైకోర్టు న్యాయమూర్తి గోపాలకృష్ణారావుకి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# అయేషా మీరా హత్య కేసు దర్యాప్తులో సిబిఐ కోర్టు కీలక ఆదేశాలు

విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడ శివారుల్లోని ప్రస్తుత కొండపల్లి అప్పటి ఇబ్రహింపట్టణంలో 18 ఏళ్ళకితం అత్యాచారం, హత్యకు గురైన అయేషా మీరా హత్య కేసుల విజయవాడ సీబీఐ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో సిబిఐ దర్యాప్తు నివేదికను అయేషా మీరా తల్లిదండ్రులు తప్పుపట్టారు. కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని సీబీఐ కోర్టులో న్యాయమూర్తిని కోరారు. అంతేకాకుండా సిబిఐ దర్యాప్తు అంశాలు తమకు ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో వైద్య బృందం సేకరించిన అవశేషాలను కుటుంబసభ్యులకు అప్పగించాలని సిబిఐ కోర్టు సిబిఐని ఆదేశించారింది. ఫిబ్రవరి 27న తెనాలిలో మతపరమైన ఆచారాలతో అంత్య క్రియల నిర్వహణ అంత్యక్రియలకు అవసరమైన భద్రత, వసతులు కల్పించాలని ఆదేశం మొత్తం ప్రక్రియను ప్రభుత్వ అధికారుల సమక్షంలో వీడియో రికార్డింగ్ చేయాలని ఆదేశం విజయవాడ: సీబీఐ సమర్పించిన తుది నివేదికను కోర్టు అంగీకరించిందిదారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. మొదట స్థానిక పోలీసులు విచారణ జరిపారు. అనంతరం బాధితురాలి తల్లిదండ్రుల పోరాటంతో కేసు సీబీఐ (దితీ) కి బదిలీ అయ్యింది. ఈ విచారణలో భాగంగా కొన్ని సంవత్సరాల క్రితం ఆమె మృతదేహానికి రీపోస్టుమార్టం నిర్వహించి, కీలక ఆధారాల కోసం అవశేషాలను సేకరించారు.

# మనమిత్ర వాట్సప్ గవర్నెస్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి: సిఎస్



విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు చేపట్టిన మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లా కలక్టర్లు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. పియం కుసుం, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఇచ్చిన రుణాల రికవరీ, మనమిత్ర వాట్సాప్ సేవలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆసేవలను వినియోగించేందుకు కృషి చేయాలని చెప్పారు. ఇందుకు సంబంధించి జిల్లాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఎన్ఎస్ఎఫ్డిసి, ఎన్ఎస్ఎకెఎఫ్డిసి పథకాల కింద వాహనాల కొనుగోలు, స్వయం ఉపాధికై రుణాలు తీసుకున్న లబ్దిదారులు ఏప్రిల్ లోగా అసలు చెల్లిస్తే వారికి వడ్డీ మాఫీ చేసేందుకు ముఖ్యమంత్రి వర్యులు అంగీకరించారని కావున ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు సిఎస్ సూచించారు. ఎన్ఎస్ఎఫ్డిసి, ఎన్ఎస్ఎకె ఎఫ్డిసి రెండు కార్పొరేషన్ల ద్వారా సుమారు రూ260 కోట్ల అసలు రూ.40 కోట్ల వడ్డీ కలిపి రూ.300 కోట్ల వసూలు కావాల్సి ఉందని చెప్పారు. రికవరీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారులు పూర్తిగా ఇందుకు సహకరిస్తారని చెప్పారు. అంతకు ముందుకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై మాట్లాడుతూ ఆసర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి యం నాయక్, డైరెక్టర్ ఐఅండ్పిఆర్ కెఎస్ విశ్వనాథన్, సిడిఎంఎ జి.సంపత్ కుమార్, అందరు జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# పోస్టల్ వ్యవస్థకు డాక్ సేవకులు బలమైన పునాది

## చీఫ్ పోస్ట్ మాస్టర్ శ్రీదేవి



గుంటూరు ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి : గుంటూరు బొమ్మిడాల నగర్ లో ఉన్న శ్రీ సత్య సాయి స్పిరిటీయూత్ సొసైటీలో ఫిబ్రవరి 22 వ తేదీ ఆదివారం నాడు జరిగే గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం ఏర్పాట్లను చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీదేవి శుక్రవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి ఆదిత్య సింధియా పాల్గొనబోతున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో నిర్వహిస్తున్నారని శ్రీదేవి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 9,100 బ్రాంచ్ పోస్టాఫీసుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామీణ డాక్ సేవకులు పోస్టల్ వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. ఉత్తరాల బట్వాడా, సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల ప్రారంభం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సేవలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వేలాది గ్రామీణ డాక్ సేవకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ప్రోత్సహించడం ఈ సమ్మేళనం లక్ష్యమని అన్నారు. ఉత్తమంగా పనిచేసిన 10 మంది గ్రామీణ డాక్ సేవకులను ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరిస్తామని అన్నారు.

# శ్రీవారి చిత్రపటాలను వైసిపి ఎమ్మెల్సీలు అవమానించారు

- చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం క్షమించరాని పాపమన్న మంత్రి లోకేశ్
- జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని విమర్శలు

విజయవాడ, ఫిబ్రవరి 20,ప్రభాతవార్తప్రతినిధి: వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను అవమానించారని, ఇది క్షమించరాని పాపమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాలంటే అస్సలు లెక్కేలేదని ఆయన మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలకు నిరసనగా వైసీపీ సభ్యులు శుక్రవారం శాసనమండలికి శ్రీవారి చిత్రపటాలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బూట్లు, చెప్పులతోనే స్వామివారి చిత్రపటాలను పట్టుకుని ప్రదర్శించారని, సభ ముగిశాక వాటిని అక్కడే వదిలేసి వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. ఈ ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా, కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్!" అంటూ లోకేశ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు తన విమర్శలకు ఆధారంగా నారా లోకేశ్ వీడియోను కూడా పంచుకున్నారు.

21-2Pg5.qxd:21-2Pg5.qxd 1/1/02 6:33 AM Page 1



# 'సర్' విధులకు న్యాయాధికారులు



## కోల్‌కతా హైకోర్టుకు సుప్రీం సూచన

## బెంగాల్ సర్కార్ - ఇసి విభేదాలు దురదృష్టకరం

## 28న ఓటర్ల తుది జాబితా ప్రచురణకు అనుమతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సజావుగా కొనసాగించేందుకు పర్యవేక్షి ంచడానికి పదవీ విరమణ చేసిన న్యాయ అధికారులతో పాటు, సేవలందిస్తున్న వారిని నియమించాలని కోల్‌కతా హైకోర్టును సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం (ఇసి) మధ్య "విశ్వాస లోటు" ఎస్ఐఆర్ ప్రక్రియను కీలకమైన దశలో నిలిపివేసిందని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సూర్యకాంత్, న్యాయమూర్తులు జోయ్‌మల్య బాగ్చి, విపిన్ పంచోలిలతో కూడిన ధర్మాసనం గమనించింది. "ఇద్దరు రాజ్యాంగ కార్యకర్తల మధ్య విశ్వాసం లోటును చూపించే ఆరోపణలు, ప్రతిఆరోపణల దురదృష్టకరం" అని సుప్రీం కోర్టు పేర్కొంది. "తార్కిక వ్యత్యాస జాబితా" కింద నోటీసులు అందుకున్న వేలాది మంది ఓటర్లు ఇప్పటికే తమను ఓటర్ల జాబితాలో చేర్చడానికి మద్దతు ఇచ్చే పత్రాలను సమర్పించారని పేర్కొంటూ, సిజెఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వాదనలకు ఇప్పుడు న్యాయమైన తీర్పు అవసరమని నొక్కి చెప్పింది. "అసాధారణ పరిస్థితుల" దృష్ట్యా, న్యాయబద్ధంగా సవరణ ప్రక్రియ పూర్తి కావడానికి న్యాయవ్యవస్థను చేర్చుకోవడం తప్ప వేరే మార్గం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. జిల్లాల అంతటా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌ల పరిష్కారానికి, పునఃపరిశీలనకు సహాయం చేయడానికి అదనపు జిల్లా న్యాయమూర్తి లేదా జిల్లా న్యాయమూర్తి హోదాలో ఉన్న పదవీ విరమణ చేసిన అధికారులతో పాటు, పనిచేస్తున్న న్యాయ అధికారులను కూడా విడిచిపెట్టాలని కోలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరింది. "సమర్పించిన పత్రాల వాస్తవికతను నిర్ధారించడంలో, తత్ఫలితంగా ఓటరు జాబితాలో చేర్చడం లేదా తొలగించడం వంటి వాటిపై న్యాయబద్ధతను నిర్ధారించడానికి, కొంతమంది మాజీ న్యాయ అధికారులతో పాటు కొంతమంది పనిచేస్తున్న న్యాయ అధికారులను నియమించాలని సిజెఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం, ప్రతి న్యాయ అధికారికి ఇసిఐ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నియమించిన అధికారులు సహాయం చేస్తారు. ఇప్పటికే పూర్తయిన వ్యాయామంలో భాగంగా ఫిబ్రవరి 28న తుది ఓటర్ల జాబితాను ప్రచురించడానికి కూడా సుప్రీంకోర్టు అనుమతించింది. ఆ తర్వాత ఇసిఐ అనుబంధ ఓటర్ల జాబితాలను ప్రచురించడానికి అనుమతించింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్న అధికారులు ఎదుర్కొంటున్న బెదిరింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను వివరిస్తూ అనుబంధ అఫిడవిట్ దాఖలు చేయాలని పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)ని కోరింది. బెంగాల్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, మేనకా గురుస్వామి వాదనలు వినిపించగా, ఇసిఐ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదించారు.

# భారత్‌కు వీసా సేవలు పునరుద్ధరించిన బంగ్లా

## రెండు దేశాల మధ్య రెండు నెలలుగా నిలిచిన వీసాల జారీ



**ఢాకా, ఫిబ్రవరి 20:** బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తారిఖ్ రహమాన్ ఇండియాకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నాడు. బంగ్లాదేశ్‌కు వెళ్లేందుకు భారతీయులకు జారీ చేసే వీసా సేవల్ని పునరుద్ధరించారు. ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయంలో ఈ సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. రెండు దేశాల మధ్య వీసాల జారీ రెండు నెలలక్రితం నిలిచిపోయింది. మూడు నెలల క్రితం బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరిగాయి. ఇండియాలో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లా డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. దీంతో గత ఏడాది డిసెంబర్ నుంచి రెండు దేశాల మధ్య రాయబార కార్యాలయాల్లో సేవలు నిలిచిపోయాయి. ముఖ్యంగా రెండు దేశాల మధ్య వీసాల జారీ ఆగిపోయింది. ఇటు ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయంలో, అటు ఢాకాలోని భారత రాయబార కార్యాలయంలో వీసాల జారీ నిలిచిపోయింది. అయితే, తాజాగా బంగ్లా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తారిఖ్ రహమాన్ మూడు రోజుల్లోనే ఇండియాతో సంబంధాల విషయంలో సానుకూలంగా స్పందించాడు. వీసాలు పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నాడు. దీంతో ఢిల్లీలో శుక్రవారం ఉదయం నుంచి బంగ్లా రాయబార కార్యాలయంలో అన్ని రకాల వీసాల మంజూరు సేవలు ప్రారంభమయ్యాయి. త్వరలోనే ఢాకాలో కూడా బంగ్లా నుంచి ఇండియాకు వచ్చేందుకు వీసాల సేవల్ని పునరుద్ధరిస్తామని అనిరుద్ధా దాస్ అనే బంగ్లాలోని భారత రాయబార కార్యాలయ అధికారి తెలిపారు. మెడికల్, టూరిజం వంటి అన్ని రకాల వీసా సేవలు అందుబాటులోకి వస్తాయి. బంగ్లాలో తారిక్ ప్రమాణ స్వీకారానికి ఇండియా నుంచి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరయ్యారు. తాజాగా తారిక్ ఇండియాతో సంబంధాల విషయంలో సానుకూల నిర్ణయం తీసుకున్నాడు. దీంతో త్వరలో రెండు దేశాల మధ్య సంబంధాలు తిరిగి మెరుగవుతాయని విశ్లేషకుల అంచనా.



# పరువునష్టంకేసులో కోర్టుకు హాజరైన రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పరువు నష్టం కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరయ్యారు. గతంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు గాను పరువు నష్టం దావా వేశారు. తన స్టేట్‌మెంట్‌ను కోర్టులో నమోదు చేయడం కోసం ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి ఉదయం వచ్చి నేరుగా విచారణ కోసం సుల్తాన్‌పూర్ వెళ్లారు. పరువు నష్టం కేసులో కోర్టు విచారణ కోసం రాహుల్ గాంధీ సుల్తానాబాద్ వచ్చారని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ వెల్లడించారు. విచారణ కోసం వచ్చిన రాహుల్ గాంధీ, కోర్టు పని పూర్తి కాగానే ఢిల్లీకి తిరిగి వెళతారని తెలిపారు. కాగా, రాహుల్ గాంధీ కోర్టుకు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు సుల్తాన్‌పూర్‌లో సత్యమేవ జయతే అంటూ రాసిన పోస్టర్లను ఏర్పాటు చేశారు. 2018 కర్ణాటక ఎన్నికల సమయంలో అమిత్ షాపై రాహుల్ గాంధీ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బీజేపీ నాయకుడు విజయ్ మిశ్రా పరువు నష్టం దావా వేశారు. 2024 జులై 26న కూడా రాహుల్ గాంధీ తన వాంగ్మూలాన్ని కోర్టులో నమోదు చేశారు. తనపై రాజకీయ కుట్రలో భాగంగా పరువు నష్టం దావా వేశారని ఆరోపించారు. ఈ క్రమంలో ఆధారాలను సమర్పించాలని ఫిర్యాదుదారు విజయ్ మిశ్రాను కోర్టు నాడు ఆదేశించింది.

# సునీత యాత్ర.. 'కల్పనా చావ్లా' తరహా ప్రాణాంతక వైఫల్యమే

## నాసా సంచలన నివేదిక



**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ వారం రోజుల అంతరిక్ష యాత్ర కాస్తా.. అనివార్య కారణాల వల్ల నెలల పాటు గడిచింది. యావత్ ప్రపంచం ఉత్కంఠగా చూసిన ఆ రోదసియాత్రపై అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. ఆ మిషన్ 'ప్రాణాంతక వైఫల్యమేనని' అంగీకరించింది. దానిని 'టైప్-ఎ' ప్రమాదంగా అభివర్ణించింది. వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ మిషన్‌పై నాసా 311 పేజీల నివేదిక విడుదల చేసింది. ఈ సందర్భంగా నాసా చీఫ్ జేర్డ్ ఐజాక్‌మ్యాన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భద్రతాపరమైన హెచ్చరికలను విస్మరించి నాటి నాసా మేనేజ్‌మెంట్, బోయింగ్ మిషన్‌పై ముందుకెళ్లారని వెల్లడించారు. '2024 జూన్‌లో ఈ మిషన్‌ను ప్రయోగించిన వెంటనే సమస్య మొదలైంది. రాకెట్‌కు థ్రస్ట్‌ను ఉత్పత్తి చేసే స్పేస్‌క్రాఫ్ట్ ప్రొపల్షన్ వ్యవస్థ విఫలమవడం ప్రారంభించింది. స్పేస్ స్టేషన్‌కు సమీపిస్తుండగానే ఐదు థ్రస్టర్లు పనిచేయడం ఆగిపోయాయి. దీనికితోడు హీలియం లీకేజీ మరింత భయపెట్టింది. అయితే, అదృష్టవశాత్తూ డాకింగ్ సురక్షితంగా పూర్తవడంతో వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగలిగారు' అని ఈ నివేదికలో వెల్లడించారు. భద్రతాపరమైన ప్రోటోకాల్స్‌ను పక్కనబెట్టి ప్రయోగాన్ని అనుకున్న షెడ్యూల్‌కు చేపట్టేలా నాసా మేనేజర్లపై ఒత్తిడి తెచ్చినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ మిషన్‌ను టైప్-ఎ వైఫల్యంగా ధ్రువీకరించడంతో వ్యోమగాముల ప్రాణాలను పణంగా పెట్టి ప్రయోగం చేపట్టామని నాసా అంగీకరించినట్లయ్యింది. ఏమిటీ టైప్-ఎ ప్రమాదం? ఈ మిషన్‌ను నాసా 'టైప్-ఎ' ప్రమాదంగా ప్రకటించడం ఎయిరోస్పేస్ ఇండస్ట్రీని షాక్‌కు గురిచేసింది. సాధారణంగా అత్యంత విపత్కర యాక్సిడెంట్లకు దీన్ని పేర్కొంటారు. 2003లో జరిగిన కొలంబియా షటిల్ డిజాస్టర్‌ను 'టైప్-ఎ' ప్రమాదంగా పిలుస్తారు. ఆ ప్రమాదంలోనే భారత అమెరికన్ వ్యోమగామి కల్పనాచావ్లా సహా మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు కూడా ఇంజినీర్ల ఆందోళనలను పట్టించుకోకుండా మిషన్‌ను ప్రయోగించడంతో ఆ విషాదం చోటుచేసుకుంది. గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ప్రణాళిక ప్రకారం వీరు 8 రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. అనంతరం వీరిని తీసుకొచ్చేందుకు బోయింగ్ అనేక ప్రయత్నాలు చేసింది.

# గోడవెనుక రహస్య కేంద్రం

## రూ.100 కోట్ల నగదు, నగలు, డాక్యుమెంట్లు సీజ్

## కన్హా గ్రూప్‌పై ఐటి దాడుల్లో విస్తుపోయే నిజాలు




**జైపూర్, ఫిబ్రవరి 20:** ఆగంతకులనుంచి వచ్చిన సమాచారం ఆధారంతో ఆదాయపు పన్నుశాఖ అధికారులు లక్నోలో ఒక మనీలాండరింగ్‌కేసును ఛేదించారు. ఐటి ఇన్‌స్పెక్టర్ అమయ్‌పట్నాయక్ ఆ ఇంట్లోని గోడల్లో బ్లాక్ మనీ, బంగారం దాచినట్లు గుర్తించారు. ఫాల్స్‌సీలింగ్స్‌లోను, నేలమాళిగ తరహాలో ఈ రహస్య కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారు. బాలివుడ్ చిత్రం రైడ్ తరహాలో ఉన్న ఈ రహస్య గనినిచూసి అధికారులు విస్తుపోయారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఒక వ్యాపారి ఇంట్లోనే ఒక రహస్య గోడను గుర్తించి దాని వెనుక ఒకస్ట్రాంగ్‌రూమ్‌ను కూడా వెలుగులోకి తెచ్చారు. ఈ స్ట్రాంగ్‌రూమ్ నిండా కోట్లాదిరూపాయల విలువైన బంగారు ఆభరణాలున్నాయి. గడచిన మూడురోజులుగా రాజస్థాన్‌లోని కన్హా గ్రూప్ వాణిజ్య సంస్థలపై దాడులు కొనసాగిస్తున్నారు. ఐటి అధికారులు మరింతగా నగదు, బంగారం, ఇతర కీలక పత్రాలను కూడా స్వాధీనంచేసుకున్నారు. భారీ ఎత్తున పన్ను ఎగవేతకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఐటిశాఖ మొత్తం మూడు నగరాల్లోని 33 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులుచేసారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభించిన ఈ ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. జైపూర్‌లోనే 26 ప్రాంతాల్లో తనిఖీలుచేసారు. ఉదయ్‌పూర్, శ్రీగంగానగర్, కోట, కరౌలి, హిండౌన్, ముంబయిలలోకూడా దాడులుజరిగాయి. కన్హా గ్రూపును 2008లో నట్వర్‌లాల్ శార్దా స్థాపించారు. జైపూర్‌కేంద్రంగా ఆహార శీతలపానీయాలకంపెనీగా పేరుంది. మిఠాయిలు, నమ్‌కీన్‌లు, బేకరీ ఉత్పత్తులకు పేరు. కాగా తాజాగా జరిపిన దాడుల్లో 50 లక్షల నగదు లభించింది. పది బ్యాంకు లాకర్లు, బంగారం మొత్తం రూ.100 కోట్ల విలువ కలిగిన నగదు, నగలు, ముఖ్యపత్రాలు స్వాధీనంచేసుకున్నారు.

# నటుడు రణవీర్‌సింగ్‌కు బిష్ణోయ్‌గ్యాంగ్ బెదిరింపులు

## రూ.10 కోట్లు ఇవ్వకుంటే సిబ్బందిని చంపేస్తామని హెచ్చరికలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ప్రముఖ బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ రూ.10 కోట్లు ఇవ్వాలంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి మరోసారి బెదిరింపులు వచ్చాయి. అమెరికాలో రిజిస్టర్ అయిన ఫోన్ నెంబర్ నుంచి రణ్‌వీర్ సింగ్ మేనేజర్ వాట్సాప్ ఖాతాకు బెదిరింపు వాయిస్ నోట్ వచ్చింది. దీనిపై ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అమెరికా అధికారులను సంప్రదించినట్లు తెలుస్తోంది. బాలీవుడ్ ప్రముఖులకు ఇటీవల వరుస బెదిరింపులు రావడం చర్చనీయాంశంగా మారింది. తనను తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్‌గా పరిచయం చేసుకున్న వ్యక్తి బాలీవుడ్ ప్రముఖులకు ఈ బెదిరింపు సందేశం పంపించాడు. తాను కోరినంత డబ్బులు ఇవ్వాలని లేదంటే సిబ్బందిని హత్య చేస్తానని బెదిరించాడు. మీ మేనేజర్ నుంచి మీ వద్ద పని చేసే ప్రతి ఒక్కరి వివరాలు మాకు తెలుసని, వారు తమ కుటుంబాలతో ఎక్కడ నివసిస్తున్నారో కూడా తెలుసని, వాళ్లకు ఏమీ కాకముందే మీరు డిమాండ్లకు అంగీకరించాలని ఆ వాయిస్ నోట్‌లో పేర్కొన్నాడు. ఇంతకుముందు నటుడు రోహిత్ శెట్టి ఇంటి వెలుపుల ముగ్గురు వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు శుభమ్ లోంకర్ హస్తం ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇదివరకు నటుడు సల్మాన్ ఖాన్ నివాసం వెలుపల కాల్పులకు పాల్పడిన ఘటనలోనూ లోంకర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

# సంక్షిప్తంగా..

## ఢిల్లీలో మరో 'లేడీ డాన్'..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశ రాజధాని ఢిల్లీలో మరో 'లేడీ డాన్' వ్యవహారం వెలుగు చూసింది. పగలు బ్యూటీ పార్లర్ నడుపుతూ సాదాసీదాగా కనిపించే ఆమె రాత్రిపూట భారీ డ్రగ్ సిండికేట్‌ను శాసిస్తోంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా కోసం పనిచేస్తోన్న లేడీ డాన్ ఖుస్నుమా అన్సారీ అలియాస్ నేహను ఢిల్లీ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో నిఘా పెట్టి ఆమె ఆట కట్టించారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల ఢిల్లీలోని మహిపాల్‌పూర్ ఫ్లైఓవర్ ప్రాంతంలో పోలీసులు భారీ ఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ కేసు దర్యాప్తు చేస్తుండగా పోలీసులకు 'మేడమ్ జహర్' పదం వినిపించింది. దీంతో తీగ లాగితే ఈ లేడీ డాన్ వ్యవహారం బయటపడింది. ఈశాన్య ఢిల్లీలో బ్యూటీపార్లర్ నడిపే ఖుస్నుమానే ఈ మేడమ్ జహర్ అని పోలీసులు గుర్తించారు.

## కర్ణాటక సిఎంపై పిటిషన్ వేసిన సామాజిక కార్యకర్త అరెస్ట్



**బెంగళూరు, ఫిబ్రవరి 18:** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కేటాయింపు కేసులో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై పిటిషన్ దాఖలు చేసి వాదించిన సామాజిక కార్యకర్త చిక్కుల్లో పడ్డాడు. స్నేహమయి కృష్ణను బెంగళూరు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారు. ఆయన అరెస్ట్ కారణాలు తెలియలేదు. సిద్ధ రామయ్య, ఆయన భార్య పార్వతి, కొంతమంది సహచరులు మైసూరులోని నివాస స్థలాల కేటాయింపులో అవకతవకలకు పాల్పడినట్లు కృష్ణ ఆరోపించాడు. కేసారే గ్రామంలో వివాదాస్పద భూమికి బదులుగా పరిహార ప్లాట్లను పార్వతికి కేటాయించడం, ఆ భూమి హక్కు చట్టబద్ధతను అతడు ప్రశ్నించాడు. ఈ కేయింపుల వల్ల రాష్ట్ర ఖజానాకు ఆర్థిక నష్టం కలిగించిందని ఫిర్యాదు చేశాడు.

## ఫ్లోరిడా ఎయిర్‌పోర్టుకు డొనాల్డ్ ట్రంప్ పేరు!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** ఫ్లోరిడాలోని పామ్ బీచ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పేరు మారనుంది. దీనికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరును పెట్టనున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్ త్వరలోనే దీనిపై సంతకం చేయనున్నారు. తర్వాత ఈ విమానాశ్రయం పేరు మార్పునకు ఫెడరల్ ఏవియేషన్ ఆమోదం కూడా అవసరం. ట్రంప్ నివాసం 'మార్ ఎ లాగో'కు కొద్ది దూరంలోనే ఉన్న ఈ ప్రాంతం ఇసుక బీచ్‌లు, లగ్జరీ ఎస్టేట్‌లకు ప్రసిద్ధి. స్థిరాస్తి వ్యాపారంలో ఉన్న ట్రంప్‌నకు.. ఆయన పేరుతో ప్రపంచ వ్యాప్తంగా అనేక భవనాలున్నాయి. అయితే, అమెరికాలోని ప్రముఖ ప్రాంతాలకు తన పేరు ఉండాలని భావిస్తున్న ట్రంప్.. ఇందుకోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారు.



# సిఎం స్టాలిన్‌ను కలిసిన పన్నీర్ సెల్వమ్

**చెన్నై, ఫిబ్రవరి 20:** తమిళనాడులో ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ క్రమంలో రోజురోజుకీ ఆ రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం మారిపోతోంది. ఇప్పటివరకు డీఎంకే, అన్నాడీఎంకే మధ్య ద్విముఖ పోరు మాత్రమే ఉండేది. ఇప్పుడు సినీ నటుడు విజయ్ రాజకీయ ఆరంగేట్రంతో ఈ పోరు త్రిముఖ పోటీగా మారింది. తాజాగా మరో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వంను అన్నాడీఎంకే నుంచి బహిష్కరించిన సంగతి తెలిసిందే. ఈరోజు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ ను పన్నీర్ సెల్వం కలిశారు. స్టాలిన్, పన్నీర్ సెల్వం కలయిక తమిళనాట సంచలనం రేపుతోంది. డీఎంకేలోకి పన్నీర్ సెల్వం చేరికకు సర్వం సిద్ధమైందని తెలుస్తోంది. దీనికి సంబంధించే వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. ఈ చర్చల్లో డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, పన్నీర్ సెల్వం కుమారుడు కూడా పాల్గొన్నారు. ఇప్పటికే డీఎంకే నేతృత్వంలోని కూటమిలో దివంగత విజయకాంత్ పార్టీ డీఎండీకే చేరిన విషయం గమనార్హం. మరోవైపు, వీరి సమావేశం జరిగిన తర్వాత అన్నాడీఎంకే ఎమ్మెల్యే అయ్యప్పన్ అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టాలిన్ మళ్లీ సీఎం కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# డీగోగార్షియాకోసం ట్రంప్ తహతహ

## అయితే ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంచిన బ్రిటన్

**లండన్, ఫిబ్రవరి 20:** అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. ఈ వారాంతంలో ఇరాన్ పై అమెరికా దాడి చేయనుందనే ప్రచారం జరుగుతోంది. ఇరాన్ సమీపంలోకి అమెరికా భారీ సంఖ్యలో యుద్ధ విమానాలను తరలించడం ఈ ప్రచారానికి ఊతమిస్తోంది. ఈ నేపథ్యంలో బ్రిటన్ కు చెందిన చాగోస్ దీవుల్లోని డియెగో గార్సియా సైనిక స్థావరాన్ని ఉపయోగించుకోవడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమతి కోరారు. ఇరాన్ పై దాడి చేయాల్సి వస్తే డియెగో గార్సియా స్థావరం అత్యంత కీలకమని ట్రంప్ భావిస్తున్నారు. అంతర్జాతీయ చట్టాలు మరియు ఇతర కారణాల దృష్ట్యా ఈ స్థావరాన్ని ఉపయోగించుకోవడానికి బ్రిటన్ ఇంకా అనుమతి ఇవ్వలేదు. స్టార్మర్ తీరుతో విసిగిపోయిన ట్రంప్ చాగోస్ దీవుల విషయంలో మాటమార్చారు. వాస్తవానికి ఈ దీవిని 99 ఏళ్ల పాటు మారిషస్ కు అప్పగించాలని బ్రిటన్ ఒప్పందం కుదుర్చుకునే ప్రయత్నంలో ఉంది. రెండు వారాల క్రితం ఈ డీల్ ను ట్రంప్ మెచ్చుకున్నారు. తాజాగా ఈ డీల్ అత్యంత చెత్త ప్రయత్నమంటూ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రధాని స్టార్మర్ ఏ కారణం చేతనైనా డియెగో గార్సియాపై పట్టు కోల్పోకూడదు. ఈ భూమిని యూకే నుండి వేరు చేయకూడదని అన్నారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ కూడా ఈ విషయంలో ట్రంప్ తాజా పోస్ట్ ను అమెరికా స్టాండ్ గా భావించాలని స్పష్టతనిచ్చింది. యూకే ప్రభుత్వం ఏమంటోందంటే కోర్టు తీర్పుల వల్ల దీవులపై తమ చట్టపరమైన హక్కులకు విఘాతం కలిగే అవకాశం ఉందని, అందుకే ఈ ఒప్పందం ద్వారానే సైనిక స్థావరం యొక్క భవిష్యత్తును కాపాడుకోగలమని యూకే విదేశాంగ శాఖ చెబుతోంది. ఈ ఒప్పందం ప్రకారం, 99 ఏళ్ల పాటు డియెగో గార్సియా రక్షణ మరియు భద్రతా బాధ్యతలను మారిషస్ బ్రిటన్‌కు అప్పగిస్తుంది. ప్రస్తుతం బ్రిటన్ పార్లమెంటులో ఈ ఒప్పందానికి సంబంధించిన బిల్లు ఇంకా ఆమోదం పొందాల్సి ఉంది.

## జబల్‌పూర్ దుర్గామాత ఆలయంపై దాడి!



**జబల్‌పూర్, ఫిబ్రవరి 20:** మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఉన్న దుర్గామాత ఆలయం పై గురువారం రాత్రి దాడి జరిగింది. దుర్గాపూజ జరుగుతున్న సమయంలో ఆ గుడిపై కొందరు అటాక్ చేశారు. సిహోరా ఆజాద్ చౌక్‌లో ఉన్న ఆలయం గ్రిల్‌ను ఓ వ్యక్తి విరగొట్టాడు. ఆ తర్వాత గుడిని ధ్వంసం చేశారు. మరో వర్గానికి చెందిన వ్యక్తులు రాళ్లు రువ్వారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. గుడి గ్రిల్‌ను ధ్వంసం చేసిన వ్యక్తిని చితకబాదారు. స్థానిక పోలీసులు, సీనియర్ అధికారులు, జిల్లా పోలీసు అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు.గుంపులను చెదరగొట్టే ప్రయత్నంలో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. గుడిలో పూజ జరుగుతున్న సమయంలోనే సమీపంలో ఉన్న మసీదు లౌడ్‌స్పీకర్ నుంచి నమాజ్ వచ్చినట్లు తెలిసింది. ఆ సమయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నది.

# ఆరు ఈకామర్స్ సంస్థలకు సిసిపిఎ నోటీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశంలో నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్ జామర్లు, ఇతర వైర్‌లెస్ పరికరాలను ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న ఆరు ఈకామర్స్ సంస్థలకు కేంద్ర వినియోగదారుల పరిరక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ) నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా డ్రోన్ జామర్లు, జీపీఎస్ జామర్లు, యాంటీడ్రోన్ సిస్టమ్స్ వంటి నిషేధిత పరికరాలను విక్రయించడంపై సీసీపీఏ తీవ్రంగా స్పందించింది. ఎవర్‌సే, ఇండియామార్ట్, ఎక్స్ బూమ్, జావియట్ ఏరో స్పేస్, ఎయిర్‌వన్ రోబోటిక్స్, మావెరిక్ డ్రోన్స్ టెక్నాలజీస్ ఉన్నాయి. వినియోగదారుల పరిరక్షణ చట్టం2019తో పాటు, టెలికాం, వాణిజ్య నియంత్రణ చట్టాలను ఉల్లంఘించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

# గ్రహాంతర వాసుల సమాచారం బహిర్గతం చేస్తా : ట్రంప్



**న్యూయార్క్, ఫిబ్రవరి 20:** అమెరికా ప్రభుత్వం వద్ద ఉన్న గ్రహాంతర వాసుల సమాచారాన్ని బహిర్గతం చేస్తామని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఏలియన్ల సమాచారం ఉన్న ప్రభుత్వ ఫైళ్ల గుర్తించి, విడుదల చేయాలని ఈ మేరకు ఫెడరల్ ఏజెన్సీలకు మార్గదర్శకాలు జారీ చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో గ్రహాంతర వాసుల సమాచారం గురించి మాట్లాడిన నేపథ్యంలో ట్రంప్ సమాఖ్య సంస్థలకు తాజాగా ఈ మార్గదర్శకాలు జారీ చేశారు. దశాబ్దాలుగా అనేకమంది అమెరికన్లు తమ ప్రభుత్వం వద్ద ఉన్న గ్రహాంతర జీవుల సమాచారాన్ని తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని ట్రంప్ అన్నారు. అందుకే వాటికి సంబంధించిన ముఖ్యమైన.. ఆసక్తికరమైన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల ఎ పాడ్‌కాస్ట్‌లో ఒబామా గ్రహాంతర వాసుల రహస్యం మాట్లాడుతూ ఓ రహస్య విషయాన్ని వెల్లడించారని ట్రంప్ మండిపడ్డారు. ఆయన అలా చేసి ఉండకూడదన్నారు. అయితే ఒబామా చెప్పిన రహస్యం ఏమిటనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. గత వారం ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఒబామా ఏదో ఒక గ్రహాంతర వాసుల ఉనికి ఉందనే విషయాన్ని తాను బలంగా నమ్ముతున్నానని అన్నారు. కానీ.. ఏలియన్స్‌ను అమెరికాలోని నెవాడలో ఉన్న అత్యంత రహస్య ప్రాంతం 'ఏరియా 51'లో యుఎస్ ప్రభుత్వం నిర్బంధించిందనే ఊహాగానాల్లో నిజం లేదని పేర్కొన్నారు. గ్రహాంతర వాసుల ఉనికికి సంబంధించిన పలు రికార్డులు అమెరికా ప్రభుత్వం దగ్గర ఉన్నట్లు తను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా సమాచారం లేదన్నారు. తనకు తెలిసినంత వరకు ఏరియా 51లో ఎటువంటి భూగర్భ కేంద్రాలు లేవని.. ఒకవేళ ఉన్నా అవి ఎక్కడ ఉన్నాయో తెలియవని అన్నారు.

21-2Pg6exHMNWJQE.qxd:21-2Pg6exHMNWJQE.qxd 1/1/02 6:36 AM Page 1



# గిరిజన సంక్షేమానికి రూ.9,190 కోట్లు

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు నరహరి వరప్రసాద్ ప్రశంస



విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఇటీవల శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2026-27లో గిరిజన సంక్షేమానికి రూ.9,190 కోట్లు కేటాయించడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గిరిజనుల అభ్యున్నతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. వరప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఈ భారీ కేటాయింపు గిరిజన సమాజం ఆర్థిక, విద్యా, సామాజిక రంగాలలో గణనీయమైన మార్పు తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సువర్ణ పాలన గిరిజన ముఖచిత్రాన్ని మార్చివేస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. గిరిజనుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి పట్ల వారి దృఢ సంకల్పం అభినందనీయమన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా సదుపాయాల విస్తరణ, విద్యార్థులకు హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు, రహదారులు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం గిరిజనుల భవిష్యత్తును బలోపేతం చేసే కీలక నిర్ణయమని వరప్రసాద్ అభిప్రాయపడ్డారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త

### 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి అనుమతినిస్తూ ఉత్తర్వులు

విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి అనుమతినిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారికంగా ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపు ప్రక్రియ వేగవంతం కానుంది. జనవరి 5వ తేదీన గ్రామ పంచాయతీలు చేసిన తీర్మానాల ఆధారంగా ఈ నిధులను వినియోగించుకోవాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇప్పటికే పూర్తి చేసిన పనులకు సంబంధించిన వివరాలను మెజర్‌మెంట్ పుస్తకాలలో నమోదు చేసి ఉంటే, ఆ బిల్లులను చెల్లించవచ్చని తెలిపింది. గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉండటంతో సర్పంచ్‌లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, 15వ ఆర్థిక సంఘం నిధులను వాడుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం వారికి ఊరట కలిగించే అంశం. ఈ నిర్ణయంతో పంచాయతీల్లో నిలిచిపోయిన చెల్లింపులకు మార్గం సుగమం అయినట్లయింది.

# పిఏసిఎస్ ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయండి

### - సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు

విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రాథమిక పరపతి సంఘాల (పిఏసిఎస్) ఉద్యోగులకు 2019, 2024 వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఆయన శుక్రవారం ఎపి సిఎంకు లేఖ రాశారు. పిఏసిఎస్ ఉద్యోగులకు వేతన సవరణ అమలు చేయడం లేదని అన్నారు. వేతన సవరణ చేయాలని, గ్రాట్యూటీ చెల్లించాలని, 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలన్న వారి డిమాండ్లు న్యాయమైనవని పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంగా వారికి వేతనాలను పెంచకపోవడం సరికాదని అన్నారు. పిఏసిఎస్ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో రైతాంగానికి సేవలందిస్తున్నారని అన్నారు. వీరి సమస్యలను గత ప్రభుత్వాలు పరిష్కరించకుండా ఏళ్ల తరబడి తాత్సారం చేశాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా సమస్యలు పరిష్కరించకపోవడంతో వీరు ఆందోళన బాట పట్టక తప్పలేదని అన్నారు. దాదాపు 3 నెలలుగా వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల సమ్మె నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సిఎం చొరవ తీసుకుని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చించి వెంటనే వేతన సవరణ జరిగేలా చూడాలని కోరారు. ఇతర సమస్యలు పరిష్కరించేలా సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

### నిందితులను తప్పించేందుకు లంచం...

# కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన సిపి

విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి పోలీసు స్టేషన్‌లో ఓ కేసులో నిందితులుగా పేర్లు చేర్చకుండా ఉండేందుకు డబ్బులు డిమాండ్ చేసిన వ్యవహారంలో కానిస్టేబుల్ సస్పెండ్ అయ్యాడు. ఎస్.ఐ ఉమామహేశ్వరరావుపై శాఖపరమైన విచారణకు పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆదేశించారు. వత్సవాయి పోలీసు స్టేషన్ పరిధిలోని గోపినేనిపాలెంలో ఇటీవల బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి కోర్టు ఆదేశాలతో స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారు. అయితే ఈ కేసులో నిందితుడి సోదరుడు, అతని స్నేహితులను ఎస్ఐ నిత్యం స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు. ఈ కేసు నుంచి బయటపడేందుకు ఎస్ఐకు రూ.50,000 ఇచ్చేందుకు అంగీకరించి, సమాచారాన్ని ఎసిబికి అందించారు. లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునేందుకు అవినీతి నిరోధక శాఖ అధికారులు పకడ్బందీగా పథకం వేశారు. ఈ మేరకు లంచం ఇచ్చేందుకు నిందితుడి తండ్రి ఎస్ఐ వద్దకు వెళ్లాడు. ఇప్పుడే వస్తానని ఎస్ఐ బయటకు వచ్చాడు. ఆ సమయంలో స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బయట ఉన్న తన బ్యాచ్‌కు చెందిన ఎసిబి కానిస్టేబుల్‌ని గుర్తుపట్టాడు. అనుమానంతో వెంటనే ఎస్ఐకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఎస్ఐ ఉమామహేశ్వరరావు స్టేషన్ నుంచి హుటాహుటిన బయటకు వెళ్లిపోయారని తెలిసింది. లంచం డిమాండ్ చేసి ఎసిబి ట్రాప్ నుంచి తప్పించుకున్న ఉదంతంపై సిపి రాజశేఖరబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వ్యవహారంపై లోతుగా విచారణ చేసి, ఎస్ఐ ఉమామహేశ్వరరావు, కానిస్టేబుల్ కొండలరావుపై నివేదిక ఇవ్వాలని గ్రామీణ డిసిపి లక్ష్మీ ‌ ్మనారాయణను సిపి ఆదేశించారు. దీంతో హుటాహుటిన డిసిపి లక్ష్మీ ్మనారాయణ నందిగామ ఎసిపి కార్యాలయానికి వచ్చి విచారణను చేపట్టారు. కేసు వివరాలను పోగుచేసి పరిశీలించారు. ఆ తర్వాత బాధితుల నుంచి వివరాలను సేకరించారు. ప్రాథమికంగా కానిస్టేబుల్ పాత్ర నిర్ధరణ అయింది. అయితే ఎస్ఐకు డబ్బులు ఇస్తే పేర్లు చేర్చరని చెప్పినట్లు తెలిసింది. దీంతో డిసిపి సిఫార్సు మేరకు పోలీసు కమిషనర్ కానిస్టేబుల్ కొండలరావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. ఎస్ఐ పాత్ర గురించి సైతం విచారణ సాగుతోంది. వత్సవాయి పోలీసు స్టేషన్‌లోని సిసి కెమెరాల్లోని దృశ్యాలను సైతం అధికారులు పరిశీలిస్తున్నారు.

# 'బాలాజీ రిజర్వాయర్'కు మోక్షమెప్పుడు?

### - టిటిడి బోర్డు నిర్ణయంపైనే అందరి ఆశలు



తిరుపతిలో బాలాజీ రిజర్వాయర్‌కు కేటాయించిన స్థలం

తిరుమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమలకు తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 'బాలాజీ రిజర్వాయర్' నిర్మాణం అవసరమనే ప్రతిపాదనలు రానున్న టిటిడి వార్షిక బడ్జెట్‌లో రూపుదాల్చుతుందా అనే ప్రశ్నలు అటు టిటిడి వర్గాల్లో ఇటు తిరుమల స్థానికుల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి. పది, పదిహేనేళ్ళక్రిందట తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో తిరుమలలో తాగునీటికి సమస్య ఎదురైంది. జలాశయాల్లో నీరు దాదాపు అడుగంటింది. ఆ సమయంలో కల్యాణిడ్యామ్ ద్వారా తిరుమలకు నీటిని పంపింగ్ చేసుకుని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధులు మంజూరుచేసింది. అప్పుడే తిరుమల పుణ్యక్షేత్రంకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారంపై 2014వ సంవత్సరంలోనే అధికారులు ఆలోచన చేశారు. అందుకు తగ్గట్లు అప్పటి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ఆ దిశగా సానుకూలంగా స్పందించి, అప్పటి టిటిడి బోర్డు కూడా బాలాజీ రిజర్వాయర్ నిర్మాణం అవసరమని తీర్మానించింది. ఇందుకు అవసరమైన నిధులు విడుదల చేసి పనులు కూడా 2018లోనే 350కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు సిద్దం చేశారు. ఈ పనులు అప్పట్లోనే మొదలు పెట్టింది. కొన్నినెలలు వేగంగా సాగింది. ఆ తరువాత 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, వైసిపి ప్రభుత్వం ఏర్పాటుతో గ్రహణం పట్టింది. చివరకు 2023లో అప్పటి టిటిడి బోర్డు కూడా మళ్ళీ నీటిసమస్య పరిష్కారానికి బాలాజీ రిజర్వాయర్ పనులు పున:ప్రారంభించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. కానీ కేవలం క్షేత్రస్థాయిలో రిజర్వాయర్‌ను సందర్శించి మిన్నకుండిపోయారు. అయినా ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయాయి. తిరిగి 2024లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత రెండేళ్ళుగా తిరుమలకు శాశ్వతనీటి సమస్య పరిష్కారం దిశగా ఆలోచన మాత్రం చేయలేదు. సిఎం చంద్రబాబు అటు చిత్తూరు, ఇటు తిరుపతి జిల్లావాసులకు తాగు, సాగునీటిని తీసుకురావడానికి అపర భగీరథుడులా కృషి చేస్తున్నారు. మరీ తిరుమల పుణ్యక్షేత్రానికి శాశ్వతనీటి సమస్య పరిష్కార దిశగా ఆలోచన చేయాలని తిరుమల వాసులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మళ్ళీ ఇప్పుడు టిటిడి బోర్డు బిఆర్ నాయుడు ఆధ్వర్యంలో కొనసాగుతోంది. తిరుమలలో సౌకర్యాల మెరుగుపరచడం, ప్రధాన అవసరాలపై అధికారులతో కలసి ముందుకు కదులుతున్నారు. రానున్న 2026-27 టిటిడి వార్షిక బడ్జెట్‌లో బాలాజీ రిజర్వాయర్‌కు మోక్షం కలిగించేందుకు ప్రాధాన్యత చూపాలనేది టిటిడి వర్గాల్లో కూడా అభిప్రాయం. తిరుమలలో తాగునీటి అవసరాలకు ఐదు ప్రధాన జలాశయాలు ఉన్నాయి. 1287.51లక్షల గ్యాలన్లు నీటినిల్వ సామర్థ్యం ఉంది. రోజుకు 45నుండి 50 లక్షల గాల్యన్ల వరకు నీటివాడకం ఉంది. ఇప్పటి పరిస్థితుల్లో ఐదు జలాశయాల్లో ఉన్న నీరు ఆరునెలల వరకు సరిపడేలా నిల్వ ఉంది. రానున్న రెండు నెలల్లో సకాలంలో వర్షాలు కురవకపోతే మళ్ళీ నీటిసమస్య ఎదురయ్యే పరిస్థితి ఉందనేది కూడా టిటిడిలో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టిటిడి బోర్డు తిరుమలకు శాశ్వతనీటి సమస్య పరిష్కారంపై దృష్టి సారించాల్సి ఉంది. గతంలో 2015లోనూ తిరుమలలో నీటిఎద్దడి ఎదుర్కొన్నారు. 2018లో కూడా నీటి సమస్య ఎదురైనపుడు బాలాజీ రిజర్వాయర్ నిర్మాణంపై అప్పటి టిటిడి బోర్డు ఆలోచనలకే పరిమితమైంది. భవిష్యత్తులో తిరుమలకొండపై నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు. 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలనేది టిటిడి అధికారుల ఆలోచన.

### శాశ్వత నీటి సమస్య పరిష్కారానికే...

శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తుల తాగునీటి అవసరాలకు వర్షాభావ పరిస్థితుల్లోనూ నీటిసమస్య తలెత్తకుండా శాశ్వత సమస్య పరిష్కారానికి అటు రాష్ట్రప్రభుత్వ నీటిపారుదలశాఖ, ఇటు టిటిడి అధికారులు ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తిరుపతికి సమీపంలోని రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం వద్ద బాలాజీ రిజర్వాయర్‌ను చేపట్టాలని ఆలోచన చేశారు. ఆ ఆలోచనతో ఈ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు శేషాచలం అటవీప్రాంతంలో రిజర్వు ఫారెస్టు అనుమతులు అవసరమయ్యాయి. ఈ అనుమతుల కోసం చాలాకాలం కేంద్ర ప్రభుత్వం నుంచి వేచిచూడాల్సి వచ్చింది. 2014లో తెలుగుదేశం ప్రభుత్వంలోని పాలకమండలి బాలాజీరిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు తీసుకుని మొదలుపెట్టింది. అయితే పూర్తిస్థాయిలో పనులకు శ్రీకారం పడలేదు. కరకంబాడి వద్ద ఈ రిజర్వాయర్‌ను 3.082 టిఎంసిల నీటి సామర్థ్యంతో నిర్మిస్తే 1టిఎంసి తిరుమల తాగునీటి అవసరాలకు మరో 2టిఎంసిల నీటిని మల్లెమడుగు ప్రాజెక్టుకు పంపి అటు తాగునీరు ఇటు 55వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే అవకాశం ఉంటుందనేది అధికారుల ప్రతిపాదనలు.

నీటిఎద్దడి తీవ్రరూపం దాల్చినా ఈ రిజర్వాయర్ నుండిమల్లి మడుగు మీదుగా కల్యాణిడ్యామ్‌కు తరలించి 35 కిలోమీటర్లు మేర క్యాచ్‌మెంట్ ఉంటుందని, తిరుమలకు లక్షమందికిపైగా భక్తులు చేరినా, 1టిఎంసి నీరు నిల్వ ఉంటుందని, అవసరమైన సమయంలో పంపింగ్ చేసుకునేందుకు వీలుగా ఉంటుందని భావించారు. టిటిడి బోర్డు రానున్న బడ్జెట్ సమావేశంలో తీసుకునే నిర్ణయంపైనే కీలకంగా ఆధారపడి ఉంది.

# పీలేరులో చిన్నారిపై లైంగిక దాడి



పీలేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: పీలేరు మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకున్న ఐదేళ్ల చిన్నారిపై లైంగికదాడి అత్యాచారయత్నం కలకలం సృష్టించింది. అంతకుముందు రెండు రోజుల కిందట మదనపల్లిలో చోటుచేసుకున్న ఏడేళ్ల చిన్నారి అత్యాచారం హత్య కేసు మరవకముందే పీలేరులో ఈ సంఘటన చూసుకో చోటు చేసుకోవడం తీవ్ర చర్చినియాసం అయింది. పీలేరు మండలం మదనపల్లె మార్గంలోని ఓ కాలనీలో మేస్త్రీ పనులు చేసుకుంటున్న వారి కుమార్తె(5)ఇంటి పరిసరాలు ఆడుకుంటుండగా మేస్త్రి వెంట కూలీ పనులకు వచ్చిన పదహారేళ్ల మైనర్ బాలుడు మాయమాటలు చెప్పి ఈ బాలికను నిర్మాణంలో ఉన్న ఒక ఇంటిలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఈ బాలికపై ఉచితంగా ప్రవర్తిస్తూ ఉండడాన్ని స్థానికులు గుర్తించారు ఈ విషయాన్ని బాలిక తల్లికి చెప్పడంతో ఆమె వచ్చి గట్టిగా కేకలు వేసింది. స్థానికులు మైనర్ బాలుడిని పట్టుకుని చితకబాదారు. అటు నుంచి తప్పించుకుని పరారయ్యాడు. సమాచారం అందుకున్న పీలేరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. ఇదే విషయమై శుక్రవారం సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి బాలికను విచారించి వివరాలు నమోదు చేశారు. ఈ మేరకు నిందితుడిపై ఫోక్సో, అత్యాచారయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడిని పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టామని సిఐ వివరించారు.

# పెట్టుబడుల పేరుతో భారీ మోసం

### ● పోలీసులు దర్యాప్తులో బయటపడ్డ బెట్టింగుల కోణం ● ఇద్దరు అరెస్ట్ ● రూ. కోటిన్నరకు పైగా నగదు సీజ్



నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ఇన్వెస్ట్మెంట్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నఇద్దరు ముద్దాయిలను బాలాజీ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో ఆ ఇద్దరు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనలో భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకోవడం విశేషం. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు, స్థానిక ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఓ బాధితుడు ఈనెల 19వ తేదీ తనకు బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన వేణు అను అతను పరిచయం అయి ఇన్వెస్ట్మెంట్ పేరుతో అధిక లాభాలు పొందవచ్చని మాయమాటలు చెప్పి, సుమారు రూ.53 లక్షలు ఇన్వెస్ట్ చేయించాడు. ఎన్ని సార్లు అడుగుతున్నా నగదు ఇవ్వకుండా, మభ్యపెడుతూ ముద్దాయి పలువిధాలుగా బెదిరిస్తున్నట్లు, మోసపోయానని గ్రహించి బాలాజీ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు బాలాజీ నగర్ పోలీస్ వారు కేసు నమోదు చేసారు.

**కేసు ఛేదన:** జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య సూచనల మేరకు, టౌన్ ఏఎస్పీ దీక్ష పర్యవేక్షణలో, బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు తన సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, ముద్దాయి కోసం బుచ్చిరెడ్డిపాలెంకు వెళ్లి పరిశీలించగా, అక్కడ ముద్దాయిలు కూసెట్టి వేణు, బిట్ర వెంకటరమణ వెంకటరమణలు, తమ బంధువులతో కలిసి ఆర్ 777యుఎస్ అనే లింక్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ ఆడిస్తున్నట్లు గుర్తించారు. ముద్దాయిలను విచారించగా, వేణు మరికొందరు ఆర్గనైజర్‌లుగా ఉంటూ, వెంకటరమణ నగదును తీసుకొని వచ్చి ఆర్గనైజర్‌లకు ఇస్తున్నట్లు వెల్లడైంది. అంతే కాకుండా ఎవరైనా బెట్టింగ్ ఆడే వారు వారి వద్దకు వచ్చి గొడవ చేస్తే వారిని కత్తులతో భయపెట్టి, బెదిరిస్తున్నట్లు వెల్లడైంది. ముద్దాయిల వద్ద నుండి రూ. 34,65,800 నగదు, ఒక ల్యాప్టాప్, టీవీ, రెండు కత్తులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 1,64,74,600 నగదును ఫ్రీజ్ చేయించారు. ఈ కేసులో మిగిలిన ఆర్గనైజర్ లను కూడా త్వరలో అరెస్ట్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అధిక లాభాలు వస్తాయని చెప్పి ఇన్వెస్ట్మెంట్ పేరుతో మోసం చేసే వారి మాటలకు ప్రజలు లోనుకావద్దని ఎస్పీ హితవు పలికారు. క్రికెట్ బెట్టింగ్ ఆడినా, నిర్వహించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇన్వెస్ట్మెంట్, బెట్టింగ్, జూద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ముద్దాయిలను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపరచిన బాలాజీ నగర్ సీఐ కె. సాంబశివ రావుని, యస్.ఐ పి. విజయ్ శ్రీనివాస్, హెచ్‌సిలు కేవీ సుధాకర్, సిహెచ్ రమేష్, జయరామయ్య, శివకుమార్, కానిస్టేబుళ్లు శ్రీహరి, పార్థసారది, సాయి కిషోర్, లాజర్ లను ఉన్నత అధికారులు అభినందించారు.

# శాస్త్రోక్తంగా శ్రీకాళహస్తీశ్వరుని వసంతోత్సవం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో వసంతోత్సవ కార్యక్రమాల్లో అభిషేకిస్తున్న అర్చకులు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాల యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆలయంలో ధ్వజావరోహణ కార్యక్రమాలు సాయంత్రం ప్రారంభించారు. ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా యాగశాలలో ఏర్పాటు చేసిన కలశాలకు ఆలయ అభిషేక ప్రధాన గురుకుల్ డాక్టర్ స్వామినాథన్ ప్రత్యేక పూజలు జరిపారు. తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. అక్కడ ఏర్పాటు చేసిన హోమాలు, కలశాలల్లోని నీటితో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు అభిషేకాలు జరిపారు. తరువాత స్వామి అమ ్మవార్లను కేడియం వాహనంలో ఊరేగింపుకు అలంకార మండపంలో రాజేష్ గురుకుల్, సూరి గురుకుల్‌లు చక్కగా ముస్తాబు చేసారు. అక్కడ నుంచి ఆలయ సంప్రదాయం ప్రకారం పాతాళ వినాయక ఆలయం నుంచి శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి స్వామి అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ స్వామివారిని బోయిలు, ఆలయాధికారులు ఆర్చకులు మేళతాళాలు మంగళవాయి ద్యాలతో ఊరేగింపు తీసుకొచ్చారు. జలవినాయక ఆలయం ఎదురుగా ఉన్న వసంత మండపంలో స్వామి అమ్మవార్లను ప్రతిష్టించారు. వసంతోత్సవాన్ని సాగించారు. స్వామి అమ్మ వార్లకు సూర్యపుష్కరిణి నుంచి నీటిని తెచ్చి అభిషేకించారు. తరువాత షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, పర్యవేక్షకుడు నాగభూషణం యాదవ్, దఫేదార్ రాజాలు సాగించారు.

**ధ్వజావరోహణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ఆలయంలో ఈ నెల 11 ధ ్వజారోహణకు సంబంధించి ధ్వజస్థంభంపై అధిరోహించిన భక్తులు సమర్పించిన చీరలను మళ్ళీ భక్తులకు చేర్పించుటకు ధ్వజావరోహణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకులు సారధ్యంలో నిర్వహించారు. వేదపండితులు వేద మంత్రాలను చదువుతుండగా ఆలయ సంప్రదాయం మేరకు ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు అభిషేకం నైవేద్యం సమర్పించి ధ్వజావరోహణ కార్యక్రమాలను జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి ప్రారంభించగా, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, వెంకటస్వామి, నాగభూషణం యాదవ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, బోర్డు సభ్యులు వాకచర్ల గురప్పశెట్టి దంపతులు, మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది ఉత్సవాలు శనివారం రాత్రి పల్లకి సేవతో ముగుస్తాయి.

# గంజాయితో ఏడుగురు అరెస్ట్

బొబ్బిలి (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: బొబ్బిలి మండలంలోని పలు గ్రామాల్లో గంజాయి అమ్ముతున్న పలువురు నిందితులపై ఉక్కు పాదం మోపుతున్నామని డీఎస్పీ భవ్య రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొబ్బిలి డీఎస్పీ భవ్య రెడ్డి మాట్లాడుతూ గురువారం మండలంలో కోమటిపల్లి గ్రామంలో ఏడుగురు గంజాయి నిందితులను అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు. నాలుగు కేజీల ఏడు గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నా మన్నారు సీతానగరం చెందిన వీరికి గంజాయి సరఫరా చేస్తున్నట్టు తెలిసిందన్నారు. కోమటిపల్లి గ్రామంలో ఉన్న భాస్కర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలకు సరఫరా చేస్తున్నట్లు తెలియజేశారన్నారు. బిఎస్సి చట్టం ప్రకారంగా వీరిని అరెస్ట్ చేసి కేసును నమోదు చేసినట్లు డీఎస్పీ తెలియజేశారు. పాపారాయి కాలేజీల్లో కోటిపల్లి గ్రామానికి చెందిన ఒక తెలుగుదేశం నాయకులు కుమారులు టీజింగ్ పాల్పడుతూ పట్టుపడ్డారని తనదైన శైలిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. వీరిపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ నారాయణరావు, ఎస్సై రమేష్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

### సోలార్ వినియోగదారులకు

# చక్కని అవకాశం

నెల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త-వైద్యం: ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని సోలార్ విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబరు 1912 ను సంప్రదించవచ్చని ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ శివవంకర్ లోతేటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు కాల్ సెంటర్‌కి కాల్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాల్ సెంటర్లో సోలార్ సంబంధిత ఫిర్యాదులను కూడా నమోదు చేసే సౌకర్యాన్ని నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వినియోగదారులు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్(ఐవీఆర్ఎస్) ద్వారా ఫోన్ / మొబైల్ స్కీన్‌పై 5 అంకెలను నొక్కి సోలార్ విద్యుత్ ఫిర్యాదులను నమోదు చేయవన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా నిర్దిష్ట సమయంలోగా సంబంధిత సోలార్ పరికరాల విక్రేత సమస్యను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమస్యను పరిష్కరించిన వెంటనే వినియోగదారునికి ఫీడ్ బ్యాక్ కాల్ చేయబడుతుందని, ఫీడ్ బ్యాక్‌కు అనుగుణంగా ఫిర్యాదును మూసివేయడం/ తెరవబడడం జరుగుతుందన్నారు.

# ఉత్సవర్లకు ముత్యాల కవచాలు వితరణ



ఆలయ ఇఓ బాపిరెడ్డికి ముత్యాల కవచాలను అందించిన హైదరాబాదు వాసులు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ దేవి, వాయులింగేశ్వరుడు, పరివార దేవతలకు హైదరాబాదుకు చెందిన దాతలు ముత్యాల కవచాలను బహూకరించారు. శుక్రవారం హైదరాబాదుకు చెందిన అలంకార ట్రస్టు, శ్రీరంగ ఎంటర్‌ప్రైజెస్ సారధ్యంలో ట్రస్టు ఫౌండర్స్ రాఖీరాజేష్ గంగ పుత్ర, ప్రియాంక సుధీర్ చౌహాన్, రాధాకృష్ణన్ నంబగాళీ గాయత్రి సతీష్ అమ్లే, రేఖా తులసీ దాస్ చౌహాన్‌లు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయంలో అభిషేక గురుకుల్ సురేష్‌తో తాము స్వామి అమ్మవార్లు, పరివార దేవతలకు వితరణ చేయాలని కోరారు. వారు దాతలను ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి వద్దకు తీసుకురాగా వారు ఉత్సవర్లకు ప్రత్యేక అలంకరణగా ఉండే ముక్తాంగి (ముత్యాల కవచం)ను బహూకరించారు. వాటి అలంకారంతో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ప్రత్యేక కళ ఉంటుందని వివరించారు. వారికి ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం, వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. దాతలతో పాటు ఆలయ అలంకార గురుకుల్స్ రాజేష్ సూరి, ఎఇఓ హేమామాలిని పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల కట్టడికి అస్త్రం 'ఎరైవ్ ఎలైవ్'




(ఫైల్ ఫొటో)

విజయవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి: రోడ్డు ప్రమాదాల కట్టడికి విజయవాడ పోలీసు కమీషనరేట్ కొత్త అస్త్రం ఉపయోగించనున్నది. ఇందులో భాగంగా "ఎరైవ్ ఎలైవ్" కార్యక్రమాన్ని చేపట్టింది. మార్చి 1వ తేదీ నుంచి దీన్ని అమలు పరిచేందుకు ట్రాఫిక్ పోలీసు విభాగం ఏర్పాటు చేసారు. పోలీసు అధికారులు మద్యాన్ని తాగిన వాహనదారులపై కేసులను నమోదు చేసేవారు. అక్కడితో ఆగకుండా కౌన్సెలింగ్, జరిమానాలను సైతం విధించేవారు. దీంతో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి ప్రతికూలత భావన ఉండేది. అందుకే ఈ విధమైన తప్పుడు భావనను పోగొట్టేందుకు నగర పోలీసులు విప్లవాత్మకమైన ప్రయోగానికి రంగాన్ని సిద్ధం చేస్తున్నారు. ప్రమాదాలను అరికట్టడమే ప్రధాన లక్ష ్యంగా ఇటీవల 'ఎరైవ్ ఎలైవ్' అనే కార్యక్రమాన్ని పోలీసులు వినూత్నంగా చేపట్టారు. దీన్ని అనుసరించి ప్రతిరోజు విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై ఇబ్రహీంపట్నం, జి.కొండూరు పోలీసు స్టేషన్ల పరిధిలోని ఉన్న దాదాపు 10 నుంచి 15 ప్రాంతాల్లో తనిఖీలు, అదేవిధంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. దీని ప్రకారం అతి వేగంతో వాహనాలను నడపడం, మద్యం మత్తు కారణంతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు ఓ ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ క్రమంలోనే మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు వాహనాలను నడిపినట్లయితే వారి ఉద్యోగాలకు స్వస్తి తప్పదనే సంకేతాలను స్పష్టంగా పంపనున్నారు. అందులో భాగంగానే విజయవాడ నగర సిపి రాజశేఖరబాబు, ట్రాఫిక్ డిసిపి షరీనా బేగం ఆదేశాలతో మార్చి 1వ తేదీ నుంచి దీనిని అమలు చేసేందుకు అధికార పోలీసు యంత్రాంగం విస్తృతంగానే ఏర్పాట్లు చేస్తోంది. అయితే తనిఖీల్లో చిక్కిన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమాచారాన్ని అదే విధంగా వారు విధులు నిర్వహిస్తున్న సంస్థల నుంచి చిరునామాలను క్రోడీకరించినట్లు ట్రాఫిక్ విభాగ అధికారులు వివరిస్తున్నారు. ఎక్కువ శాతం మందిలో తాము ఎంత మద్యాన్ని తాగినా సరే వాహనాన్ని సమర్థంగా నడుపుతామనే ధీమా అనేది ఉంటుందని సిఐ చంద్రశేఖర్ అన్నారు. అయితే ఆ మత్తు ప్రభావం మాత్రం మెదడుపై తీవ్రంగా ఉంటుందన్న అవగాహన మాత్రం ఉండదని ఆయన తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చిక్కితే వారి వివరాలు ఆయా సంస్థల అధిపతులకు చేర్చాలని పోలీసు ఉన్నత అధికారులు యోచిస్తున్నారని వివరించారు. దీన్ని అమలు చేసినట్లయితే మాత్రం తమ ఉద్యోగం, పరువు ప్రతిష్ఠలు పోతాయనే భయంతోనైనా మద్యం తాగి వాహనాన్ని నడపకుండా ఉంటారని ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ తెలిపారు.

ong-7_ong-7.qxd 2/21/2026 1:20 AM Page 1



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త





# పరువు నష్టం దావా కేసులో విచారణకు హాజరైన గణబాబు, చింతకాయల విజయ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

విశాఖపట్నంలో సాక్షి పత్రికపై నారా లోకేష్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో భాగంగా శుక్రవారం జిల్లా కోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణకు సాక్షులుగా ఉన్న విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ హాజరయ్యారు.




## త్వరలో స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన..

*- సభా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు.!*

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు, అమలాపురం గ్రామాల పరిధిలో ఆర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కు సంబంధించి కొద్ది రోజుల్లో భూమి పూజ జరగనున్నది.! అందుకు సంబంధించిన ఆ ప్రాంతాన్ని శుక్రవారం అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ ,డిఎస్పి శ్రీనివాసరావు కలసి సభ ఏర్పాట్లు విషయమై పరిశీలించారు. ఈ స్టీల్ ప్లాంట్ భూమి పూజకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ల సారథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ల నాయకత్వంలో కొద్దిరోజుల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ల చేతుల మీదుగా భూమి పూజ జరగనున్నట్లు తెలిసింది.! ప్రధాని తోపాటు ముఖ్యమంత్రి ,కేంద్ర మంత్రులు వచ్చే అవకాశాలు ఉండటంతో ముందుగా సభ స్థలాన్ని పరిశీలించడంతోపాటు పార్కింగ్ ఏరియా శంకుస్థాపన జరిగే ప్రదేశాన్ని సంబంధిత స్టీల్ ప్లాంట్ నిర్వహణ అధికారులతో కలిసి అడిషనల్ ఎస్పీ పరిశీలించారు. అందుకు సంబంధించి అన్ని అనుకూలంగా ఉన్నాయా లేదా అనేది చూశారు. వారితోపాటు తాసిల్దార్ ధారావత్ శ్రీను ,సిఐలు మురళి ,రామకృష్ణ, ఎస్సైలు సన్నిబాబు ,సాహిబా అంజుమ్ లు ఉన్నారు.

## పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి: సీపీ

**గాజువాక,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**




నగరంలో ఇటీవల జరుగుతున్న లైంగిక దాడుల ఘటనలు అత్యంత బాధాకరమని విశాఖ పోలీస్ కమిషనర్ (సీపీ) శంకబ్రత బాగ్చీ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గాజువాకలో ఒక ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయన, ప్రస్తుత పరిస్థితులపై మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు మరింత శ్రద్ధ వహించాలని సీపీ సూచించారు. ముఖ్యంగా చిన్నారులకు చిన్నతనం నుంచే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ (మంచి స్పర్శ చెడు స్పర్శ)పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందన్నారు. అపరిచితులతో ఎలా ఉండాలి, ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే ఎవరికి చెప్పాలనే విషయాలను పిల్లలకు వివరించాలని కోరారు. పోలీస్ యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏయూ శతాబ్ది ఉత్సవానికి సుందర్ పిచ్చయ్‌ను ఆహ్వానిద్దాం

*- ప్రభుత్వానికి ప్రతిపాదించిన గంటా*

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



ఏప్రిల్ 26న జరగనున్న ఆంధ్రా యూనివర్సిటీ సెంటినరీ సెలబ్రేషన్స్ కు గూగుల్ సీఈఓ సుందర్ పిచ్చయ్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతూ వైజాగ్ అంటే గూగుల్.. గూగుల్ అంటే వైజాగ్.. అనేలా ప్రపంచ పటంలో గుర్తింపు వచ్చిందన్నారు. వందేళ్ల చారిత్రక ఘట్టానికి సుందర్ పిచ్చయ్ హాజరు మరింత వన్నె తెస్తుందని చెప్పారు. ఏఐకు సంబంధించి పరస్పర సహకారం కోసం ఆంధ్రా యూనివర్సిటీ, గూగుల్ మధ్య ఎంఓయు జరిగితే విద్యారంగానికి ఎంతో మేలు జరుగు తుందని అభిప్రాయపడ్డారు. సుందర్ పిచ్చయ్ రెండు, మూడు సందర్భాల్లో వైజాగ్ గురించి ఆప్యాయంగా మాట్లా డడం జరిగిందని.. భవిష్యత్ లో వైజాగ్ ఏఐ హబ్ కానుం దని గురువారం ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో ఉద్ఘాటించారని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో అనేక రంగాల్లో ప్రముఖులుగా స్థిరపడ్డారన్నారు. గతంలో తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గ్రంధి మల్లికార్జునరావు (జీఎంఆర్) చైర్మన్ గా, ప్రస్తుత ఒడిషా గవర్నర్ కంభంపాటి హరిబాబు కార్యదర్శిగా ఎ.ఎ.ఎ. పేరుతో ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఏర్పాటు చేసి.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుల్ని భాగస్వామ్యం చేశామని వివరించారు. అసోసియేషన్ కార్యక్రమాలకు రతన్ టాటా, ఇన్ఫోసిస్ సుధామూర్తి హాజరయ్యారన్నారు. వందేళ్ల పండుగ గుర్తుండేలా ఆంధ్రా యూనివర్సిటీకి వంద కోట్ల నిధులు కేటాయించి ఐకానిక్ భవనాన్ని నిర్మించడం లేదా రీసెర్చ్ కోసం ఆ నిధులను కేటాయిం చాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లతో మాట్లాడి ఆంధ్రా యూనివర్సిటీ సెంటినరీ సెలబ్రేషన్స్ ను మరపురాని జ్ఞాపకంలా నిర్వహించాలని అన్నారు.

## పుణ్యక్షేత్రానికి వెళ్లి వస్తూ...కారు బోల్తా, ఒకరు మృతి...

- నలుగురుకి తీవ్రగాయాలు.. మెరుగైన వైద్యానికి తరలింపు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం, కొండపల్లి గ్రామానికి చెందిన వారి వివాహ కార్యక్ర మానికి కారులో అన్నవరం వెళ్లి శుక్రవారం తిరిగి స్వగ్రామానికి వస్తుండగా జడ్డంగి గ్రామ శివారులో కారు బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న బీర బోయిన. సీతారత్నం కారు అద్దాల నుండి బయటపడి ఆమెపై కారు పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

మిగతా 8..లో

# "గ్రేటర్"లో సర్వేయర్లకే సర్వాధికారాలు!

- టౌన్ సర్వేయర్లకు భలే గిరాకీ..
- ఇక నిండుగా జేబు.సర్వే సర్టిఫికెట్లు, ప్లాన్ ఫైల్స్, వీఎల్టీ ఫైల్స్ అన్నీ నేరుగా వారికే..
- ప్రతి పనికి ఓ రేటు.. చెయ్యి తడిపితేనే ఫైల్స్ కదలి!
- లబోదిబోమంటున్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు



**ప్రభాతవార్త, విశాఖపట్నం**

జీవీఎంసీలో ఏ పని చేయాలన్నా ముడుపులు ఇచ్చుకోవాల్సిందే.. సర్వే విభాగంలో పని అయితే ఇక చెప్పనవసరం లేదు. చెయ్యి తడిపితేనే ఆ ఫైల్స్ ఇకపై మరింత జోరుగా కదులుతాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూ సంబంధిత కలిగిన పనులకు ముడుపుల డిమాండ్ అధికమైందంటూ పలువురు దరఖాస్తుదారులు లబోదిబోమంటున్నారు. వివరాలోకి వెళ్తే.. జీవీఎంసీ పరిధిలో వున్న 10 జోన్లకి టౌన్ సర్వేయర్లు ఉన్నది ఐదుగురే. జోన్ 1 భీమిలి జోన్ సర్వేయర్ సూర్య నారాయణ కు ఈస్ట్ జోన్ 3 కి ప్రస్తుతం గత నాలుగు నెలలుగా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మధురవాడ జోన్ 2కు ప్రభాకర్ పనిచేస్తుండగా, సౌత్ జోన్ 4లో టౌన్ సర్వేర్‌గా పని చేస్తున్న బాలకృష్ణ కు గాజువాక జోన్, అనకాపల్లి జోన్ ఇటీవల ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. గాజువాక జోన్ , అనకాపల్లి జోన్ లో టౌన్ సర్వేయర్ గా విధులు నిర్వహించిన జగదీష్ ను ప్రభుత్వం సర్వీస్ విధులు నుంచి 15 రోజుల క్రితం తొలగించింది. ఈయన గతంలో సింహాచలం దేవస్థానం భూముల అక్రమణదారులకు అడ్డగోలుగా సర్వే రిపోర్ట్ లు ఇచ్చిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఇక మరో సర్వేయర్ బాలకృష్ణ పై కూడా ఏసీబీ ట్రాప్ కేసు నడుస్తుంది. పశ్చిమ, ఉత్తర జోన్లగా విడిపోయిన జోన్ 5కు డిప్యూటీ సర్వేయర్ లీలకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక పెందుర్తి జోన్ 8కు కుమార స్వామి కొనసాగుతున్నారు. భూ క్రయవిక్రయాలకు సర్వే సర్టిఫికెట్ తప్పనిసరి ప్రస్తుతం నగరంలో ఎటువంటి భూ క్రయవిక్రయాలు జరగాలన్న సర్వే సర్టిఫికెట్ తప్పనిసరి కావడంతో దరఖాస్తుదారులు.. ఆ సర్వే సర్టిఫికెట్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అలాగే అనధికార లేఔట్లల్లో అభ్యంతరకర స్థలాల్లో భవన నిర్మాణాలు అనుమతులకు దరఖాస్తు చేసుకుంటే సర్వే రిమార్క్స్ తప్పనిసరి. దీంతో సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు ఆయా జోన్ల టౌన్ సర్వేయర్లకు వీటి రిమార్క్స్ కోసం ఫైల్స్ పంపుతున్నారు. వీఎల్టీ వెయ్యాలన్నా.. సర్వే రిమార్క్స్ తప్పనిసరి ఇక వీఎల్టీ (ఖాళీ స్థలాల పన్ను) వేయాలంటే రెవెన్యూ అధికారులు కూడా సర్వేయర్ రిమార్క్స్ వచ్చాకే ఖాళీ స్థలంకు పన్ను వేస్తున్నారు.గత కొంతకాలంగా సర్వేయర్లు పంపిన దరఖాస్తులను ఎస్టేట్ అధికారి ధ్రువీకరణ చేసి సర్టిఫికెట్లు మంజూరు చేసేవారు. తాజాగా ఖిగ్రేటర్ఖి కమిషనర్ ఓ మెమో జారీ చేసారు. ఇకపై జోన్లలో వున్న సర్వేయర్లు నేరుగానే ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిందేనని ఆ మెమోలో పేర్కొన్నారు. దీంతో ఎస్టేట్ అధికారి.. అధికారాల్లో కోత విధించడంతో సర్వేయర్లు రెచ్చిపోతారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భలే గిరాకీ..ప్రతి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు కూడా సర్వేయర్ల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కావడంతో.. సర్వేయర్లకు డిమాండ్ పెరిగింది. సాయంత్రమైతే జోనల్ కార్యాలయాల్లో సర్వే సర్టిఫికెట్ల కోసం అనేకమంది నిరీక్షిస్తూ... వారి అనుచరులకు ముడుపులు చెల్లించుకోవలసి వస్తుందని అనేకమంది దరఖాస్తుదారులు వాపోతున్నారు. ఇప్పటివరకు కూడా ఎటువంటి సర్వే సంబంధిత ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలన్నా.. ఎస్టేట్ అధికారి ద్వారా వచ్చేవి. ఆయన ఇతర శాఖ నుంచి డిప్యూటేషన్ పై రావడంతో కాస్త పారదర్శకంగా జరుగుతున్నదనే వాదన వుంది. అయితే.. ప్రస్తుతం మళ్లీ సర్వేయర్లకే సర్వాధికారాలు కట్టబెట్టేలా నూతన మెమో జారీపై సర్వత్రా చర్చనీయాంశంగా మారినట్లు తెలిసింది.నియంత్రణ కష్టతరమే..జీవీఎంసీలో జోన్లు విస్తరణ జరగడంతో(10 జోన్లగా పెరగడం) అందర్నీ నియంత్రించడం మరింత కష్టతరంగా మారుతుందని వాదన వినిపిస్తోంది. ప్రస్తుతం ఎస్టేట్ అధికారి ఉత్సవ విగ్రహంగా మారడంతో.. సర్వే విభాగంలో పారదర్శకత లోపిస్తుందని అనేకమంది అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంతో ముడిపడి వున్న ఎస్టేట్ విభాగంలో సర్వేయర్ల పాత్ర కీలకం కావడంతో క్షేత్రస్థాయిలో వున్న భూ సంబంధత అంశాలు పరిష్కారంలో, యాజమాన్య హక్కు నిర్ధారిం చడంలో భారీగానే ముడుపులు తీసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.

# అసలే కాలుష్యం.. పచ్చని వృక్షాలను తొలగించేస్తున్నారు..!

*- కాలుష్యాన్ని వెదజల్లే సంస్థలకు గ్రేటర్ పూర్తి సహకారం..*

**(ప్రభాతవార్త, విశాఖపట్నం)**



మహా విశాఖ నగరం ఆవిర్భావం.. పాత నగరంతోనే.. అటువంటి పాత నగరం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గాలిలో ఎగిరే దుమ్ము.. ధూళితో స్థానికుల ఇబ్బందులు వర్ణాతీతం. ఈ కాలుష్యం గతంతో పోలిస్తే.. కాస్త(20 శాతం మేర) తగ్గినప్పటికీ.. ఇబ్బందులు మాత్రం యధావిధమే. ప్రస్తుతం ఆ దుమ్ము.. ధూళిని పీల్చే పచ్చని చెట్లను తొలగించేస్తున్నారు. విద్యుత్ వైర్లు కింద ఉన్న వృక్షాలు కొమ్మలను తొలగించడం పక్కన పెడితే.. ఈ విధమైన సంబంధం లేకుండానే.. పచ్చని వృక్షాలను తొలగించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. విశాఖ పోర్టులో వ్యాపార కార్యక్రమాలు చేపడుతున్న కంపెనీల సిఫార్సు మేరకే.. ఇటువంటి పచ్చని వృక్షాలను జీవీఎంసీ ఉద్యాన శాఖ తొలగిస్తుందని ఆరోపణ వినిపిస్తున్నాయి. శుక్రవారం సౌత్ జోన్ పరిధి 39వ వార్డు, లక్ష్మీ టాకీస్ పార్క్ లో పచ్చని వృక్షాలను తొలగించేశారు. అసలే కాలుష్య కోరల్లో చిక్కుకున్న ప్రాంతాలు. ఇప్పుడు ఆ పచ్చదనం కూడా లేకుండా చేసేస్తున్నారు. వృక్షాల తొలగింపు ప్రక్రియను జీవీఎంసీ ఉద్యానవన శాఖ పూనుకోవడం విశేషం.



# " తోట "వారి ఇంటి వద్ద జాతీయ, రాష్ట్ర నేతల సందడి..

**- ఈ కలయికలు చూసి సంతోషంతో నిండిన కళావేదిక.!**




**నక్కపల్లి, ప్రభాతవార్త**

జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ రాష్ట్ర జనసేన నాయకులు, మాజీ డిసిసి అధ్యక్షులు తోట నగేష్ కుమారుడు వివాహంతో తోట వారి ఇంట కేంద్ర, రాష్ట్ర నేతలు ఒకచోట కలవడంతో ఆ దృశ్యాలను చూసిన కళావేదిక చుట్టూ సందడి వాతావరణం కనిపించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఒకానొక పరిస్థితిలో తోట నగేష్ ఒక స్థానాన్ని సంపాదించిన వ్యక్తి.. నగేష్ అన్ని రాజకీయ పక్షాలతో ప్రేమ పూర్వకమైన సంబంధాలు కలిగి ఉండడమే కాకుండా ప్రధానంగా తూర్పుగోదావరి జిల్లాతో కుటుంబ సంబంధాలు కలిగిన రాజకీయ వ్యక్తిగా పేరు ఉంది. అటువంటి తోట నగేష్ తన కుమారుడు వివాహానికి నాయకులు అందర్నీ ఒకచోట చేర్చాలని ఆశ నెరవేరింది.! గురువారం రాత్రి కాకినాడ జిల్లా తునిలో జరిగిన తోట నగేష్ కుమారుడు వివాహానికి మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుడి భుజం కె.వి.పి రామచంద్రరావు ,రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయలపాత్రుడు, మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు, మాజీ కేంద్రమంత్రి పల్లంరాజు, జాతీయ నాయకులు ,మాజీ ఎంపీ వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, మాజీ మంత్రులు తోట నరసింహం, దాడిశెట్టి రాజా, పసుపులేటి బాలరాజు, కొండ్రు మురళీమోహన్, గుడివాడ అమర్నాథ్, అవంతి శ్రీనివాస్, ప్రస్తుత అనకాపల్లి ఎమ్మెల్యే, మాజీమంత్రి కొణతాల రామకృష్ణ ,కరణం ధర్మశ్రీ, లతోపాటు ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్ పాటు వరుపులు సత్య ప్రభ, జ్యోతుల నెహ్రూలతో పాటు పలువురు ఎమ్మెల్యేలు ,మాజీ ఎమ్మెల్యేలు ,కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, పలువురు ప్రముఖులు వేలాదిగా అభిమానులు హాజరవడంతో సందడి వాతావరణం పెద్ద ఎత్తున కనిపించింది.

ong-10_ong-10.qxd 2/21/2026 1:20 AM Page 1



మొదటి పేజీ తరువాయిలు

## పుణ్యక్షేత్రానికి వెళ్లి వస్తూ...కారు బోల్తా, ఒకరు మృతి...





జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు, సిబ్బంది ప్రమాద ప్రాంతానికి చేరుకొని గాయాలైన వారిని అంబులెన్స్ లో జడ్డంగి పి.హెచ్.సికి తరలించారు. కారు పడి చనిపోయిన సీతారత్నం కూడా పి.హెచ్.సి కి తరలించగా అప్పటికే చనిపోయినట్లు డా.నాగార్జున ధ్రువీకరించారు. ఇదే ప్రమాదంలో బీరబోయిన బాబూరావు, సీతారత్నం భర్త వరప్రసాద్, బీరబోయిన దమయంతి, లక్ష్మికు తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన వారిని డాక్టర్ నాగార్జున, స్టాఫ్ నాగలక్ష్మి, కుమారి ప్రాథమిక చికిత్స చేసారు. మెరుగైన వైద్యానికి డాక్టర్ నాగార్జున ఏలేశ్వరం రిఫర్ చేశారు. మృతురాలు భర్త వరప్రసాద్ జడ్డంగి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు వివరాలను ఎస్.ఐ చిన్నబాబు వివరించారు. అన్నవరం నుండి కొండపల్లి వెళుతుండగా దట్టమైన పొగ మంచు వల్ల ప్రమాదం జరిగి తన భార్య సీతారత్నం చనిపోవడం జరిగిందని, కారులో ప్రయాణిస్తున్న మా కుటుంబ సభ్యులకు గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే టిడిపి నేతలు గొల్లపూడి పెద్దిరాజు, గుజ్జల తాతారావు, మాకిరెడ్డి లోవరాజు, పల్లి నానాజీ, కంకిపల్లి వీరబాబు, అంకం రవి, వైయస్సార్ పార్టీ నేతలు కొంగర మురళీకృష్ణ, దాట్ల వెంకటేష్ రాజు, కనిగిరి దుర్గాప్రసాద్, నాగులపల్లి కుశరాజు లు పరామర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. సీతారత్నం మృతదేహాన్ని అడ్డతీగల పోస్ట్ మార్టంకు తరలించగా, ఇరు పార్టీల నేతలు వెళ్లారు. వరప్రసాద్ చికిలింత సచివాలయ విద్యుత్ జూనియర్ లైన్ మెన్ గా పనిచేస్తున్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజవొమ్మంగి విద్యుత్ ఇన్చార్జి ఏఇ కె.అబ్బాయిదొర, కొప్పిశెట్టి దుర్గబాబు, 10 మంది విద్యుత్ ప్రాంచైజీ వర్కర్స్, కొండపల్లి గ్రామంలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. పోస్ట్ మార్టం అనంతరం అడ్డతీగల ఆసుపత్రి నుండి సీతారత్నం మృతదేహాన్ని ఎమ్మెల్యే శిరీషాదేవి ప్రజల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన అంబులెన్సు ( మహా ప్రస్థానం )లో కొండపల్లి గ్రామానికి తరలించారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




**కొయ్యూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

ఈనెల 21 శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జీడివి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు బడుగు రమేష్ బాబు అధ్యక్షతన, మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్న ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వశాఖల అధికారులు విధిగా పాల్గొనాలని ఎంపీడీవో కోరారు. ఈ సర్వసభ్య సమావేశంలో గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటి అమలు తీరు, భవిష్యత్తులో అభివృద్ధికై వివిధ శాఖల వారీగా తీసుకోవలసిన చర్యలు పై చర్చించడం జరుగుతుందన్నారు.

## పలకజీడిలో యు చీడిపాలెం పీహెచ్సీ మెడికల్ క్యాంప్

**కొయ్యూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**



శుక్రవారం మండలంలోని అతి మారుమూల యు. చీడిపాలెం పంచాయతీ పలకజీడి ఆశ్రమ పాఠశాలలో యు.చీడి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. హేమంత్ నేతృత్వంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో విద్యార్థులకు, అలాగే కొంతమంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ మెడికల్ క్యాంపులో సర్పంచ్ దడాల రమేష్, ఎంపీహెచ్ ఇఓ గంగరాజు, హెచ్ వి విజయలక్ష్మి, ఏఎన్ఎం రాజకుమారి, హెల్త్ అసిస్టెంట్ శివ, ల్యాబ్ టెక్నీషియన్ ఆనంద్, ఎంఎన్ఓ సతీష్, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

**పాడేరు,ఫిబ్రవరి20, ప్రభాతవార్త**



గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి సన్నిధిలో పాడేరు శాసనసభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ గౌరవ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ బొడ్డేడ ప్రసాద్, వైయస్సార్ పార్టీ నాయకులు, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు చేతుల మీదగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ కిల్లు చంద్రమోహన్ కుమార్, కొణతాల సతీష్,, లకే రత్నబాయి, పలాసి రమణమ్మ ,జంపారం జంపరంగి సత్తిబాబు, మోద స్వరూప, వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## 22 న పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు తేదీలు ఖరారు సమావేశం

**పాడేరు,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మాన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు నిర్వహణ తేదీలు ఖరారు చేసేందుకు ఈనెల 22 వ తేదీన (ఆదివారం) సాయంత్రం మూడు గంటలకు అమ్మవారి ఆలయంలో పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షత నసమావేశం నిర్వహించనున్నామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు., ఈ సమావేశానికి వివిధ రాజకీయ ప్రముఖులు, ఉద్యోగ సంఘాలు గిరిజన సంఘాలు, వ్యాపార సంఘాలు పాడేరు పట్టణ ప్రజలు హాజరుకావాలని ప్రధాన కార్యదర్శి కోటిబాబు కోరారు.

## జిల్లాల్లో నాలుగు స్వచ్ఛ ఆంధ్ర కు ఆటోలు పంపిణీ

**రంపచోడవరం, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త**



పోలవరం జిల్లాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా 4 ఈ ఆటోలను శుక్రవారం జిల్లా పంచాయితీ అధికారి కె. కోటేశ్వరరావు పంచాయితీ సెక్రటరీలకు రంపచోడవరంలో పంపిణీ చేశారు. రంపచోడవరం, రేఖపల్లి, చింతూరు, రాజవొమ్మంగి గ్రామాల్లో ఇంటింటా చెత్త సేకరణకు ఆటోలను వినియోగించడం జరుగుతాదని కోటేశ్వరరావు అన్నారు. రంపచోడవరం ఎంపిడిఓ వి. ప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఓ గిరిబాబు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు

- అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి
- ఫిబ్రవరి 23 నుంచి 85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు ప్రారంభం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ఫిబ్రవరి, మార్చి నెలల్లో వేర్వేరు తేదీల్లో జరగనున్న ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఆదేశించారు. శుక్రవారం ఉదయం తన ఛాంబర్ లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పరీక్షా పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా, ఫైర్సేఫ్ నెట్ సదుపాయం ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా అదనపు బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. అన్ని కేంద్రాల వద్ద తాగునీటి సదుపాయం కల్పించాలని, పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. ముందుగా ఆయా పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ, ఇతర సంబంధిత అధికారులు పరిశీలించాలని, అన్ని వసతులు ఉన్నాయా లేదో చూసుకోవాలని చెప్పారు.85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు..ఈ నెల 23 నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు 81,001 మంది హాజరవుతున్నారని, 85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు జరగనున్నాయని ఆర్.ఐ.ఓ. మురళీధరన్ సమావేశంలో వివరించారు. ఇంటర్ తొలి ఏడాదిలో 40,165 మంది, ద్వితీయ ఏడాదిలో 40,836 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్ గ్రూపుల వారికి ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా జరిగాయని, సాధారణ గ్రూపుల విద్యార్థులకు ఫిబ్రవరి 01 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్స్ జరిగాయన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు జరగనున్నాయని వెల్లడించారు. ప్రథమ, ద్వితీయ ఇంటర్ వాళ్లకు రోజు తప్పించి రోజు ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జనవరి 21న ఉదయం 10.00 నుంచి 1.00 వరకు జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 23న ఉదయం 10.00 నుంచి 1.00 గంట వరకు ఉంటుందని పేర్కొన్నారు.సమావేశంలో ఆర్.ఐ.వో.తో పాటు, డీఈఈవో, విద్యాశాఖ, వైద్యారోగ్య, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్, రెవెన్యూ, పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని సభలు, ర్యాలీలకు నో

*- విశాఖ ఈస్ట్‌లో సెక్షన్ 30 చర్యలు*

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా విశాఖపట్నం ఈస్ట్ సబ్‌డివిజన్ పరిధిలో సెక్షన్ 30 (ఏ.పీ. పోలీస్ చట్టం–1861) ప్రకారం నిషేధాజ్ఞలు విధించినట్లు ఈస్ట్ ఏసీపీ కె. లక్ష్మణ మూర్తి ప్రకటించారు. విద్యార్థుల నిరసనలు, వీవీఐపీల పర్యటనలు, ఇతర ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.సెక్షన్ 30 ప్రకారం టూ టౌన్, ఎం.ఆర్.పేట, త్రీ టౌన్, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని కలెక్టరేట్, జిల్లా పరిషత్, జీవీఎంసీ కార్యాలయం, ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, ఆంధ్ర యూనివర్సిటీ, జగదాంబ జంక్షన్, అంబేద్కర్ విగ్రహం, సిరిపురం, బీచ్ రోడ్ తదితర ప్రాంతాలను నిషేధిత ప్రాంతాలుగా ప్రకటించారు. ఈ ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఎలాంటి ఊరేగింపులు, బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు లేదా జనసమూహాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఏదైనా కార్యక్రమం నిర్వహించాలనుకునే వారు సంబంధిత అధికారుల నుంచి ముందస్తుగా రాతపూర్వక అనుమతి పొందాలని సూచించారు.ఈ ఉత్తర్వులు ఫిబ్రవరి 20, 2026 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయని, ఫిబ్రవరి 28, 2026 అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 69వ వార్డులో వైభవంగా జై సంతోషీ మాత ఆలయ పునర్నిర్మాణ పనులు

**గాజువాక,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డు పరిధిలోని ప్రశాంత్ నగర్ లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సంతోషీ మాత ఆలయ పునర్నిర్మాణ పనులకు రంగం సిద్ధమైంది. ఆలయ అభివృద్ధిలో భాగంగా నూతన శిఖర నిర్మాణానికి ఈనెల 21వ తేదీన (శనివారం)ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 21వ తేదీ శనివారం ఉదయం 10.29 గంటలకు పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. మార్చి 6వ తేదీ శుక్రవారం ఉదయం 9.36 గంటలకు సప్తర్షి ధ్యానమండపం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి తెలిపారు. 1989లో శంకుస్థాపన జరుపుకున్న ఈ ఆలయం, 1990లో విగ్రహ ప్రతిష్ఠతో భక్తులకు అందుబాటులోకి వచ్చింది. గత 35 ఏళ్లుగా స్థానిక భక్తుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న ఈ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసేలా ఆలయ కమిటీ నిర్ణయం తీసుకుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరంకు 20 వినతులు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**



జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 20 వినతులు స్వీకరించినట్లు చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 20 వినతులు స్వీకరించడం జరిగిందని, అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 1, మధురవాడ జోన్ కు 2, ఈస్ట్ జోన్ కు 2, సౌత్ జోన్ కు 3, నార్త్ జోన్ కు 6, పెందుర్తి జోన్ కు 1, అగనంపూడి జోన్ కు 1, గాజువాక జోన్ కు 4 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించినట్లు సీసీపీ స్పష్టం చేశారు.పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

## ఈనెల 21 నుంచి 24 వరకు కేరళ ఆయుర్వేద శిబిరం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 ప్రభాతవా ర్త**



వేసవి కాలం సమీపించిన సందర్భంలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్న తరుణంలో వివిధ రోగాలకు చికిత్స అందించేందుకు ఫిబ్రవరి 21 నుంచి 24 వ తేదీ వరకు ప్రత్యేక ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్టు కేరళ ఆయుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినూప్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టర్ కే యం ఉన్నికృష్ణన్ ఆధ్వర్యంలో నిపుణులైన వైద్యులచే ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా చికిత్స అందిస్తారని తెలిపారు. హైపర్ టెన్షన్ (ఆందోళన) , ఆర్థరైటీస్ (కీళ్ళ వ్యాధులు ), నడుం నొప్పి, స్పాండిలైటిస్, మానసిక వత్తిడి, నిద్రలేమి, రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ ఉన్నికృష్ణన్ చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. మురళి నగర్ శ్రీదేవి పార్క్ సమీపంలో గల తమ కేంద్రంలో ఫిబ్రవరి 21, 22 తేదీల్లోను, 23, 34 తేదీల్లో రాంనగర్ జివిఎంసి అవుట్ గేట్ ఎదురుగా గల తమ ఔషధాలయా లో సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

## పార్టీ బలోపేతం దిశగా జనసేన సభ్యత్వ నమోదు

- .స్థానిక ఎన్నికల దిశగా జనసేన సభ్యత్వ నమోదు పండుగ..

**గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**



జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ సాయంత్రం వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనుందనీ, పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సత్సంకల్పంతో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పార్టీకి కొత్త నాయకత్వాన్ని, కొత్త బలాన్ని అందించే మహత్తర అవకాశంగా సభ్యత్వ నమోదును భావించాలని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను, వివిధ రంగాల ప్రతినిధులను కలుసుకొని పార్టీకి మరింత చేరువ చేయాలని సూచించారు. ఉద్యమి సభ్యత్వ రుసుము రూ.400గా నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యత్వం చేయించుకున్న సభ్యులకు సుమారు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పారు. ప్రతి కార్యకర్త సామిస్టిగా కృషి చేసి క్షేత్ర స్థాయి బలాన్ని చాటిచెప్పాలని, వచ్చే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ పండుగను సన్నద్ధతగా భావించాలని కోరారు.గురువారం పిఠాపురం నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 26వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వనమోదు కార్యక్రమానికి జనసైనికులు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదుతో పార్టీకి కొత్త ఉత్సాహం, శక్తి చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఏయూలో ఆర్ఎస్ఎస్ మత కార్యక్రమాలు అరికట్టాలి

- దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలివిద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

ఆంధ్రా యూనివర్శిటీ విద్యార్థులపై ఆర్ఎస్ఎస్ దాడులను విద్యార్థి సంఘాలు ఖండించాయి. ఆర్ఎస్ఎస్ మత పరమైన కార్యక్రమాలు యూనివర్శిటీలో జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం విద్యార్థి, యువజన, దళిత గిరిజన, బిసి విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. యూనివర్శిటీలో ఆర్ఎస్ఎస్ సృష్టిస్తున్న మత కార్యక్రమాలు నిలిపివేయాలని కోరినందుకు విద్యార్థులపైన, విద్యార్థి సంఘల నాయకులపై చేస్తున్న దాడులను తప్పు పట్టింది. వారం రోజుల నుండి ఆర్ఎస్ఎస్ ఆరాచకాలతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 20న ఛలో యూనివర్శిటీ పేరుతో ఖిఎబివిపిఖి ముసుగులో ఆర్ఎస్ఎస్ మూకలు విద్యార్థి సంఘ నాయకులపై దాడులకు దిగి తీవ్ర భయానిక వాతావరణాన్ని సృష్టించారు అని చెప్పారు. ఈ ఆందోళనకర పరిస్థితులు రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలిసినా ఇప్పటి వరకు స్పందించలేదు అని రాష్ట్ర ప్రభుత్వ తీరు ఆర్ఎస్ఎస్ శక్తుల అరాచకాలకు మరింత ఊతం ఇచ్చేందుకు ఉపయోగపడుతున్నది అని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి అని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ లు చేస్తున్న దాడులపై చర్యలు తీసుకోవాలి తక్షణమే వీరిని అరెస్ట్ చేసి క్రిమినల్ కేసులు పెట్టాలి అని అన్నారు. ఆంధ్రా యనివర్సిటీ విద్యార్థులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి యూనివర్శిటీ నిబంధనలు ధిక్కరించి ఆర్ఎస్ఎస్ ప్రచారక్ లు విద్యార్థుల క్రీడా మైదానాన్ని ఆక్రమించి గత 10 రోజులుగా మతపర కార్యక్రమాలు, కర్రలతో కవాతులు, కాషాయ జెండాలు పాతటం, ఇతర మతస్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేసి గ్రౌండ్లో భయానికమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు అని తెలిపారు. క్రీడలు అడుకునే విద్యార్థులకు తీవ్ర ఆటంకం కల్పించటమేగాక బెదిరింపులకు పాల్పడ్డారు. జాతీయ జెండాలు ఎగరాల్సిన యూనివర్శిటీలో బలవంతంగా కాషాయజెండాలు కట్టటానికి ప్రయత్నం చేసారు అని అన్నారు. మత పరమైన చర్యలు విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకంగా మారాయి అని ఈ పరిస్థితుల్లో విద్యార్థులు, వివిధ విదార్థి సంఘాల నాయకులు వైస్ ఛాన్సలర్ను కలిసి ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను ఆంధ్రా యూనివర్శిటీలో నిషేధించాలని, యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని కోరారు. ఇది తట్టుకోలేక ఆర్ఎస్ఎస్ శక్తులు ఫిబ్రవరి 17,18 తేదీల్లో విద్యార్థులపైన కర్రలతో దాడులకు పాల్పడి, అనేక మందిని గాయపర్చారు అని. రిజిస్ట్రార్ ఆఫీస్ ముందు వీరంగం సృష్టించారు అని తెలిపారు. యూనివర్శిటీ విద్యార్థులపై భౌతిక దాడులు చేస్తూ మరొకవైపు విద్యార్థులపై నీచమైన పోస్టర్లు, వీడియోలు సోషల్ మీడియాలో పోస్టుచేస్తున్నారు అని పేర్కొన్నారు క్రిస్టియన్, ముస్లిం పేర్లు ఉన్నవారిని మరింత ధారుణంగా తిడుతున్నారు. అమ్మాయిల నుదిటిన బొట్టులేకపోతే కించపర్చేలా మాట్లాడుతున్నారు. నకిలీ ఐడి కార్డులు సృష్టించి యూనివర్శిటీలో మరిన్ని అల్లర్లు సృష్టించడానికి కుట్రలు సాగిస్తున్నారు అని అనుమానం వ్యక్తం చేశారు. యూనివర్శిటీ అధ్యాపకులు, సెక్యూరిటీ అధికారుల పై కూడా దాడులకు తెగబడుతున్నారు అని. వైస్ ఛాన్సలర్ వీరిపై చర్యలు తీసుకోవడంలేదు ఎందుకని ప్రశ్నించారు. వీరి దాడులపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్నత పోలీస్ అధికారులపై బిజెపీ, ఆర్ఎస్ఎస్ నాయకత్వం తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఆర్ఎస్ఎస్ ఆంధ్రా యూనివర్శిటీలో చేస్తున్న మతపర కార్యక్రమాలు ఆంధ్రా యూనివర్శిటీ నిబంధనలకు, యూజీసీ తాజాగా విడుదల చేసిన సమానత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. యూజిసి నిబంధనల ప్రకారం యూనివర్శిటీల్లో మత, కుల, రంగు, లింగ, ప్రాంతం, వైకల్యం వంటి వివక్షత గాని, మత విద్వేషాలు ప్రేరేపించే చర్యలు గాని చేయకూడదని పూర్తిగా నిషేధించింది. అయినా ఆర్ఎస్ఎస్ శక్తులు యూనివర్శిటీలోకి చొరబడి విద్యార్థులను భయకంపితులు చేస్తున్నారు అని చెప్పారు. విద్యాలయంలో ఆర్ఎస్ఎస్ ఆరాచకాలను ప్రజలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ గజపతి నగరం 100 చ.గజాల భూమి – – ఫ్రూట్ ప్రాఫిట్ షేరింగ్‌తో 80 నెలల పాటు ప్రతి నెల ₹ 5,000 ఆదాయం సంపాదించండి. 6304674818.
(Ro.No.42745)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ong-8_ong-8.qxd 2/21/2026 1:20 AM Page 1



## విశాఖలో రెచ్చిపోతున్న చైన్ స్నాచర్లు

**- వరుస ఘటనలతో భయాందోళనలో నగరవాసులు**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



నగరంలో చైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు. వరుస ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. గడిచిన రెండు ,మూడు రోజుల్లో పలు ప్రాంతాల్లో స్నాచింగ్‌లు చోటుచేసుకున్నాయి. నడుచుకుంటూ వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్రవాహనాలపై వచ్చి మెడలోని బంగారు గొలుసులు లాగేసి పరారవుతున్నారు. బుధవారం జరిగిన రెండు ఘటనల్లో మహిళలు స్వల్పంగా గాయపడ్డారు. ఫిర్యాదులు అందుకున్న పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అలాగే గురువారం గోపాలపట్నంలో జరిగిన ఘటనలో ఉదయం వాకింగ్‌కు వెళ్లిన మహిళ మెడలోని చైన్‌ను ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి లాగేసి పరారయ్యారు. క్షణాల్లోనే ఘటన చోటుచేసుకోవడంతో బాధితురాలు ఏమి జరిగిందో గ్రహించేలోపే వారు కనిపించకుండా పోయారు. ఇటీవలి కాలంలో నగరంలో చోటుచేసుకుంటున్న వరుస ఘటనలను పరిశీలిస్తే అంతరాష్ట్ర ముఠా సంచరిస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీసీ కెమెరా దృశ్యాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. అనుమానితుల కదలికలపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. మహిళలు ఒంటరిగా వెలుపలికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు. వరుస సంఘటనలతో నగర వాసుల్లో భయం నెలకొంది.

## విద్యార్థినులకు మహిళా భద్రతపై అవగాహన

**- శక్తి యాప్ వినియోగంపై పోలీసుల మార్గదర్శనం**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



మహిళల భద్రతపై అవగాహన కల్పించేందుకు పెందుర్తి పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ ఉష గురువారం విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థినులతో సమావేశమయ్యారు. పెందుర్తి జంక్షన్‌లోని అమృత నర్సింగ్ కాలేజ్, పెందుర్తి గవర్నమెంట్ హై స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలపై వేధింపులు ఎదురైన సందర్భాల్లో తక్షణమే పోలీసుల సహాయం ఎలా పొందాలనే అంశంపై వివరించారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో"శక్తి యాప్‌ను ఎలా వినియోగించుకోవాలో ప్రాయోగికంగా అవగాహన కల్పించారు.ప్రమాద పరిస్థితుల్లో ఆత్మస్థైర్యంతో వ్యవహరించడం, వెంటనే స్పందించడం ఎంత ముఖ్యమో వివరించారు. విద్యార్థినులు పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పోలీసుల మార్గదర్శకంతో మహిళా భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ఉపయుక్తంగా ఉందని వారు తెలిపారు.విద్యాసంస్థలను స్వయంగా సందర్శించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని పాఠశాల యాజమాన్యం, స్థానికులు అభినందించారు. మహిళల భద్రత, సమాజ శాంతి పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## యాదవులకు రాజ్యసభ స్థానం కేటాయించాలి

**- అఖిల భారత యాదవ మహాసభ విజ్ఞప్తి**

**గాజువాక,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**



రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానాల్లో ఒకదానిని యాదవులకు కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ విభాగం కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. శుక్రవారం గాజువాకలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లూ రమణ యాదవ్ మాట్లాడుతూ.. యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం వారి గొంతుకను ఢిల్లీలో వినిపించే అవకాశం కల్పించాలని కోరారు. మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు యాదవ్ మాట్లాడుతూ.. జనాభా ప్రాతిపదికన వెనుకబడిన తరగతులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లా వెంకట్ అప్పారావు, మొల్లి ప్రకాష్, పల్లా అప్పలరాజు యలమంచిలి అప్పారావుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

**- ఆర్కే బీచ్‌లో గాయపడిన నిరాశ్రయుడికి సాయం**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



విధి నిర్వహణలో భాగంగా పర్యటిస్తున్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మానవత్వం చాటుకున్నారు. ఆర్కే బీచ్ వద్ద గాయపడి భిక్షాటన చేస్తున్న ఓ వ్యక్తిని గమనించిన ఆయన వెంటనే స్పందించారు.ఎడమ కాలు తీవ్రంగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్న ఆ వ్యక్తిని చూసి చలించిపోయిన కమిషనర్ తక్షణమే త్రీ టౌన్ సీఐ పైడయ్యకు సమాచారం అందించారు. ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని సురక్షితంగా తరలించారు. మొదట పెద్ద వాల్తేరులోని షెల్టర్ హోంకు తీసుకెళ్లి క్షవరం చేయించి, ప్రాథమిక శుభ్రపరిచే చర్యలు చేపట్టారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ లో చేర్పించారు. పోలీస్ శాఖ కేవలం చట్ట అమలు సంస్థగానే కాక, అవసరమైన సమయంలో మానవ త్వంతో ముందడుగు వేస్తుందనే విషయం మరోసారి రుజువైందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## డాక్టర్ ఖాన్ సమకూర్చిన శాస్త్రీయ కథనాలకు అరుదైన గౌరవం

**ఆరిలోవ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



అపోలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ హెచ్ ఓ డి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ శాస్త్రీయ కథనాలకు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది మే నెలలో మలగా స్పెయిన్ లో జరగనున్న ప్రతిష్ఠాత్మక ఎఫర్ట్ ( యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ ఇన్ ఆర్థోపెడిక్ ట్రామాటలజీ ) వార్షిక సమావేశంలో ప్రదర్శన కోసం అంగీకరించబడినట్లు ఎఫోర్ట్ కాన్ఫరెన్స్ సైంటిఫిక్ కమిటీ ఒక లేఖను విడుదల చేసినట్లు డా. ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక శాస్త్రీయ వ్యాసంలో హిప్ ఆస్ట్రియో ఆర్థరైటిస్ కోసం బి ఎం ఎ సి ఇంజక్షన్ ని రెండు సంవత్సరాల ప్రయోగాత్మక ఫలితాలు ఉన్నాయని, మరో వ్యాసంలో మోకాలిలో క్షీణించిన మినిస్కర్ గాయాలకు పిఆర్పి ఇంజక్షన్ల యొక్క 18 నెలల ప్రయోగాత్మక ఫలితాలకు సంబంధించినట్లు ఖాన్ తెలిపారు. డాక్టర్ ఖాన్ సమకూర్చిన రెండు శాస్త్రీయ పరిశోధనా యూరోపియన్ ఆర్థోపెడిక్స్ లో ఆమోదించడం డాక్టర్ ఖాన్‌కు అరుదైన గౌరవంగా భావిస్తున్నామని అపోలో సి ఒ ఒ డాక్టర్ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ వైకాపాగాజువాక

**- టీడీపీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్**

**గాజువాక,ఫిబ్రవరి20,ప్రభాతవార్త**



వైకాపా నాయకులు అబద్ధాలకు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారారని గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం 86వ వార్డు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పినా వైకాపా నాయకులకు మార్పు రాలేదని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజారంజకమైన పాలన అందిస్తుంటే చూసి ఓర్వలేక జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో ఆ పార్టీ నాయకులు ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామిని సైతం కల్తీ నెయ్యితో మోసగించిన వైకాపా నేతలు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 86వ వార్డు అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జగదీష్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మానాపురం గణపతి, ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, క్లస్టర్ ఇంచార్జ్ రేగుంట శ్రీనివాసరావు,వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 69వ వార్డులో సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన

**గాజువాక,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డు పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వార్డులోని పలు వీధుల్లో నూతనంగా నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్డు పనులకు వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కొల్లి వినోద్ రెడ్డి పాత ఇంటి నుంచి దూడ పాపారావు ఇంటి వరకు నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం జీరు తమ్మయ్యనాయుడు వీధిలో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. నాణ్యతతో కూడిన పనులను సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రముఖులు, నివాసితులు పాల్గొన్నారు.

## మూగజీవికి అంత్యక్రియలు నిర్వహించిన కార్మికులు

**గాజువాక,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**



ప్రాణం పోయే స్థితిలో ఉన్న ఒక మూగజీవిని బతికించుకోవాలని స్థానికులు పడ్డ తపన.. అది మృతి చెందగా గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది చొరవ గాజువాకలో అందరినీ కదిలించింది. వివరాల్లోకి వెళ్తే...... జీవీఎంసీ 71వ వార్డు పరిధిలోని ఎస్.ఆర్. నగర్ రైల్వే కాలనీ వద్ద ఒక మూగజీవి (ఆవుఎద్దు) గత 11 రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురైంది. కాళ్లు, డెక్కలకు ఇన్ఫెక్షన్ సోకి పురుగులు పట్టడంతో కదలలేని స్థితికి చేరుకుంది. దీనిని గమనించిన స్థానికులు మానవత్వంతో స్పందించి, సొంత ఖర్చులతో చికిత్స చేయించారు. గడ్డి, తౌడు, గంజి అందిస్తూ ఆకలి తీర్చారు. అయితే, ఇన్ఫెక్షన్ తీవ్రమవ్వడంతో చికిత్స పొందుతూ ఆ మూగజీవి శుక్రవారం మృతి చెందింది. దింతో మృతదేహం వల్ల స్థానికులకు ఇబ్బంది కలగకుండా జీవీఎంసీ సూపర్వైజర్ బాబ్జి, గొలగాని అప్పారావు, నక్క నాగరాజులు తక్షణమే స్పందించారు. వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్, తాతారావు, ఎస్.ఎస్. కోటేశ్వరరావుల సహకారంతో జేసీబీని రప్పించి, మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. మూగజీవిని రక్షించేందుకు కృషి చేసిన స్థానికులను, సకాలంలో స్పందించిన మున్సిపల్ సిబ్బందిని పలువురు అభినందించారు.

## రైల్వే బ్రిడ్జ్ కింద ఇరుక్కున్న లారీ

**కాన్వెంట్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ గందరగోళం**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**




నగరంలోని కాన్వెంట్ జంక్షన్ సమీప రైల్వే బ్రిడ్జ్ కింద భారీ లారీ ఇరుక్కుపోవడంతో శుక్రవారం ఉదయం ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. అధిక ఎత్తుతో సరుకు లోడ్ చేసిన లారీ బ్రిడ్జ్ ఎత్తు పరిమితిని పట్టించుకోకుండా వెళ్లే ప్రయత్నంలో గర్డర్‌ను ఢీకొని మధ్యలోనే నిలిచిపోయింది.డ్రైవర్ నిర్లక్ష్యంతో లారీ పైభాగం బ్రిడ్జ్‌ను తాకడంతో వాహనం కదలకుండా అక్కడికక్కడే ఇరుక్కు పోయింది. దీంతో రెండు వైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఆఫీస్ సమయం కావడంతో ట్రాఫిక్ కిలోమీటర్ల మేరకు స్థంభించిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. అనంతరం లారీని బయటకు తీసేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు రైల్వే అధికారులు బ్రిడ్జ్‌ను పరిశీలించి ట్రాక్‌కు ఎటువంటి నష్టం జరగలేదని స్పష్టం చేశారు. రైళ్ల రాకపోకలు సాధారణంగానే కొనసాగుతున్నట్లు తెలిపారు. లారీని పూర్తిగా బయటకు లాగి అధికారులు ట్రాఫిక్‌ను సజావుగా మార్చారు.

## యువతి అదృశ్యం

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



ఇంటి నుండి బయటకు వెళ్లిన యువతి అదృశ్యం అయినట్టు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు, స్థానిక రెడ్డి కంచరపాలెంలో నివాసం ఉంటున్న డి మోనిక (18) ఈనెల 18న ఉదయం 9:30 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యం అయింది. దీంతో ఆమె కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికిన ఫలితం లేకపోవడంతో శుక్రవారం స్థానిక పోలీసులకు మోనిక తల్లి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ కే రవికుమార్ నేతృత్వంలో కంచరపాలెం ఏఎస్ఐ కేకే రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన జెడ్పీ సిఈఒ నారాయణమూర్తి

**పద్మనాభం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



మండలంలో శేరీఖండం గ్రామంను శుక్రవారం జెడ్పీ సీ ఈ ఒ పి నారాయణమూర్తి సందర్శించి గ్రామ పారిశుధ్యంను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకు క్లోరినేషను పనులను పరిశీలించారు. మంచినీటి కలుషితం కాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. తరువాత పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ పదివ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కష్టపడాలని సూచించారు. అలాగే అనంతునని దర్శించుకొని పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.రూపేష్, ఎ ఇ లు వెంకటేశ్వరరావు, హరీష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**గాజువాక,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**



అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అన్నారు. ప్రకాష్ నగర్‌కు చెందిన బుద్ధ రవికి మంజూరైన రూ. 26 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆయన శుక్రవారం లబ్ధిదారునికి అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రవి పరిస్థితిని గమనించిన స్థానిక నాయకులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు నీలాపు జోగి, 60వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు మాత శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. చెక్కు అందుకున్న లబ్ధిదారుడు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మిస్టర్ ఆంధ్ర పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**గాజువాక,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**




విశాఖ గురజాడ కళాక్షేత్రంలో ఈనెల 23న నిర్వహించనున్న మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్‌ను శుక్రవారం వికాస్ నగర్‌లో ఆవిష్కరించారు. 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు (మూర్తి), పీఎస్ఆర్ గ్రూపు చైర్మన్ పెంటకోట శంకర్రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత వ్యాయామంపై దృష్టి సారించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న జిమ్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్. రాజారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గరికిన తాతారావు, కోటిరెడ్డి, విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపులు కేసులో భర్తకు జైలు శిక్ష, జరిమాన

**ఆనందపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

వరకట్న వేధింపు కేసులో భర్తకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ భీమిలి 15వ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి స్వాతి భవాని పోట్ల శుక్రవారం తీర్పునిచ్చారు. వివరాలు ఇలాఉన్నాయి. ఆనందపురం ఎగువ యాతపేటకు చెందిన లీలావతి, కుప్ప గౌరిలకు పద్నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా మొదట నుంచి గౌరి అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్నాడు. ఇదిలా ఉండగా 2021 ఫిబ్రవరిలో లీలావతిని భర్త గౌరి చెక్కతో కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. ఈ మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ మేరకు న్యాయమూర్తి స్వాతి భవాని ముద్దాయి గౌరికి రెండేళ్లు కఠిన కారాగార శిక్ష, రూ. 10వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ఆనందపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



తర్లువాడ పంచాయతీ పరిధిలో గల బంగారమ్మ తల్లి గుడి దగ్గర నుంచి సచివాలయం వరకూ సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం నాయకులు శంకుస్థాపన చేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంతో ఉదారంగా నిధులు అందించి గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నారని పంచాయతి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తర్లువాడ మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, బంకు రాజు, మజ్జి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ పిల్లా సూరిబాబు, మాజీ ఉప సర్పంచ్ బాలి వెంకట రాజు, తాట్రాజు అప్పలరాజు, బాలి త్రినాద్ పాల్గొన్నారు.

## సంకల్ప కళా గ్రామంలో ఫ్లీట్ రివ్యూ బృందం

**ఆనందపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



భారతీయ నౌక దళం విశాఖపట్నంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ లో భాగంగా గురువారం చింతలగ్రహారం సమీపంలోని సంకల్ప కళా గ్రామంలో సహజరంగుల అద్దకం మీద కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 దేశాలకు సంబంధించిన సుమారు వందమంది పాల్గొన్నారు. నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ ఈస్ట్రన్ రీజియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంకల్ప కళా గ్రామంలో తయారవుతున్న వివిధ చేతి వృత్తులను పరిశీలించారు. సహజ రంగులతో తయారయ్యే చేనేతలు, లక్క బొమ్మలు, ఎద్దు గానుగ నూనె కేంద్రం పరిశీలించారు. అలాగే సంకల్ప కళా గ్రామంలో సహజంగా పురాతన పద్ధతిలో తయారు చేస్తున్న పప్పు ధాన్యాలను విసరడం, దంచడం వంటి పనులను వారు కూడా చేసి ఆనందించారు. అనంతరం ఈ ప్రతినిధుల బృందం సహజ రంగులతో తయారు చేసిన వివిధ రకాల ఆకృతల్లో దుస్తులను పరిశీలించారు .అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కోలాటం జానపద నృత్యంలో పాల్గొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిధిగా భారత నావికాదళ అడ్మిరల్ సతీమణి త్రిపాటి, తూర్పు నావికాదళ ప్రధాన అధికారి సతీమణి బల్ల తదితర ఉన్నతాధికారుల సతీమణులు పాల్గొన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చిన సుమారు 60 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంకల్ప కళా గ్రామం తరపున జమీల్యా ఆకుల కార్యక్రమాలను సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో దాట్ల వర్మ, జర్నలిస్ట్ నాయకుడు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, తులసి నేచురల్స్ అధినేత తూర్పాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి పెందుర్తి సిఐ సతీష్ బందోబస్తు ఏర్పాటు చేశారు జీవీఎంసీ జోనల్ కమిషనర్ శంకర్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించారు. సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతి రావు, పార్వతి దంపతులు, సిబ్బంది వచ్చిన వారికి సహకారం అందించారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారించాలని ఎన్‌టిఆర్ విగ్రహానికి వినతి

**పద్మనాభం,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మూడు మండలాల సహకార సంఘాల సిబ్బంది డిసిసిబి కార్యాలయం నుండి ర్యాలీగా పద్మనాభం జంక్షనుకి వచ్చి ఎన్ టి ఆర్ విగ్రహానికి వినతిపత్రంను అందజేసారు.ఈ సందర్భంగా జిల్లా సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించడానికి పాలకుల మనస్సులను మార్చాలని కోరారు. గ్రాట్యుటి చట్టాన్ని అమలు పరచి చట్టప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, ప్రభుత్వం ఉద్యోగులకు అమలయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 కి పెంచాలని,2019 తరువాత సహకార సంఘాలలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని,తదితర డిమాండుతో కూడిన వినత పత్రంను ఎన్ టి ఆర్ విగ్రహానికి అందజేసారు.

## పెద్దింటి అమ్మవారికి విశేష పూజలుభక్తులకు అన్నప్రసాద వితరణ

**గాజువాక,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**



జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం గ్రామ దేవత పెద్దింటి అమ్మవారి ఆలయం గురువారం భక్తిభావంతో అలరారింది. ఫాల్గుణ మాసాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి సోమేష్, ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ ఎం. అప్పారావు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సమత యాదవ్, నూనెల తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు వీరికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. అమ్మవారి కృపాకటాక్షాల కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తితో పాటు సేవా దృక్పథం చాటుకున్నారు. ఎం. అప్పారావు, సమత యాదవ్ ఆర్థిక సహకారంతో ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీగా అన్నప్రసాద వితరణ చేశారు. ఫాల్గుణ మాస పూజల సందర్భంగా ఆలయం వద్ద సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.

## దేశభివృద్ధిలో సిఏల పాత్ర కీలకం

**- త్వరలో సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ విభాగం ఏర్పాటు..50 దేశాల్లో కొత్త శాఖల విస్తరణ**

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



వికసిత్ భారత్ 2047 లో చార్టెర్డ్ అకౌంటెంట్స్ పాత్ర కీలకంగా ఉంటుందని ఐ సి ఏ ఐ అధ్యక్షుడు డి. ప్రసన్నకుమార్ స్పష్టం చేశారు. ఈనెల 12న జరిగిన ఎన్నికల్లో ఐ సి ఏ ఐ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన విశాఖ నగరానికి తొలిసారిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మద్దిలపాలెంలోని విశాఖపట్నం ఐసిఏఐ భవనాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ శాఖను ప్రారంభించనున్నామని, ఇందుకు సంబంధించి విధి విధానాలు తయారు చేస్తున్నామన్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టు ముందుకు వెళ్ళనుందని వివరించారు.విశాఖపట్నంలోనే 1997 నుంచి సిఏ ప్రస్థానం మొదలుపెట్టినట్లు వివరించారు. వివిధ పదవులు అధిరోహించిన తాను, జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని, ఇది చార్టెర్డ్ అకౌంటెంట్స్ విజయమని అన్నారు. దేశవ్యాప్తంగా 5, 27,000 మంది సీఏ లో ఉండగా, ఇందులో 1,30,000 మంది ప్రాక్టీస్ చేస్తున్నారన్నారు. మిగిలిన వారంతా వివిధ కంపెనీల్లో ఉద్యోగస్తులుగా పనిచేస్తున్నారని వివరించారు. సీఏ కోర్స్ చేసినవారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, నిరుద్యోగం అనే మాట ఉండదని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సీఏ శాఖలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని, ఇందులో భాగంగా ముందుగా 50 దేశాలకు విస్తరించనున్నామని తెలియజేశారు. 2047 నాటికీ భారత్ ఎంతో ఎత్తుకు ఎదగనుందని తెలిపారు. ఏపీలో 12 జిల్లాల్లో సీఏ శాఖలు ఉన్నాయని, త్వరలో శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో.. కొత్త శాఖ ప్రారంభించనున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్లో సిఏ ల భాగస్వామ్యం మెండుగా ఉందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక పటిష్టతలో సిఏ ల పాత్ర అమోఘమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆర్థిక మూలాలు పటిష్టంగా ఉంటే, ఏ దేశమైనా వికసిస్తుందని, దీనికి చార్టెర్డ్అ అకౌంటెంట్ కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారతదేశ అధ్యక్షుడు సుబ్బారావు, విశాఖపట్నం చాప్టర్ లోకేష్, కార్యదర్శి ఉజ్వల, ఉపాధ్యక్షుడు ఎన్ రాము నాయుడు, కోశాధికారి ఎం గురుమూర్తి, విద్యార్థుల సమైక్య అధ్యక్షుడు కే రాంబాబు, పలువురు సీ ఏ ప్రాక్టీషనర్స్ పాల్గొన్నారు.

## ఆర్ వి పురం ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎ పి సి చంద్రశేఖర్

**పద్మనాభం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



మండలంలో ఆర్ వి పురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎపిసి చంద్రశేఖర్ సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యంతో కష్టపడి చదివితే విద్యార్థులు మహోన్నతమైన శిఖరాలను చేరవచ్చునని ఆయన సూచించారు. విద్యార్థుల నోట్సులను పరిశీలించారు. సైన్స్ ఇన్నోవేషన్సులను సులభ పద్దతిలో చేయవచ్చునని ఆయన వివరించారు. పాఠశాల పరిసరాలలో పారిశుధ్యంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం విజినిగి శంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు పాత నేరస్తుడు అరెస్ట్

**- రూ.30.39 లక్షల విలువైన 16.5 తులాల బంగారం స్వాధీనం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త)**

మునగపాక మండలంలో జరిగిన భారీ గృహ దొంగతనం కేసును అనకాపల్లి జిల్లా పోలీసులు అత్యంత వేగంగా, కేవలం నాలుగు రోజుల్లోనే ఛేదించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇందు సంబంధించి వివరాలను విలేకరులకు తెలియజేశారు. ఫిబ్రవరి 15న శివరాత్రి పర్వదినం సందర్భంగా మునగపాక మండలం, గంతవానిపాలెంకు చెందిన కరణం ఉమావతి తన ఇంటికి తాళం వేసి వెళ్లగా, గుర్తుతెలియని వ్యక్తులు బీరువాలోని 17.5 తులాల బంగారాన్ని దోచుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మునగపాక పోలీసులు కేసు నమోదు చేశారు. పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టి, ఫిబ్రవరి 19 రాత్రి కొక్కిరపల్లి జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితుడు కోన రాజేష్ (23), అనకాపల్లి పట్టణానికి చెందిన ఇతను పాత నేరస్తుడు అని విచారణలో తేలింది. ఇతనిపై గతంలోనూ అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు గృహ దొంగతనం కేసులు నమోదయ్యాయి: ప్రస్తుతం నిందితుడి నుండి 16.5 తులాల (192.3 గ్రాములు) బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ.30,39,000/ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది తీసుకుంటున్న పటిష్టచర్యల వల్ల దొంగతనాల కేసులలో రికవరీ శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. అతి తక్కువ సమయంలో కేసును ఛేదించిన పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచిలి ఇన్స్పెక్టర్ ఎస్.ధనుంజ యరావు, మునగపాక ఎస్సై పి.ప్రసాదరావు వారి సిబ్బంది, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, సిబ్బంది, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ టి.విజయ, ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీప్రత్యేకంగా అభినందించారు.





## నూకాంబిక అమ్మవారికి బంగారు మంగళసూత్రాలు సమర్పించిన భక్తులు

**అనకాపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త):**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసి యున్న శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం విశాఖ పట్నం చిన్న వాల్టేర్ పల్లా వెంకట చంద్రశేఖర్ అమ్మవారికి రెండు బంగారు మంగళసూత్రాలను 39961 గ్రాములు దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్ అందజేసి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో. బిఎస్ఎంకె జోగి నాయుడు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి,యర్రవరపు సంతోష్ కుమారి, భక్తులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్**

**అనకాపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**



ఉద్యోగుల యొక్క వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువురు ఉద్యోగులు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. న్యాయమైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో 16 మంది ఉద్యోగులు వారి వ్యక్తిగత సమస్యలపై అర్జీలు అందజేయగా అందులో రెవిన్యూ శాఖ వి 8, విద్యుత్ శాఖ3, వ్యవసాయ శాఖ 2, ఖజానా శాఖ, విద్యా శాఖ, ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య శాఖల ఉద్యోగులు ఒకొక్కటి చొప్పున అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పిజిఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్ నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యలపై అర్జీలు

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 20 :(ప్రభాతవార్త)**



అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి భీమర శెట్టి రామ్ కి భరోసా కల్పించారు. అనకాపల్లి జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు, కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

## జనసేన సభ్యత్వం నమోదు విజయవంతం చేయాలి

**అనకాపల్లి ఫిబ్రవరి 20 :(ప్రభాత వార్త)**



జనసేన పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతంగా నిర్వహించాలని అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్ కి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచనలతో అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచన చేశారు.

## దారావత్ శ్రీనును సత్కరించిన "కొప్పిశెట్టి"

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



నక్కపల్లి తాసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ధారావత్ శ్రీనును పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను సత్కరించి మండలం సంబంధించిన పలు సమస్యలను ఆయనతో మాట్లాడారు. తాసిల్దార్ శ్రీనును సత్కరించిన వారిలో మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి , వెలగా శ్రీనివాసరావు , దార్ల కృష్ణ, సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ ,టీడీపీ సీనియర్ నాయకులు పిక్కి గంగరాజు, రాజ రమేష్ ,గిడుతూరి బాబ్జి, పచ్చిపులుసు నాగేశ్వరరావు, అడ్డూరి పెద్ద ,ప్రముఖ వ్యాపారవేత్త సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఎస్ఆర్ఆర్ సేవలు అమోఘం.!

**(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త)**



మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు గ్రామంలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాల చుట్టూ ఐరన్ ఫెన్సింగ్ ను ఎస్ ఆర్ ఆర్ కంపెనీ యాజమాన్యం ముందుకు వచ్చి ఏర్పాటు చేసింది. పాఠశాల గోడ పై నుండి ఎస్ ఎస్ ర్ యాజమాన్యం ఇనుము కంచె ను వేయడం పట్ల గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. మా గ్రామాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్ఆర్ఆర్ కంపెనీ యాజమాన్యం, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల చుట్టూ ఇనుము కంచె లను నిర్మించడం వారి సేవలు అమోఘం అని గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేశారు . మా బోయపాడు ప్రజలు తరపున ఎస్ ఎస్ ఆర్ ఆర్ యాజమాన్యం తో పాటు ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ కి ధన్యవాదములు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో అనేకమైన సేవా కార్యక్రమాలను అందిస్తున్నారని గ్రామస్తులు అన్నారు.

## ఇంటింటి కొళాయిలకు శంకుస్థాపన.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త )**



మండలం లోని గోడిచర్ల కొత్తూరు గ్రామంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ చేతులు మీదగా శనివారం ఇంటి ఇంటికి కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు గెడమూరి రమణ, మంతిన అప్పారావు ,నాలం అప్పారావు, కక్కల రమణ , నూలు మల్లేష్ , అమ్మాజీ, చీపురుపల్లి రమణ, కృష్ణ ,గోడిచర్ల కొత్తూరు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ఈజెడ్‌కు తీసుకున్న భూముల్లో చెట్లకు పరిహారం చెల్లించాలి

**(రాంబిల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం విఆర్ అగ్రహారం రెవెన్యూలో ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్)కు తీసుకున్న భూముల్లో చెట్లకు పరిహారం ఇవ్వాలని, వాటితో పాటు నష్టపరిహారం కూడా చెల్లించాలని, నివాసాలు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని రైతులు డిమాండ్ చేశారు, ఏపీఐఐసీ భూసేకరణ విభాగం ఆర్. ఐ. లు మురళి, రమణ శుక్రవారం వి.ఆర్ అగ్రహారం నిర్వాసితులతో సమావేశమై పరిహారం ఇవ్వవలసిన చెట్లకు చెందిన రైతుల వివరాలు నమోదు చేసుకున్నారు, నివాసాలు కోల్పోయిన కొంతమంది రైతుల కుటుంబాలను పునరావాసానికి గుర్తించలేదని వాపోయారు, గ్రామ, వార్డు, సచివాలయం (జి డబ్ల్యు ఎస్) హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో నివాసం ఉండటం లేదని చూపించడం వలన అధికారులు అన్యాయం చేస్తున్నారని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు, గత ప్రభుత్వంలో గ్రామ వాలంటీర్లు ఇష్టానుసారంగా జి డబ్ల్యు ఎస్ సర్వే చేయడంతో లోపాలు చోటుచేసుకున్నాయని వారి చేసిన లోపాలకు తమను బలి చేస్తే ఎలా అంటూ రంగాల రాము, లాలం రమణ మరియు రైతులు వాపోయారు, తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు.

## మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**ఎలమంచిలి ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని ములకలాపల్లి గ్రామంలో గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) సి.ఎస్.ఆర్ నిధులతో ఏటికొప్పాక గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి.రామస్వామి తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ లో ఏటికొప్పాక హైస్కూల్, ఏటికొప్పాక యు.పి. స్కూల్, విద్యార్థిని విద్యార్థులు మొత్తం 350 మందికి మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి. సాంభమూర్తి, ప్రియ, అవినాష్, సోని, దనుంజయ్, ఫ్యాక్టరీ సీనియర్ డి.జి.ఎమ్ (పి.అండ్.ఎ) ఎల్. శ్రీనివాసరావు, సి.ఎస్.ఓ డి. వెంకటరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు: ఎస్ఐ విభీషణరావు

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త)**



జిల్లా ఎస్పీ శ్రీ సింహ డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం అడ్డరోడ్డు తిమ్మాపురం శ్రీ ప్రజ్ఞ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రమాదాలపై జాగ్రత్తలు. సైబర్ నేరాలపై విద్యార్థులకు ఎస్ ఐ విభీషణరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థినులతో స్నేహపూర్వకంగా ఉండాలని విద్యార్థులు ఏ విషయాలు పట్ల ఎటువంటి జాగ్రత్తలు వహించాలి ఏ విధంగా ఉండాలి అనే విషయంపై గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, బాలలపై లైంగిక దాడుల నివారణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, విద్య యొక్క ప్రాముఖ్యత నైతిక విలువలు, విద్యార్థినులు తమ చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన మీ దగ్గరలో ఉన్న పోలీసులకు లేదా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు వెంటనే తెలియజేయాలని. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న కారణంగా రోడ్లు దాటేటప్పుడు. బస్సులు ఎక్కేటప్పుడు జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాపర్తి రాము. ఉపాధ్యాయులు. విద్యార్థిని. విద్యార్థులు పాల్గొన్నారు

## త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం

**(ఎస్ రాయవరం, ప్రభాతవార్త)**



త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో జంగులూరు వేలంపాలెం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం లో భాగంగా శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి శ్రద్ధ గా జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానం ను తెలియజేయడం అని అర్థం త్రిగుణములు లేని స్థితిని రాత్రి అంటారని. "శ" అనే బీజాక్షరం అగ్నికి గుర్తు, అలాగే "వ" అనే బీజాక్షరం నీరు కి గుర్తు అగ్ని ఏవిధంగా నీటిని దహించి ఆవిరి చేస్తుందో అలాగే జ్ఞానాగ్ని అనేది కర్మ ను కాల్చి వేస్తుంది తద్వారా జీవుడు జన్మ లు నుండి బయట పడి మోక్షం పొందుతాడని త్రిగుణములు లేని దైవం ను చేరుతాడు అందుకే శివరాత్రిని మోక్ష రాత్రి అని అంటారు. కావున అందరూ మోక్షం పొందాలి అనేది శివరాత్రి పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేసారు. జీవితం లో ఒక సంవత్సర కాలం గడిచి పోయినది అని గుర్తు చేయడానికి ఈ పండుగలు వస్తున్నాయి అని అర్థం చేసుకోవాలని. విలువైన సమయాన్ని, ఆయుష్షును దైవ ధ్యాసలో ఉంచాలి. ఈ పండుగ ల అంతరార్థం.కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రీ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు బి.శాంతరాజు నాగేశ్వరరావు, సోమినాయుడు, శ్రీనివాస్, అన్విష , రమాదేవి పాల్గొన్నారు.

## రాంబిల్లి లో కోకాకోల కంపెనీ

**(రాంబిల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త)**

అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన హిందుస్థాన్ కోకా కోలా కంపెనీ రాంబిల్లి లో ఏర్పాటుకు సన్నహాలు జరుగుతున్నాయి, ఈ మేరకు ప్రభుత్వం రాంబిల్లి మండలంలో వి.ఆర్ అగ్రహారం గ్రామంలో సెజ్ మొదటి విడతగా సేకరించిన భూములు 50 ఎకరాలు ఆ కంపెనీకి కేటాయించింది, సుమారు రూ 1400 కోట్లు పెట్టుబడితో కోకాకోలా కంపెనీని ఏర్పాటు చేయనున్నారు, ఇది పూర్తయితే 4000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి, కోకాకోలా కంపెనీకి కేటాయించిన భూములు చుట్టూ సరిహద్దు నిర్ధారించే పనులకు ఏపీఐఐసీ అధికారులు శ్రీకారం చుట్టారు, సరిహద్దు పనులు నిర్ధారిస్తుండగా కొందరు నిర్వాసితులు తమకు రావలసిన పరిహారం చెల్లించే వరకు పనులు చేపట్టవద్దని అడ్డుకున్నారు, స్థానిక తహసిల్దార్ ఏ. శ్రీనివాసరావు ఏపీఐఐసీ డి జెడ్ ఎం కే. సూర్యనారాయణ గురువారం యంత్రాలతో వెళ్లి పనులు చేపట్టగా రైతులు తమ వద్ద తీసుకున్న భూముల్లో కొన్ని చెట్లు కు పరిహారం ఇవ్వలేదని అభ్యంతరం తెలిపారు, దీంతో పనులు నిలిపివేశారు, నాన్ సెజ్ లో వి.ఆర్ అగ్రహారం గ్రామం వద్ద కోకాకోలా కంపెనీ కోసం ప్రభుత్వం 50 ఎకరాలు భూమిని కేటాయించింది, ఆ భూములు చుట్టూ సరిహద్దులు నిర్ధారించాల్సి ఉంది, ఈ కంపెనీ పూర్తయితే నిర్వాసితులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి, స్థానికులు సహకరిస్తే సకాలంలో పనులు పూర్తయి కంపెనీలో ఉపాధి దొరుకుతుంది అని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ (జెడ్ ఎమ్) ఏఎస్. నరసింహారావు అన్నారు.

## బసంచలనంకు తావిచ్చిన రోడ్డు వివాదం

## రఘునాథ్ పేరిట ఇట్టే వేసిన బోర్డు అట్టే తొలగింపు

**- స్థలంతో తనకు సంబంధం లేదని స్పష్టం చేసిన కొణతాల సోదరుడు రఘునాథ్**

**అనకాపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**






వుడా అనుమతి కలిగిన రోడ్డు లో సంబంధిత కాలనీవాసులు వేసిన గోడలు తొలగించి రాత్రికి రాత్రే పక్కాగా అనుమతి లేని స్థలానికి గేటు ఏర్పాటు అయింది. అంతేగాక ఈ స్థలం కొణతాల రఘునాథ్ కి చెందినదని డిజిటల్ బోర్డు సంబంధిత రఘునాథ్ ఫోటోతో పాటుగా వెలిసింది. దీంతో కాలనీ వాసులు తమ కాలనీకి చెందిన రోడ్డు ప్రహరీ గోడ తొలగించి గేటు ఏర్పాటుచేసిన వ్యక్తులపై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. . ఈ సంఘటన పెద్ద సంచలనంకు తావిచ్చింది. ఈ విషయం తెలుసుకున్న కొణతాల సోదరుడు సత్వరమే ఆ బోర్డు తొలగింపులకు చర్యలు తీసుకున్నారు. ఆ స్థలంతో తనకు ఏ సంబంధం లేదని తనకు తెలియకుండా బోర్డు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు కోరుతానని ప్రభాతవార్తకు రఘునాథ్ వివరణ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే బుద్ధ మురళి కి చెందిన సుమారు 8 సెంట్లు స్థలం కు సర్వేపల్లి కళాశాల నుండి కేవలం పది అడుగుల రోడ్డు ఉంది. ఈ స్థలానికి దక్షిణంగా రఘురాం కాలనీ లేఅవుట్ కి సంబంధించి 40 అడుగుల రోడ్డు ఉంది. కాలనీవాసులు ఉడా అనుమతి లేని మురళి కి చెందిన స్థలానికి ఆనుకుని పక్కాగా గోడ ను నిర్మించుకున్నారు. సంబంధిత మురళికి చెందిన స్థలాన్ని విక్రయించమని చెప్పి కొంతమంది ఆ గోడను తొలగించారు. కాలనీవాసుల ప్రతికటించిన ఫలితం లేకపోయింది. దీంతో కాలనీవాసులు జీవీఎంసీ జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టారు. ఈ లోగా ఉడా అనుమతి లేని స్థలానికి కాలనీకి చెందిన 40 అడుగుల రోడ్డుకు పక్కా ఐరన్ గేట్ ని ఏర్పాటు చేశారు. అంతేగాక ఈ స్థలం కొణతాల రఘునాథ్ కి చెందినదని డిజిటల్ బోర్డు ఏర్పాటు కావడంతో ఆగ్రహించిన కాలనీవాసులు సంబంధిత బోర్డు ఏర్పాటు చేసిన నిర్వాహకులపై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న రఘునాథ్ బోర్డును తన అనుచరులు చేత తొలగింప చేశారు. గోడ తొలగించి కాలనీ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన గేటుకు సంబంధిత ఉడా అనుమతి లేని ఖాళీ స్థలానికి తనకు ఎటువంటి సంబంధం లేదని రఘునాథ్ స్పష్టం చేశారు.

## పోలీస్ అధికారులను సత్కరించిన గ్రామ మత్స్యకార నాయకులు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**





మండలం లోని రాజయ్యపేట గ్రామంలో మహాశివరాత్రి ,శ్రీ నూకత జాతర మహోత్సవాలు సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా సిబ్బంది సహకరించడం పట్ల రాజయ్యపేట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సేవలందించిన డీఎస్పీ శ్రీనివాస్, సీఐ జూరెడ్డి మురళి, సబ్ ఇన్స్పెక్టర్ సన్నీ బాబు , మహిళా ఎస్సై సాహిబా అంజుమ్ లతోపాటు కానిస్టేబుల్ బంగారి లను శనివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. పోలీస్ టీం సభ్యులకు అందరకి అభినందనలు తెలిపారు. రాజయ్యపేట గ్రామ తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు గ్రామ పెద్దలు, ప్రజలు, అందరూ తరుపున అభినందనలు తెలిపిన వారిలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, గ్రామ పూజారి పిక్కి దేముడు,యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, సిరిపల్లి అప్పలరాజు, చోడిపల్లి అప్పలరాజు,యజ్జల లోవరాజు, పిక్కి కాశి, తండేల అప్పలరాజు, పిక్కి వీర్రాబాబు,తదితరులు ఉన్నారు.

## చట్టాల పట్ల అవగాహన ఉండాలి..

**- చెడు అలవాట్లకు దూరంగా ఉన్నప్పుడు మంచి భవిష్యత్తును పొందుతాం: "డిఎస్పి శ్రీనివాస్"**

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



సమాజం, తల్లిదండ్రులు గర్వపడే విధంగా ప్రతి ఒక్కరు చదవాలని అదే సందర్భంలో చట్టాలపై అవగాహన కలిగి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్, సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సూచించారు. శుక్రవారం నక్కపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థినిలతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్, సీఐ జూరెడ్డి మురళి, నక్కపల్లి ఎస్సై సాహిబా అంజుమ్, మహిళా పోలీస్ గాయత్రి తో కలిసి డా. అంబేద్కర్ గురుకులం బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం పాల్గొనే ముందు పాఠశాల పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, పోక్సో చట్టానికి సంబంధించిన తన అనుభవాలను వివరించారు. పిల్లలపై లైంగిక నేరాల నివారణలో పోక్సో చట్టం ఎంత శక్తివంతమో, దాని కింద ఉన్న కఠినమైన శిక్షల గురించి సంక్షిప్తంగా వివరించారు. విద్యార్థులు ఏ విషయాలు పట్ల ఎటువంటి జాగ్రత్తలు వహించాలి ఏ విధంగా ఉండాలి అనే విషయంపై గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, బాలలపై లైంగిక దాడుల నివారణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, విద్య యొక్క ప్రాముఖ్యత నైతిక విలువలు, విద్యార్థినులు తమ చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ, ఎలాంటి అనుచిత ప్రవర్తన ఎదురైనా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. అనంతరం పోతిరెడ్డి శ్రీనివాస్, నక్కపల్లి సీఐ మురళి పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. సమీప హైవేపై రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న దృష్ట్యా, హైవే వైపు కూడా కవరయ్యే విధంగా అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ ఉషారాణి కి సూచించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థినులు మాట్లాడిన సందర్భం పట్ల వారిని డి.ఎస్.పి అభినందించారు. పిల్లల భద్రత అవగాహన కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం 10 లక్షల ఆస్తి నష్టం

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త)**



అడ్డరోడ్డు గ్రామంలో శుక్రవారం అమలకంటి గోవింద ఇంటిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారు పది లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని వీఆర్వో నూకరాజు తెలియజేశారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఫర్నిచర్ వస్తువులు కాళి బూడిదయ్యాయి. దట్టమైన పొగలు రావడంతో స్థానికులు చూసి నక్కపల్లి అగ్నిమాపక సిబ్బందికి తెలియజేశారు. స్థానిక ఎస్ ఐ విభీషణరావు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.




# బాక్సైట్ తవ్వకాలు జరిగితే గిరిజనులకు పెను ముప్పే

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే.లోకనాథం. బాక్సైట్ తవ్వకాల ప్రభావ ప్రాంతాలపై సిపిఎం నేతల పర్యాటన**

**గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 20(ప్రభాతవార్త):** మండలంలోని పరిధిలోని జర్రిల పంచాయితీ బాక్సైట్ ప్రభావిత ప్రాంతాలకు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం,జిల్లా కార్యదర్శి అప్పలనర్సు,జిల్లా కార్యవర్గ సభ్యులు భోనంగి చిన్నయ్యపూడాల్ పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభావిత గ్రామాల గిరిజన,స్థానిక ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బాక్సైట్ తవ్వకాల నిరసన చేస్తూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.సభలో మాట్లాడిన వారు,బాక్సైట్ తవ్వకాలు ప్రాంతీయ ప్రజల జీవనవ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు చూపుతున్నాయని, పర్యావరణ హానులు,అటవీ మార్పులు,భూమి మరియు నీటి వనరుల నాశనం వంటి సమస్యలు రోజుకు రోజుకు పెరుగుతుందని అన్నారు.“దట్ట అటవీ ప్రాంతాలు కోల్పోవడంతో పాటుగా మట్టి తెక్కుదనం, నీటి కాలుష్యం పెరిగి ప్రజలకు ఆహార,నీటి లభ్యతకే పెద్ద సమస్యగా మారింది,”అని వారు పేర్కొన్నారు.జనాభా ఆరోగ్యంపై బాక్సైట్ తవ్వకాల దుష్ప్రభావాల కారణంగా ధూళి,రసాయనాల వాడకం వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మ సంబంధిత సమస్యలు, జలవాయు మార్పులు తీవ్రతరం అవుతున్నాయని ఎంపీటీసీ బుజ్జిబాబు,గిరిజన సంఘం నేతలు సత్యనారాయణ ప్రశ్నించారు. గిరిజనులలో దీర్ఘకాలిక ఆరోగ్య ఇబ్బందులు పెరుగుతాయని,సామాజిక ప్రభావాల పరంగా,భూములు కోల్పోవడం వలన పంటలు, అటవీ ఉత్పత్తులు





వంటి జీవనోపాధి మూలాలు నష్టపోవడంపై గిరిజన కుటుంబాలు ప్రమాదంలో ఉన్నాయని సిపిఎం నేతలు విశ్లేషించారు.పెట్టుబడులు, ఉద్యోగాల వాగ్దానాలన్నీ భ్రమ మాత్రమేనని ప్రజలకు స్పష్టమైందన్నారు.అమరావతి ప్రభుత్వాలు పెద్ద కంపెనీలకు అనుమతులు ఇవ్వడం వల్ల స్థానికుల ఆందోళనలు తీవ్రవుతున్నాయని,ఇది ఆంధ్రప్రదేశ్ పరిస్థితిలో కూడా విశాఖ ఏజెన్సీ,మన్యం జిల్లాల్లో గిరిజనుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నదని సిపిఎం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రస్తావించినట్లుగా,2007 లో ఎన్ఎండిసియు కి బాక్సైట్ లీజుకు 33 ఏళ్ల కాలం ఇచ్చిన నిర్ణయం ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అనుకూలంగా లేదని పలు పర్యావరణ నిపుణులు కూడా అభిప్రాయపడ్డారు. అయితే,జీవోలు రద్దు చేసినప్పటికీ పర్యావరణ అనుమతుల రద్దు దానిపై ఇప్పటికీ వాటి పైచేయి నమోదు కాలేదని వారు అభ్యంతరకల్పించారు. సిపిఎం నాయకులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలపై కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు.సిపిఎం డిమాండ్ ప్రకారం,రాష్ట్ర ముఖ్య మంత్రి,ట్రైబల్ అడ్వైజరీ కమిటీ,గిరిజన శాఖ మంత్రి సమక్షంలో పర్యావరణ అనుమతులు అసెంబ్లీ నుండి తప్పక రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాలకొండ ఎంపీటీసీ బుజ్జిబాబు,గిరిజన సంఘం నాయకులు సత్యనారాయణ,ప్రభావిత గ్రామాల గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## స్వయం చాలక స్వర స్పందన వ్యవస్థ పై పి ఓ సమీక్ష సమావేశం

**చింతూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**



స్వయం చాలక స్వర స్పందన వ్యవస్థ పై చింతూరు ఐ టీ డీ ఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొఖ్వాల్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.చింతూరు డివిజన్ లోని నాలుగు మండలాలు ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులతో ఐ.టి.డి.ఏ. సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశములో ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నదని , ఎన్నో సౌకర్యములు కల్పించుచున్నదని అని వాటి అమలు తీరును ప్రభుత్వము ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా తెలుసుకొనుచున్నదని తెలిపారు.ప్రతి శాఖలోని ఐ వి ఆర్ ఎస్. ప్రశ్నల గురించి సూచించారు. ఐవి అర్ ఎస్ ప్రశ్నల పట్ల ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రతి ఉద్యోగి భాద్యతగా పనిచేయాలని, చేసే పనికి ఆధారాలు ఉండాలని, లబ్ది దారులకు ఎటువంటి అసౌకర్యము లేకుండా చూడాలని, ఎటువంటి అవకతవకలు జరగకూడదని, సక్రమంగా పనిచేయాలని లేనిచో వారి పై క్రమ శిక్షణ చర్యలు ఉంటాయని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఏ పి ఓ ఐ.టి.డి.ఏ.,రామతులసి, నాలుగు మండలాల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హస్తకళలు విక్రయించే మహిళల కోసం రెండు రోజులు శిక్షణ

**పాడేరు,ఫిబ్రవరి20, ప్రభాతవార్త**





పాడేరు ఐటిడిఏ మరియు గాయత్రి విద్యాపరిషత్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు సైన్స్ అండ్ టెక్నాలజీ గ్రవరన్మెంట్ ఆఫ్ ఇండియా సహకారంతో, షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు మరియు హస్తకళలు విక్రయించే మహిళల కోసం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రతిపాదించబడిందని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణలో సాంప్రదాయ హస్తకళలను ఆధునిక 3డీ ప్రింటింగ్ సాంకేతికతతో సమన్వయం చేసి, “బాంబూ ఫ్యూషన్“ ద్వారా గిరిజన మహిళలను సాధికారత కల్పిస్తూ, స్థిరమైన ఉపాధిని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని పీఓ తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 10వ తరగతి కనీస అర్హత కలిగిన 30 మంది ఎస్టీ మహిళలు మరియు హస్తకళలు విక్రయించే స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యుల కోసం మార్చి 9వ తేదీ 10వ తేదీలలో పాడేరు కాఫీ హౌస్ వద్ద రెండు రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు..అర్హత కలిగిన ఎస్టీ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు మరియు హస్తకళలు విక్రయించే ఎస్టీ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు తమ విద్యార్హత సర్టిఫికెట్ మరియు ఎస్టీ కుల ధృవపత్రాలను జతచేసి మార్చి 5వ తేదీ లోపు పాడేరు ఐటిడిఏ కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించాలని ప్రాజెక్ట్ అధికారి శ్రీ పూజ కోరారు.

## ఇంటింటా చెత్త సేకరణకు ఈఆటో లు

**పాడేరు,ఫిబ్రవరి : 20,ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా లోని , గ్రామ పంచాయతీల లో ఇంటింటా చెత్త సేకరణ నిమిత్తం స్వచ్ఛ భారత్ స్వచ్ఛంద్రలో భాగంగా, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి 4 ఈ ఆటోలు, 25 ట్రై సైకిల్లు జిల్లాకు వచ్చాయని వాటిని శుక్రవారం ఐటిడి ప్రాంగణంలో సహాయ కలెక్టర్ కె. సాహిత్ ,పాడేరు ఇన్చార్జ్ ఆర్డిఓ ఎంవిఎస్ లోకేశ్వరరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. లఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు గ్రామసచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి ఎస్ కుమార్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి జయప్రకాశ్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాల నివారణ లక్ష్యం

**హుకుంపేట, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:**



ప్రమాదాల నివారణ లక్ష్యమని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనిస్పెక్టర్ సాయి రమేష్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఎస్పీ డిటిఓ ఆదేశాల మేరకు పాడేరు అరకు జాతీయ రహదారి ఎన్ హెచ్ 516ఇ లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న జీపులను మరియు ఆటోలపై కేసు నమోదు చేశారు. అలాగే హెల్మెట్ ధరించిన వాహనదారులపై చలానా విధించారు. అదేవిధంగా వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం దుంబురుగూడా సంతలో ఆటో డ్రైవర్లు జీప్ డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ఆర్డిఓ లోకేశ్వరరావు

**పాడేరు,ఫిబ్రవరి20, ప్రభాతవార్త**



ప్రతి నెల మూడో శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ ను జిల్లాలో ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని పాడేరు ఇంచార్జ్ ఆర్డిఓ ఎమ్ విఎస్ లోకేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్‌లో కలెక్టరేట్ పరిపాలన అధికారితో కలిసి ఉద్యోగుల గ్రీవెన్స్‌ను నిర్వహించారు. వివిధ సమస్యలతో వచ్చిన రెవెన్యూ, సచివాలయ, ఇతర శాఖల ఉద్యోగుల నుంచి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించే విధముగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి రెవెన్యూ విఆర్ఓల ప్రమోషన్ల పై సమస్యను అధికారుల ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి కె. ప్రసాద రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యా ప్రమాణాల పరిశీలనకు బృందం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక సౌకర్యాలపై ఐ. టి. డి. ఏ వారి ఆదేశాలతో సుందర్రావు, గోపినాథ్, రమేష్, శిరీషా దేవి, లింగారెడ్డి, పాపారావు, ఉపాధ్యాయుల బృందం తనిఖీలను చేశారు. విద్యార్థినుల హాజరు, బోధన, రికార్డులు, టి. యెల్. యం., అన్ని సౌకర్యాలను శుక్రవారం ఉదయం 9 గం,, నుండి 4 గం,, వరకూ తనిఖీలు చేశారు. ఒక్కొక్క సబ్జెక్ట్ 90 ని, పరిశీలించారు. 3వ తరగతి నుండి 10వ తరగతి వరకూ 182 మంది విద్యార్థినుల ప్రగతిని చూసారు. ఈ నివేదిక జిల్లా జాయింట్ కలెక్టర్, డిడి వారికి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ సుందర్రావు, గోపినాథ్, రమేష్, శిరీషాదేవి, లింగారెడ్డి, పాపారావు, ప్రధానోపాధ్యాయులు శైలజ, లక్ష్మమ్మ, వినయ, శ్రీదేవి, ఆశ, దుర్గ, సత్యవతి, రత్నం, నారాయణమ్మ, పద్మ, హైమ పాల్గొన్నారు.

## బాబు వస్తే బాక్సైట్ వస్తుంది: భారత్ ఆదివాసీ పార్టీ

**గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**



బాబు వస్తే బాక్సైట్ వస్తుందని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుని ఉద్దేశించి వాఖ్యానించారు. మళ్లీ తెరపైకి బాక్సైట్ అనే కథనంపై రాజుబాబు స్పందిస్తూ గతంలో బాబు వస్తే జాబు వస్తుందని ప్రకటించుకున్న తెదేపా ఇప్పుడు బాబు వస్తే బాక్సైట్ వస్తుందని ప్రకటించుకోవాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పటినుండి ఏజెన్సీలో బాక్సైట్ గనులపై బాబు కన్ను పడిందని,కేంద్రప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న తెదేపా, జనసేన పార్టీల ఆదివాసీ నాయకులు ఆదివాసీలకు ఏమి చెబుతారని, మన్యంలో ఆరు బ్లాకుల్లో 615 మిలియన్ టన్నుల బాక్సైట్ ఉన్నదని, 1980లోనే బాక్సైట్ నిల్వల గురించి జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ఇచ్చినప్పటి నుండి ప్రభుత్వాలు బాక్సైట్ తవ్వాలని చూస్తున్నాయని, కొన్ని పార్టీలు1981, 82లలో కేడి పేటలో అల్యూమినియం ఫ్యాక్టరీ పెట్టాలని డిమాండ్ చేసాయని,పార్టీలు ముసుగులు కప్పుకొని వస్తుంటాయని, ఆదివాసీలు జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితిలలో పీసా గ్రామసభ తీర్మానాలు చేయవద్దని, బాక్సైట్ మైనింగ్ కోసమే కాదు మిని మైనింగ్ మీద కూడా గ్రామసభ తీర్మానాలు అనుకూలంగా చేయవద్దని, ఒక్కసారి గ్రామసభ తీర్మానం అయితే ఏమి చేయలేని పరిస్థితి వస్తుందని, ఉదాహరణకు చింతపల్లి మండలం తెరపల్లి గ్రానైట్ క్వారీ అని, అలాగే కొయ్యూరు మండలం బకులూరు రంగురాళ్ళ క్వారీ అని,త్వరలో జికె వీధి మండలం పెదవలస మండలం డొకులూరులో ప్రజాభిప్రాయసేకరణ జరగనుందని, ప్రజాభిప్రాయసేకరణలో గ్రామస్తులు వ్యతిరేకించాలి లేదంటే లేటరైట్ తవ్వకాలు జరుగుతాయని హెచ్చరించారు. మా ప్రభుత్వంలో ఎటువంటి మైనింగ్ తవ్వకాలు జరగవని అధికార కూటమి నాయకులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో భారత్ ఆది ఆదివాసీ పార్టీ నాయకులు పండా క్రిష్ణమూర్తి, అబ్బాయిరెడ్డి, వెంకటరెడ్డి, పోతురాజు, దొర పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు యూనిఫాయిడ్ సర్వే నమోదు చేయించుకోవాలి

**- దారెల సర్పంచ్ టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి**

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పరిధిలో గల ప్రతి ఒక్కరూ యూనిఫైడ్ సర్వే నమోదు చేయించుకోవాలని దారెల సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి. పాండురంగ స్వామి కోరారు. శుక్రవారం దారెల గ్రామంలో గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యూనిఫాయిడ్ సర్వే చేయించుకోవాలని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు రేషన్ కార్డు జాబ్ కార్డు గ్యాస్ బుక్, కరంట్ బిల్,సిద్ధం చేసుకొని పంచాయతీ కేంద్రం సచివాలయంలో కానీ తమ తమ గ్రామలలో సర్వే సిబ్బంది వచ్చి సర్వే నిర్వహిస్తారని అలాగే ఉద్యోగ, వ్యాపార దృష్ట్యా దూర ప్రాంతాలకు వెళ్లిన వారికి సమాచారం ఇచ్చి గ్రామంలో సర్వే చేయించుకునేలా చూడాలని కోరారు .యూనిఫాయిడ్ సర్వేలో నమోదు చేయించుకోనివారికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకలకు అనర్హులుగా ఉంటారని కాబట్టి ప్రతి ఒక్కరూ యూనిఫాయిడ్ సర్వే చేయించుకోవాలని ఆధార్ కార్డు రేషన్ కార్డు జాబ్ కార్డు గ్యాస్ బుక్, కరంట్ బిల్,వంటి ఆధారాలు పట్టుకుని సర్వే చేయించుకోవాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చవితియా గోపాలం తదితరులు గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 11వేలు అందజేత

**కొయ్యూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**



మండలంలోని రేవళ్ల పంచాయితీ, రేవళ్ల గ్రామానికి చెందిన ఏ ఎస్ ఆర్ హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు మరొకసారి తమ ఉధారతాభావాన్ని చాటుకున్నారు. పోలవరం జిల్లా, అడ్డతీగల మండలం, బందమామిళ్ళు గ్రామస్తుడైన జర్త లక్ష్మణరావు (35) అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల కేజీహెచ్‌లో మృతి చెందాడు. దీనితో కుటుంబ సభ్యుల ఆర్థికపరిస్థితులు దయనీయంగా మారిపోయాయి. దీనిని దృష్టిలో పెట్టుకున్న రేవళ్ల గ్రామానికి చెందిన ఎస్సార్ హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ తరుపున రూ.11వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం గా అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, నిర్వాహకులు జన్ని నాగేంద్ర, బొంకు రాజకుమార్, వ్యాసం సాయిరాం, నీలి చిన్న, వైయస్సార్ కమిటీ యువత, మరియు గ్రామ పెద్దలు బూరుగు కుశల, పాగి రామారావు, బస నాగేశ్వరరావు, మాదాసు సత్యనారాయణ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా ట్రస్ట్ నిర్వాహకుల మానవతా దృక్పథాన్ని, సేవా భావాన్ని, ఉదారత గుణాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## ఉపాధి పనులు ఉపయోగకరంగా ఉండాలి: ఎంపిడిఓ

**కొయ్యూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు ఒకవైపు కూలీలకు ఉపాధి చూపించే విధంగా, మరోవైపు గ్రామంలో సామాజికంగా ఉపయోగ పడేలా ఉండాలని కొయ్యూరు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఆయన మండలంలోని బకులూరు పంచాయతీ, అంకంపాలెం గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు, ఉపాధి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. గ్రామాలలో ఉపాధి పనులు సక్రమంగా సకాలంలో గుర్తించగలిగితే కూలీల వలసలను పూర్తిగా నివారించవచ్చునని ఆయన అన్నారు. కార్యక్రమంలో బకులూరి సర్పంచ్ పొట్టిక శ్రీనివాస్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## బస్సు షెల్టర్ నిర్మాణ పనులను పరిశీలించిన వైసిపి నేత మూర్తి

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం వనగుమ్మ పంచాయతీ పర్యాటక ప్రాంతం డుడుమాలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మిస్తున్న బస్సు షెల్టర్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వైసీపీ యువజన విభాగం జిల్లా నేత జెవివిఎన్ మూర్తి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు షెల్టర్ నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నా యని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. రూ.5 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఈ బస్సు షెల్టర్ పెయింటింగ్స్ పనులు మిగిలి ఉన్నాయని వాటిని కూడా పూర్తిచేసి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర చేతుల మీదగా ప్రారంభించబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక్కడకొచ్చే పర్యాటకులు బస్సు షెల్టర్ అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర బస్సు షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

## పీఎం జన్మన్ లబ్ధిదారులకు బకాయి బిల్లులు చెల్లించాలని జేసీకు వినతి

**డుంబ్రిగుడ: ఫిబ్రవరి: 20: (ప్రభాతవార్త)**



పిఎం జన్మన్ 2.0 ల్లో సర్వే చేసి నగృహల లబ్దిదారులకు బకాయి బిల్లులు చెల్లించాలని అల్లూరి జిల్లా కేంద్రంలోని ఐటీడీఏ లో శుక్రవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు వినతి. సమర్పించడం జరిగిందని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తామర్ల. సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. డుంబ్రిగుడ మండలం సాగర పంచాయతీ బలియగు డ పివిటిజి గ్రామంలో 2.0 సర్వేలో 9మంది పిఎం జన్మన్ గృహ లబ్దిదారులకు బేస్ మెంట్ మరియు వివిధ దశల్లో గృహ లు నిర్మాణాలు చేసి ఉన్నారని, లబ్దిదారులకు బిల్లు లు సహకాలం అందకపోవడంతో గృహ నిర్మాణ లు అసంపూర్తిగా నిలిచిపోయా అన్నారు. 2.0ల్లో సర్వే చేసిన గృహ లబ్దిదారులకు బకాయి బిల్లులు వెంటనే చెల్లించి పివిటిజి గిరిజన ఇళ్ల నిర్మాణాలకు తోడ్పాటు ఇవ్వాలని ఆయన వినతిలో కోరినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులకు. బురిడీ.శ్రీను.రాధ. జినో. గిరిజన సంఘం నాయకులు పి. డొంబు. కె.దాసు.పి.మోహన్ దాస్ కె.సద్దు. పాల్గొన్నారు.న్థి...

## భద్రతపై విద్యార్థులకు అవగాహన: ఎస్ ఐ ఎల్ సురేష్

**డుంబ్రిగూడ: 20: ఫిబ్రవరి: (ప్రభాతవార్త)**



సైబర్ నేరాలపై రోడ్డు ప్రమాదాల నివారణ పై మండలంలోనిఅరకు ప్రభుత్వ హైస్కూల్ లో శుక్రవారం స్థానిక ఎస్సై ఎల్. సురేష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సే నో టు డ్రగ్స్, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు. అదేవిధంగా రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థిని, విద్యార్థుల పరీక్షలలో విద్యార్థులందరూ శ్రద్ధతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఎస్సై ఆకాంక్షించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సైబర్ నేరాలకు మోసపోకుండా ఉండాలని తెలియపరచడమైనదని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సొంత నిధులతో గ్రామాల్లో సిట్టింగ్ బల్లల ఏర్పాటు

**గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**



దామనపల్లి పంచాయతీ సర్పంచ్ కే. రామకృష్ణ తన సొంత నిధులతో పంచాయతీ సచివాలయం మరియు గ్రామాల్లో సిట్టింగ్ బల్లలను ఏర్పాటు చేయించారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది.ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలు ఒకచోట చేరి మాట్లాడుకునేందుకు, పరస్పర విషయాలు పంచుకునేందుకు ఈ సిట్టింగ్ బల్లలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అలాగే పంచాయతీ సచివాలయానికి వివిధ సేవల కోసం వచ్చే ప్రజలు వేచి ఉండే సమయంలో ఇబ్బంది పడకుండా సౌకర్యంగా కూర్చునేందుకు వీలు కల్పించడమే తన ఉద్దేశమని చెప్పారు.గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ బల్లలు ప్రజలకు ఉపయుక్తంగా మారనున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## పన్ను బకాయి దారులపై చర్యలు జోనల్ కమిషనర్ చక్రవర్తి

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 20 :(ప్రభాతవార్త)**



మహా విశాఖ నగరపాలక సంస్థ (జివిఎంసి) అనకాపల్లి జోన్ పరిధిలో ఇంటి పన్ను, కుళాయి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిదారులపై చర్యలు ప్రారంభించామని జోనల్ కమిషనర్ చక్రవర్తి తెలిపారు. రెవెన్యూ అధికారులు రమణ, ఉగ్గిన శ్రీను తదితరులతో కలిసి శుక్రవారం ఆయన పట్టణంలో పర్యటించారు. బకాయి దారుల నివాసాలకు వెళ్లి కొళాయి కనెక్షన్లను కట్ చేయించారు. జప్తు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభించామన్నారు. ముందుగా పన్ను బకాయిదారులకు జప్తు నోటీసులను అందజేస్తున్నామన్నారు. కుళాయి కనెక్షన్లు కట్ చేస్తున్నామన్నారు. అనకాపల్లి జోన్ పరిధిలోని ఇంటి, కుళాయి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ

**అనకాపల్లి ఫిబ్రవరి 20 ;(ప్రభాత వార్త)**



శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల శుక్రవారం213వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగినది. దేవాలయ అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్యనారాయణ శాస్త్రి , వేదవిదులైన పండితులచే నిర్వహించారు. ఈ ఉంజల్ సేవలో మళ్ల అప్పారావు రఘురాజ్ అరుణ దంపతులు, కరక సతీష్, పర్ధ పవన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో రెండు బస్సులు ఢీ...

**- ప్రయాణికుడి చేతికి తీవ్ర గాయాలు..అందుబాటులో లేని అంబులెన్స్లు..ఆటోలో తరలింపు**

**ఎలమంచిలి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**





పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లోని రెండు బస్సులు ఢీకొన్న సంఘటన బస్సులో ప్రయాణికునికి చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. బస్టాండులోని వెనకకు తీసుకున్న బస్సు ప్రక్కనే ఉన్న మరో బస్సు వెనుకవైపు ఢీకొండంతో మరో బస్సులోని వెనకవైపు కూర్చున్న ప్రయాణికుడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రయాణికున్ని పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించడానికి అంబులెన్సులు సకాలంలో రాకపోవడంతో ఆటోలోని తరలించే పరిస్థితి నెలకొంది. పట్టణంలోని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆంబులెన్సులు అందుబాటులోకి రాకుండా ఉండడం షరా మామూలుగానే ఉంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్ కు డ్రైవర్ లేకపోవడం, ఉన్న అంబులెన్స్లు సకాలంలోకి రాకపోవడం తరచూ జరుగుతున్న సంఘటనలు. ఇప్పటికైనా ఉన్నతి అధికారులు స్పందించి ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ కి డ్రైవర్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నారు.

## అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు ప్రజల సంపద దోపిడీ

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే వి సత్యనారాయణ**

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 20 :(ప్రభాత వార్త)**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో ప్రజల సంపదను దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతున్నారని సిపిఐ సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జే వి సత్యనారాయణ ఆరోపించారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు అనకాపల్లి మాజీ శాసనసభ సభ్యులు కోడుగంటి గోవిందరావు 12వ వర్ధంతి సందర్భంగా పరిశ్రామికభివృద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు అనే అంశం పై సిపిఐ జిల్లా కార్యదర్శి రాజన్న దొరబాబు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సదస్సుకి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జె.వి సత్యనారాయణ మూర్తి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రామిక అభివృద్ధి పేరుతో ప్రజల సంపదను దోపిడీ చేసి కారుచౌకగా కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారు. అందులో భాగంగానే ఎన్నో పోరాటాలు ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు అని అన్నారు. వీటివల్ల కార్మికుడి కష్టాన్ని దోచుకోవడమే కాకుండా ప్రజల సంపదను కూడా ప్రజలకు అందకుండా చేసే పరిశ్రమకభివృద్ధి దేనికోసం అని అన్నారు. ఎంతో విలువైన భూములను 99 పైసలు కి లీజుకి ఇవ్వడమే కాకుండా పరిశ్రమలు పెట్టుకోవడానికి పలు సదుపాయాలు కల్పించడమే కాకుండా పన్నులు కూడా రాయితీలు ఇచ్చి కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేస్తున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని అన్నారు.ఈ సదస్సులో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ,జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు జగ్గారావు , పరమేశ్వరి,డి .సి.హెచ్. క్రాంతి,గురుబాబు, ఫణీంద్ర కుమార్, రాధాకృష్ణ, మండల సమితి సభ్యులువియ్యపు రాజు, సత్తిబాబు, వేముల కన్నబాబు, తాకాసి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## నూతన తరగతి భవనం ప్రారంభం

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ లో నూతన తరగతి గది భవనాన్ని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ శుక్రవారం ప్రారంభించారు. గతకొంతకాలంగా తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న దృశ్యాలను చూచి గ్రామ పెద్దలు, పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు ఆర్థిక సహకారంతో ఒక శాశ్వత తరగతి గదిని నిర్మించారు. హెచ్.ఎం.ఎస్ జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ త్వరలోనే మంత్రి దృష్టికి పాఠశాల పరిస్థితిని వివరించి మరికొన్ని తరగతిగదులు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం, గ్రామపెద్దలు బషీర్, తదితరులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పవిత్ర స్థలాల్లో మాంసం విక్రయాలు జరపరాదు

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త);**



పవిత్రమైన దేవాలయాలు సమీపంలో మాంసం విక్రయాలు జరపరాదని కోరుతూ హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనకాపల్లి పట్టణంలోని కుంచ వారి వీధిలో ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వర స్వామి దేవాలయం ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న హలీం (మాంసాహార) విక్రయాలపై హిందూ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు, స్థానిక భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ దేవాలయానికి ఆనుకుని ఉన్న ప్రదేశంలో మాంసం విక్రయాల కార్యకలాపాలు కొనసాగడం వల్ల స్థానిక భక్తులు ప్రజల్లో ఆవేదన పెరుగుతోందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో దేవాలయాల పరిసర ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షులు ఎన్. తాతాజీ, శ్రీ కాళహస్తి, ఇస్కాన్ ప్రతినిధి. ప్రేమదాస్, హిందూ జన జాగృతి సమితి ప్రతినిధి జె. జనార్దన్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, ఆర్ఎస్ఎస్ నగర అధ్యక్షులు విల్లూరి. శ్రీనివాసరావు, స్థానిక వ్యాపారాలు, కార్యకర్తలు, కుంచ వారి వీధి నివాసితులు భక్తులు పాల్గొన్నారు.

## కోవిడ్ బిల్లులు చెల్లించండి

**- పాడేరు ఐటీడీఏ పివోను కలసిన సీసీటీ ట్రస్ట్ ఛైర్మన్ రవికుమార్ పెనుమాక**

**పాడేరు,ఫిబ్రవరి20, ప్రభాతవార్త**



2019 కోవిడ్ బిల్లులు చెల్లించండి అని చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి తిరుమణి శ్రీ పూజ ని పాడేరు ఐటీడీఏ కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలసి వినతిపత్రం అందించారు,ఈ సందర్భంగా అయన 2019 జూలై 15 నుండి ఆగస్టు 5వరకు పాడేరు వైటీసీ కుమ్మరి పుట్టు లో కరోనా సోకిన వారికి కోవిడ్ కేర్ సెంటర్లో మూడు పూటలా భోజనం స్నాక్స్ మినరల్ వాటర్ ఏర్పాట్లు భోజన వసతి కల్పించిన తమ సంస్థకు ఇప్పటివరకు బిల్లును చెల్లించలేదని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స సలిజామల వెంకటేశ్వరన్ ఆదేశాల మేరకు తాము డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి విజయ్ కుమార్, అప్పటి ఏటిడబ్ల్యు ఓ రజిని పర్యవేక్షణ లో సౌకర్యాలు చేశామ అని ఆరు ఏళ్ళు అయినా గత ప్రభుత్వం కాలం లో బిల్లు కోసం ఐటీడీఏ చుట్టూ తీరిగినా బిల్లు ఎందర్స్మెంట్ ఇచ్చి కాలం గడిపారని వినతిపత్రం ఇచ్చినట్టు అయన తెలిపారు,ఇప్పటికైనా కోవిడ్ బిల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు, అదేవిదంగా తమకు ఐటీడీఏ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం కుడా ఇవ్వకుండా పక్క జిల్లా వారికీ ఇచ్చారని రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక ఎన్జీఓ లకు అవకాశం ఇమ్మని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిణి తిరుమణి శ్రీపూ జకోరామని ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పేర్కొన్నారు.

## గంజాయి జోలికి వెళితే జైలు జీవితం.. ఎస్.ఐ చినబాబు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవా ర్త**



గంజాయి జోలికి వెళ్లితే జైలు జీవితాన్ని గడపాల్సి వస్తాదని జడ్డంగి ఎస్. ఐ. చినబాబు అన్నారు. శుక్రవారం మారేడుబాక పంచాయితీ జి.శరభవరం గ్రామంలో ఎస్ఐ. చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ మాట్లాడుతూ గంజాయి సాగు,అమ్మడం,రవాణా, ప్రోత్సాహించడం కూడా నేరమని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలు, మహిళలపై నేరాల నివారణ, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మహిళలపై వేధింపులు జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసాల విషయంలో ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని హెచ్చరించారు. ప్రజలు-పోలీసుల సహకారంతో నేరరహిత సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. ప్రజా సంక్షేమమే పోలీసులు ధ్యేయమని చినబాబు అన్నారు. సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీజీ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

**నర్సీపట్నం,ఫిబ్రవరి 20,ప్రభాతవా ర్త**



నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదువుతున్న విద్యార్థులు ఈరోజు అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం లో ఉన్న లోటస్ బొటానికల్ ఎల్.ఎల్.పి 27తి,39ఏ సెజ్ ఫార్మా కంపెనీని విజిట్ చేయడం జరిగింది. ఆ కంపెనీలో ఉన్నటువంటి ప్రొడక్షన్ డిపార్ట్మెంట్, క్యూసి డిపార్ట్మెంట్ అందులోనూ ముఖ్యంగా హెచ్ పి ఎల్ సి గురించి, అలాగే క్యూ ఏ డిపార్ట్మెంట్, వాటర్ ప్యూరిఫికేషన్ డిపార్ట్మెంట్లను సందర్శించడమే కాకుండా విద్యార్థిని విద్యార్థులకు వాటి గురించి అక్కడ ఉన్నటువంటి మేనేజ్మెంట్ బృందం చక్కగా వివరించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు తమ చదువులో భాగంగా ప్రయోగాత్మకంగా వాటిని చూసి నేర్చుకోవడం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో కళాశాల ఎప్పుడూ విద్యార్థులకు సపోర్టుగా ఉంటుందని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు తెలిపారు. ప్రతి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు కూడా బొటానికల్ టూర్ అలాగే హిస్టారికల్ టూర్ లు కూడా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. విద్యార్థులు కళాశాలలో నాలుగు గోడల మధ్య చదవడం మాత్రమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో వారు ఇంకా ఉత్సాహంగా చురుకుగా నేర్చుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందులో ఎం ఎస్ సి ఆర్గానిక్ కెమిస్ట్రీ టీచింగ్ స్టాఫ్ ఎం.లోవరాజు, కే. రమణమ్మ, పి.రాజాలు పాల్గొన్నారు.

## సాగర సంగ్రామ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**నర్సీపట్నం,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**



ఈ నెల 22న విశాఖపట్నంలో సాగర సంగ్రామ దీక్ష జరగనుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు డీ.గోపినాథ్ తెలిపారు. శుక్రవారం ఈ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం గోపినాథ్ మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగుల హక్కుల సాధన కొరకు ఏపీసీపీఎస్ఈఏ ఈ సాగర సంగ్రామ దీక్ష కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు. ఈ దీక్షలో పీఆర్టీయూ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కురచ రమణ, నర్సీపట్నం మండల అధ్యక్షులు కె.వరహాలనాయుడు, జిల్లా ట్రైబల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ధర్మరాజు పాల్గొన్నారు.

## ఈ నెల 24న నర్సీపట్నంలో జాబ్ మేళా

**- రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి గోవిందరావు**

**నర్సీపట్నం,ఫిబ్రవరి 20,ప్రభాతవా ర్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా స్థానిక రిషి డిగ్రీ కళాశాల నందు ఈ నెల 24న సుమారు 17 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఎన్.గోవిందరావు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు 10వ తరగతి, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, పిజి వరకు చదువుకొని18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు పాల్గొనవచ్చునన్నారు. కావున ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు 35 తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్తోతో పాటుగా ఎక్కువ రెస్యూమేలు, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్సతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశానికి హాజరు కావాలని చెప్పారు.మరిన్ని వివరాలకు 9014765287, 900009227

## చెట్టుపల్లిలో లేగ దూడల ప్రదర్శన

**నర్సీపట్నం,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం చెట్టుపల్లి పశువుల ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం లేగ దూడల ప్రదర్శన కార్యక్రమంను పశువైద్య బృందం, కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి మాట్లాడుతూ గ్రామాలలో వ్యవసాయంతో పాటు పాడి పశువుల పోషణలోనే ఎక్కువమంది జీవనాధారం సాగిస్తుంటారన్నారు. పశుపోషణ లో మెలకువలు వ్యాధి నిరోధక టీకాలు ఆయా వయసులను బట్టి పోషకాహారం ఏ విధంగా అందించాలనే విషయాలను పశువైద్య నిపుణుల సూచనలు పాటించాలన్నారు. పశువైద్యాధికారులు మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు గ్రామంలో ఈ లేగ దూడల ప్రదర్శనను నిర్వహించామన్నారు. ఆహ్లాదకరమైన పోటీతత్వం పెంచేటందుకు ఆరోగ్యవంతమైన లేగ దూడలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేయడం జరిగిందన్నారు. అనంతరం నులిపురుగుల మందులను అందజేసి పాడి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజాల సూరిబాబు, వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, మట్ట సతీష్, మోపాడ సత్యప్రసాద్, పశు వైద్య శాఖ అధికారులు సిబ్బందితో పాటుగా పాడి రైతులు పాల్గొన్నారు.

## జిల్లా రిజిస్టర్‌గా పదోన్నతి పొందిన నరసింహమూర్తికి సత్కారం

**(నక్కపల్లి/ అడ్డు రోడ్డు ప్రభాతవార్త)**



జిల్లా రిజిస్టర్ గా నక్కపల్లి రిజిస్టర్ గా పనిచేస్తున్న చెన్న నరసింహామూర్తి కి జిల్లా రిజిస్టర్‌గా బాధ్యతలు చేపట్టడం అల్లూరు జిల్లాకు పోస్టింగ్ రావడం పట్ల సబ్ రిజిస్టర్ కార్యాలయ వర్గాలతో పాటు డాక్యుమెంట్ రైటర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసింహామూర్తిని డివివి మురళీకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ సిలార్ మాట్లాడుతూ ఒక ఉత్తమమైన అధికారి దగ్గర పనిచేసేమనీ సంతోషం నక్కపల్లి నుంచి పదోన్నతి పొందడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవర రమణాచార్యులు, కుమార్, వెంకట్, బొంతు రాజు, నూకరాజు తోపాటు పలువురు దస్తావేజులేఖరులు ఉన్నారు.

## మరణాలపై వైద్య శిబిరాలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



మారేడుబాక పంచాయతీ, ఊర్లకులపాడు గ్రామంలో ఈ నెలలో కోసూరి బాలమ్మ (59), చింతపల్లి కామరాజు (32) కిడ్నీ సమస్యతో మరణించడంపై శుక్రవారం జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సరిత ఆదేశాలతో వైద్య శిబిరం నిర్వహించారు. రాజవొమ్మంగి యంపిడిఓ లోకుల యాదగిరిశ్వరరావు, సర్పంచ్ ఆదిరాజుల పర్యవేక్షణలో త్రాగునీటి శాంపిల్స్ ను సేకరించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్వేతా మాట్లాడుతూ 2024 26 సంవత్సరం మధ్యలో 9 మంది కిడ్నీ సమస్యతో చనిపోయారని రికార్డుల ద్వారా గుర్తించామన్నారు. గ్రామంలో 185 కుటుంబాలలో 701 జనాభా ఉన్నారన్నారు. 52 మంది నుండి వైద్య పరీక్షలను చేసి, 47 మంది నుండి కిడ్నీ పరీక్షలకు రక్త నమూనాలను తీసుకున్నామన్నారు. వారం రోజులు వైద్య శిబిరాలు, 30 సంవత్సరాలు దాటిన వారి నుండి రక్త సేకరణ చేస్తామన్నారు. హెచ్ బి తక్కువ, బిపి కేసులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, డాక్టర్ దేవిడ్, డాక్టర్ శ్వేత, డాక్టర్ నాగార్జున, యంపిహెచ్ఇఓ గొడుగు నాగవాసు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, హెల్త్ అసిస్టెంట్లు కంచెం శ్యామ్యూల్, కోన్ల రాజబాబు, సింగిరెడ్డి పద్దరాజు పాల్గొన్నారు.

## మిరియాల దిగుబడి లేక రైతుల డీలా

**గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**



అత్యంత ప్రాధాన్యం ఇచ్చే మిరియాల దిగుబడి ఈ ఏడాది తగ్గింది. కొనుగోలు ధర బాగున్నా దిగుబడిలేక రైతులు ఏ.పీ.ఎఫ్.డీ.సీ దిగాలు చెందుతోంది. జిల్లా వ్యాప్తంగా గిరిజన రైతులు లక్ష ఎకరాల్లో కాఫీ పంట సాగు చేస్తున్నారు. ఈ కాఫీ తోటల్లో అంతర పంటగా మిరియాలు సాగు చేపడుతున్నారు. ఏపీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో సుమారు 4వేల హెక్టార్లలో మిరియాలు సాగు చేస్తోంది. ఒక్క అర్వినగర్ డివిజన్ పరిధిలోనే 2 వేల హెక్టార్లలో పంట సాగు చేస్తున్నారు. గత ఏడాది ఈ డివిజన్ లో 20 టన్నుల మిరియాలు దిగుబడి వచ్చింది. గిరిజన రైతులు సుమారు 80వేల టన్నుల వరకు దిగుబడి సాధించారు. అయితే ఈ ఏడాది అందులో సగం కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. వర్షాభావ పరిస్థితులు, ఒక ఏడాది బంపర్ గా కాస్తే మరో ఏడాది తక్కువ కాపు రావడమే కారణమని అధికారులు, రైతులు చెబుతున్నారు. దిగుబడి తగ్గడంతో కొనుగోలు ధర పెరిగింది. మంచి ధర ఉన్నా దిగుబడి లేక రైతులు, ప్రభుత్వ రంగ సంస్థలు దిగాలు చెందుతున్నాయి.

## ఘనంగా ముగిసిన 30 రోజుల ఆత్మరక్షణ కార్యక్రమం

**అరకులోయ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం పిఎం ఉష కార్యక్రమం లో భాగంగా 30 రోజుల ఆత్మరక్షణ కార్యక్రమాన్ని చీఫ్ ఇన్స్ట్రక్టర్ మరియు ఎగ్జామినర్ కరాటే శిక్షకుడు బాకూరు.పాండురాజు ఆధ్వర్యంలో 30 రోజుల శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అరకులోయ నియోజకవర్గ ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ ఎస్. దొన్ను దొర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు మారుతున్న కాలానుగుణంగా అమ్మాయిలు ఇంటికి పరిమితం కాకుండా బయటకొచ్చి కూడా పని చేయాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు కూడా ఆత్మ రక్షణ కార్యక్రమాన్ని నేర్చుకొని ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి.చలపతిరావు మాట్లాడుతూ పి ఎం ఉష లో భాగంగా మహిళా విద్యార్థుల సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం ద్వారా పిల్లల్లో ఆత్మ రక్షణ మీద ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే మంచి కార్యక్రమని, ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసినందుకు మరియు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కే.భరత్ కుమార్ నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.శశి కుమార్ , ఎన్ ఎస్ ఎస్ పి ఓ కె.బాలరాజు , డాక్టర్ కె.స్వర్ణలత, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎల్.జ్యోతి, కోఆర్డినేటర్ సిహెచ్.రక్షిత మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రైతులకు కంగారుపడొద్దు: జిసిసి,మ్యాక్స్ డైరెక్టర్ అడపా విష్ణుమూర్తి

**గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 20(ప్రభాతవార్త)**



కాఫీ రైతులు తొందరపడి కాఫీ గింజలను నష్టానికి అమ్ముకోవద్దని జీసిసి మరియు ఐటీడీఏ మ్యాక్స్ డైరెక్టర్ అడపా విష్ణుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కాఫీ ధరలు అంతర్జాతీయ మార్కెట్లో తగ్గటం సహజమే అని,ధరలు పెరుగుదల తరుగుదల సహజమే కనుక రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,మన గిరిజన ప్రాంతంలో పండించే కాఫీ అంత సేంద్రియ పద్ధతిలో పండిస్తున్నాము కాబట్టి మార్కెట్లో మన కాఫీ కి డిమాండ్ ఉంటుందని ఆయన అన్నారు. గిరిజన సహకార సంస్థ ద్వారా కిలో 270 రూపాయలు చొప్పున కొనుగోలు చేసే ప్రక్రియ త్వరలో జరుగుతుందని, ఉన్నత అధికారులతో మాట్లాడటం జరిగిందని అన్నారు. ప్రస్తుతం కాఫీ ఏ ఏరియాలో ఎంత నిలువ ఉందో సర్వేచేయడం జరుగుతుందని త్వరలోనే కొనుగోలుచేయడం జరుగుతుందనివిష్ణుమూర్తి తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించక ప్రమాదాలు.. ఎస్.ఐ.

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాత వా ర్త**



జాతీయ రహదారి పై పాటించాల్సిన భద్రతా నియమాలను పాటించపోవడం వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రాజవొమ్మంగి ఎస్.ఐ శివకుమార్ అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగిలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో బాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ. మాట్లాడుతూ కొత్తగా వేస్తున్న 516ఈ జాతీయ రహదారిపై గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు జాతీయ రహదారి నియమాలు తెలియకపోవ డంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయ న్నారు. ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని ఎస్. ఐ.కోరారు.

## పట్టణంలోని పేన్ చెరువు సమీపంలో కొండ వద్ద అనధికారిక గ్రావెల్ తవ్వకాలు...

**ఎలమంచిలి ,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**





పట్టణంలోని పేన్ జెరువు సమీపంలోని కొండను కొంతకాలంగా అనధికారకంగా తవ్వి వేస్తున్న రెవెన్యూ సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. శుక్రవారం యధావిధిగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతుండడంతో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందడంతో అధికారులు వస్తున్నారన్న సమాచారంతో జెసిబి మిషన్ వదిలేసి పరారైన డ్రైవర్. కొండను అక్రమంగా తవ్వుతున్నారన్న సమాచారాన్ని ఆర్ఐ ని చరవాణిలో సంప్రదించగా తాము రాత్రి 8:30 సమయంలో సమాచారం వచ్చిందని అక్కడికి వెళ్లేసరికి జెసిబి మిషన్ ఒకటే ఉన్నదని తెలిపారు. దీనిపై శనివారం ఉదయం సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు.

## విద్యార్థులకు స్వీయ రక్షణపై శిక్షణ.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలో చినదొడ్డిగల్లు హైస్కూల్ లో చిన్నారులకు స్వీయరక్షణ పై శిక్షణా కార్యక్రమాలను చేపడుతున్నట్లు హెచ్.ఎమ్.వి.బాలాజీ తెలిపారు.ఇటీవల రాష్ట్రప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రాణిలక్ష్మీ బాయి ఆత్మ రక్షణ శిక్షణా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో 6 నుండి 9 వరకు చదువుతున్న ఆడపిల్లలకు కరాటే నేర్పించుటకు గాను ఇద్దరు శిక్షకులను నియమించడం జరిగినదన్నారు. సమగ్ర శిక్షా వారి ఆధ్వర్యంలో జరూగుతున్న ఈ కార్యక్రమంలో నేడు 126 మంది బాలికలకు స్వీయరక్షణలో శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎమ్ వి.బాలాజీతో పాటు కరాటే శిక్షకులు రాజేష్,సతీష్ ఉపాధ్యాయులు వై.వి.రమణ,షైనాజ్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంతబొమ్మాళి మండల సమావేశం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమా వేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీ ఓ జయంత్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సమా వేశ మందిరంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి గౌరవ సభ్యులు తప్పకుండా హాజరు కావాలని అయన కోరారు. అలాగే మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీఓ సూచించారు. అధికారులు ఎవరైనా హాజరు కాకపోతే క్రమశిక్షణ చర్యలు కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ఆయన తెలిపారు.

## గ్రామస్తులకు అన్నదానం కార్యక్రమం



కంచిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం గ్రామంలో గల శ్రీ షిర్డీ సాయి బాబా 18వ వార్షి కోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు మరియు ఆలయ ధర్మకర్త, నిర్మాణ దాత ముప్పినేటి లోకనాథం, సుభద్ర దేవి దంపతులు ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు. ఉదయం 6గంటలకు షిర్డీ సాయి బాబా విగ్రహం నకు పాలాభిషేకం, జలాభిషేకం, పంచామృతాభిషేకం, అనంతరం బాబాకి అలంకరణ, విశేష పూజలు, హోమం కార్యక్రమం పండితులు కందాల సాయికుమార్ శర్మ నిర్వహించగా, మహిళా మణులచే కుం కుమ పూజ కార్యక్రమం మరో ప్రధాన అర్చకులు మణిపంతులు నిర్వహించారు. భక్తులకు, గ్రామస్తు లకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సాయిబాబా విగ్రహంను గ్రామమంతా పల్లకిలో యాత్ర చేస్తూ, సాంస్కృతిక కార్యక్రమంలలో భాగంగా బూరగాం గ్రామానికి కప్ప మోహిని, పనపాన నీలవేణి ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శన, జలంత్ర మాణిక్యపురం గ్రామస్తులచే గోష్టి కార్యక్రమం నిర్వహించారు. బూరగాం, పాలవలస, సోంపేట భజన మండలిచే భజన కార్యక్రమం, భజన భక్తులకు, కోలాటం గురువు డి.గణేష్, గోష్టి గురువు గోవిందరావుకు సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ ముఖ్యకార్య నిర్వహణ అధ్యక్షులు రత్నాల కృష్ణారావు, పిల్లల లింగరాజు, మద్దు సర్వేశ్వరరావు, కప్ప మీనారావు, గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్, సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు, ఎంపీటీసీ ప్రతినిధి మద్దు వెంకట రావు,మద్దు వెంకటేశ్వర రావు, బద్రి నాగేశ్వర రావు మద్దిల భీమారావు మాస్టిల మన్మథ రావు, మందపాటి శ్రీనివాస రావు, ఆశపు ముకుందరావు, తెలుకల సంతోష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవంలో అద్భుతమైన విద్యుత్ అలంకరణను బ్రహ్మ సౌండింగ్, లైటింగ్ అధినేత గేదేల అప్పన్న అందించారు.

## సాగర సంగ్రామ దీక్షను విజయవంతం చేయండి

### ఏపీ సిపిఎస్ ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు పిలుపు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సిపిఎస్ ఉద్యోగుల హక్కుల సాధన కొరకు ఈ నెల 22న విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏపీ సీపీఎస్ ఇఏ తలపెట్టిన 'సాగర సంగ్రామ దీక్షను' విజయవంతం చేయాలని ఏపీ సిపిఎస్ ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు పిలువు నిచ్చారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, సంతబొమ్మాళి వద్ద పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ఓపిఎస్ అమలు మరియు ఇతర సమస్యల పరిష్కారం దిశగా చర్యల ప్రక్రియ ప్రభుత్వం ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ తమ్మినాన చందనరావు, బలగ వెంకట్రావు, సనపల రాంబాబు, శివప్రసాద్, రామకృష్ణ, జోగారావు, ప్రమీల, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ఏజీపీగా 'పైడి' నియామకం.. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన 'పైడి'

ఆమదాలవలస, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వం న్యాయవాది (ఏజీపీ)గా సీనియర్ న్యాయ వాది పైడి వరహా నరసింహులును నియమిస్తూ ఉత్తర్వులు శుక్రవారం వెలువడ్డాయి. న్యాయవాది పైడి వరహా నరసింహు లు 36 సంవత్సరాలుగా న్యాయ వాదిగా సేవలు అందిస్తూ వస్తున్నారు. సివిల్ క్రిమినల్ కేసుల్లో పట్టున్న న్యాయ వాదిగా గుర్తింపు పొందారు. ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంకుల న్యాయ సలహాల దారుగా సేవలందిస్తున్నారు. గత టీడీపీ హయాంలో మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్‌గా పని చేశారు. పలుమార్లు ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేశారు. ఈయన స్వగ్రామం మండలం లోని కట్యాచారులపేట కాగా, ఆమదాలవలస పట్టణంలో స్థిరపడ్డారు. ఈయన చేసిన సేవలకు గాను ప్రభుత్వం గుర్తించి ఏజీపీగా ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. న్యాయవాది వరహా నరసింహులు ఏజీపీగా నియామకానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఏజీపీగా పైడి వరాహా నరసింహులు నియామకం పట్ల సీనియర్ న్యాయవాదులు సాదు ధనుం జయరావు, చాపర రమేష్, తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని గీత, మాజీ బోర్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి భాయ్, హనుమంతు ప్రసాదరావు, కె.వి.రమణమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపు సత్యనారాయణ, న్యాయవాదులు బి.సీతారాం జి.ప్రభాకరరావు, బొనిగి రమణ, తమ్మినేని అన్నం నాయుడు, మాజీ ఏజీపీ సీపాన గోవిందరావు, సనపల ప్రసాదరావుతో పాటు పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం

ఆమదాలవలస, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరిం చుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు మేరకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు మొదల వలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, అన్నారు. ఆమదాలవలస పట్టణంలో టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే రవికుమార్ ఉంటారని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజాపాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తమ్మినేని శ్రీనివాసరావు, హనుమంతు నాగభూషణరావు, బోనాల అప్పారావు, నాగళ్ళ మురళీధర్, చౌదల గోవిందరావు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడు మృతి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :

మండలంలోని కురుడు ఉన్నత పాఠశాలలో బాయాలజీ అసిస్టెంట్‌గా పని చేస్తోన్న ఉపాధ్యాయుడు దాసెట్టి ఉమాశంకర్ శుక్రవారం శ్రీకాకుళంలో మృతి చెందాడు. ప్రధానోపాధ్యాయుడు ఎం.క్రిష్ణారావు తెలిపిన వివరాలు ప్రకారం శ్రీకాకుళంలో గత కొన్ని సంవత్సరాలుగా స్థిర పడ్డారని ఉదయం తమ పిల్లలను పాఠశాలకు తీసుకువెళ్ళే క్రమంలో గుండెపోటు రావడంతో మృతి చెందారు. మృతుడుకు భార్య, పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలిపేందుకు డిప్యూటీ డీఈవో, డీఈవో కార్యాలయాలకు వెళ్ళినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల శుక్రవారం శెలవు ప్రకటించామని ఆయన అన్నారు. సహచర ఉపాధ్యాయులు, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మ్యాపులు పరిశీలన



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :

మండల కేంద్రంలోని కొత్తమ్మతల్లి ఆలయానికి వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయు డు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్య క్రమా లకు రూ.5కోట్లు మం జూరు చేసిన విషయం విధితమే. దేవాదాయ శాఖ సహాయ ఇంజనీర్ టి.చందన శుక్రవారం అబివద్ధిపనులకు సంబందించిన మ్యాప్‌ను తీసుకువచ్చి గ్రామ పెద్దల సమక్షం లో దీనిపై చర్చించటం జరిగింది. ఆగమన శాస్త్రం ప్రకారం నిర్మాణాలను జరుగుతాయని అమె తెలి పారు. కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మండల టీడీపీ అధ్యక్షుడు బోయిన రమేష్, కొత్తమ్మతల్లి ఆలయ పాలకమండలి అద్యక్షుడు కోరాడ గోవింద్, మాజీ మండల ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, ఆలయ ఈవో వాకచర్ల రాధాక్రిష్ణ, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

సీతంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సీతంపేట ధోనుబాయి 33/11కెవి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిర్వాహణ నిమిత్తం ఈ నెల 21 శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా అంతరాయం ఉందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో విద్యుత్ వినియోగదారులు, పాఠశాలలు హాస్టల్స్ ఆసుపత్రి యాజమాన్యం ఈ విషయాన్ని గ్రహించి, సహకరించవలసిందిగా కోరుతున్నామని తెలిపారు.

## మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎప్పట్లోగా పూర్తి చేస్తారు?

సీతంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన సీతంపేటలో 49 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీస్పెషాల్టీ ఆసుపత్రి నిర్మాణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శుక్రవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. మల్టీస్పెషల్టి ఆసుపత్రి సేవలు అందుబాటులోకి రాకపోవడం వలన గిరిజన రోగులు పట్టణ ప్రాంతాలకు వెళ్లి అత్యవసర వైద్య సేవలు పొందవలసిన పరిస్థితి నెలకొందన్నారు. దీనివలన ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని అదే విధంగా ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని వాటిని వెంటనే భర్తీ చేసి పూర్తిస్థాయిలో రోగులకు వైద్య సేవలు అందజేయవలసిన అవసరం ఉందన్నారు.

## శ్రీఆంజనేయ స్వామి ఆలయానికి రూ.2లక్షల విరాళం అందించిన ఎమ్మెల్యే 'మామిడి'



పాతపట్నం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

పాతపట్నం నియో జకవర్గ కేంద్రంలోని ఆల్ ఆంధ్రా రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి, జ్ఞాన సరస్వతి దేవి, శ్రీ ఆంజ నేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా శుక్రవారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజస్తంభం మరియు బలిపీఠ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మికాభివృద్ధి కోసం నిర్మించిన ఈ దేవాలయం భక్తులకు శాశ్వత ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి మరియు నిత్యపూజా కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహకారంగా 2 లక్షల రూపాయలు విరాళంగా ఎమ్మెల్యే అందజేశారు. ప్రజల ఆధ్యాత్మిక, సామాజిక అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. విరాళం అందించిన ఎమ్మెల్యే గోవిందరావుకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ దృష్టికి క్రైస్తవుల సమస్య

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్ర వైస్సార్సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి ప్రత్తి అన్వేష్ కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న క్రైస్తవ మత పెద్దలు నాయకులు మర్యాదపూర్వకముగా కలుసు కొని క్రైస్తవ్యములో జరుగుచున్న పరిస్థి తులను తెలియజేశారు. సానుకూలంగా స్పందించినట్లు అన్వేష్ తెలిపారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలు క్రైస్త వుల పక్షముగా కొన్ని విషయాలు తెలియజేయగా సానుకూలంగా స్పందించారని చెప్పారు.

## కంటి శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



వంగర ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం వంగర వివేక మాస్టర్ మైండ్ స్కూల్ వద్ద నిర్వహించబడును. కావున కంటి సమస్యలతో బాధపడేవారు. శిబిరాన్ని సద్వినియం చేసుకోవాలని స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు సాధేం వెంకటరమణ తెలిపారుఈ శిబిరంలో కంటి సమస్యలకు ఉచితంగా కంటి పరీక్షలు జరుపబడును శుక్లాలు ఆపరేషన్లకు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయబడును కంటి శిబిరానికి వచ్చేవారు. వారి యొక్క ఆధార్ కార్డు ఇతర గుర్తింపు కార్డు బ్యాంకు పాసుబుక్ తప్పనిసరిగా తీసుకొని రావలెను ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరేరు.

# శ్రీకాకుళం వార్త

## బూర్జపాడులో తాగునీటి సరఫరాకి చర్యలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

బూర్జపాడు గ్రామంలో త్రాగునీరు సరఫరా జరగడం లేదని ప్రజలు పడుతున్న ఇబ్బందులు జిల్లా కలెక్టర్ దృష్టికి వైస్సార్సీపీ నియోజకవర్గ సమనవ్య కర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి తీసుకుని వెళ్లారు. సంబంధిత అధికారులు గ్రామాన్ని పరిశీలించారు. పైప్ లైన్ మరమ్మతులు, ట్యాంక్ పైకి మెట్లు మార్గం ఏర్పాటు కొరకు ఎస్టిమేషన్ వేసి వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకొని త్రాగునీరు సరఫరా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్ డబ్ల్యూ ఎస్ డి ఈ విష్ణుమూర్తి, స్థానిక ఎంపీటీసీ గురుమూర్తి, సర్పంచ్ ప్రతినిధి కళ్యాణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదివ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్లు



సోంపేట ప్రభాతవార్త

మామిడిపల్లి హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు హరిపురం లైన్స్ క్లబ్ వారు ఎగ్జామ్స్ కిట్లు ను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం అనంతరావు ,క్లబ్ అధ్యక్షుడు మార్పు ,వెంకటేషమ్ ,వైఎస్ఎన్ మూర్తి, లక్ష్మణరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## లక్షణంగా చదివి లక్ష్యం చేరుకోండి




సోంపేట ప్రభాతవార్త

పదవతరగతి విద్యార్థులు రానున్న పరీక్షల్లో ఉత్తీర్ణత పొందాలంటే లక్షణంగా చదివి లక్ష్యం చేరుకోవాలని ప్రముఖ మనోవికాస నిపుణులు రాంబుడ్డి గణపతి విద్యార్థులను ఉద్బోధించారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయులు టి. కృష్ణారావు మాస్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విజయ సన్నిధి చేరుకోవాలంటే విషయ పరిజ్ఞానం మీ సొంతం చేసుకోవాలని కోరారు. పలువురు వక్తలు మాట్లాడుతూ విజయ పరంపర కొనసాగించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సలహాలతో ఉన్నత స్థాయి చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంతర్గత పరీక్షల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రత్నాల వెంకటరమణ తామడ వాసుదేవరావు సంగారు డిల్లీరావు టి. మోహన్ కుమార్ సంగారు రామస్వామి విద్యా కమిటీ చైర్మన్ పి. లక్మి వైస్ చైర్మన్ తులసీదాసు అధ్యాపక బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పశువైద్య కళాశాలలో వంశధార మ్యాగజైన్ ఆవిష్కరణ

గరివిడి ఫిబ్రవరి,20 ప్రభాత వార్త

స్థానిక పశువైద్య కళాశాల లో వంశ ధార అనే మ్యాగజైన్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత అట్టహాసంగా జరిగింది. విద్యావేత్తలు,రచయితలు, సాహితీవేత్తలు, పశువైద్య నిపుణులు సమక్షంలో మ్యాగజైన్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సాహితీ వేత్త గారా రంగనాథం, విజయనగరం సాహితీ సంఘం అధ్యక్షులు జి వి శ్రీనివాస్, విశాఖ సంస్కృతి మాస పత్రిక సంపాదకులు సి.సన్యాసి రావు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను లతో కలసి కాకినాడ జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కే.కృష్ణ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాకినాడ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కృష్ణమూర్తి తోపాటు కళాశాల విద్యా వ్యవహారాల అధికారి డాక్టర్ వై ఆర్ అంబేద్కర్, మ్యాగజైన్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ ఆలపాటి అనిత ఇతర సాహితీ, సాహిత్య వేత్తలు ఉ పన్యసిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకు మ్యాగజైన్ లు ఉపయుక్తంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. మ్యాగజైన్ లో కథనాలు, కథలు కవితలతో విద్యార్థులు తమ సాహితీ ఒరవడి కి శ్రీకారం చుట్టాలని వారన్నారు. విద్యార్థుల బాగస్వామ్యము తో మ్యాగజైన్ ని ప్రతీ ఏటా విడుదల చేసేందుకు అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని కళాశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమంలో డాక్టర్ గంగునాయుడు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఫ్లోర్ డిజైనర్ వేర్



ఈవెనింగ్ పార్టీలతో బ్రైట్‌గా వెలిగిపోతుంది. గెటు టు గెదర్ కాన్సెప్టు గెట్ రెడీ అంటుంటాయి. ఇలాంటప్పుడు నలుగురు కలిసే చోట న్యూ లుక్‌తో కనిపించాలని కోరుకుంటుంది నవతరం.

ఫ్యాషన్ ఫ్యాషన్

# ఇల్లే ఒక గ్రంథాలయం



ప్రియాంక

ఒక చిన్న ఆలోచన వేలమంది విద్యా ర్థుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. దాని వెనక ఉన్న పేరు ప్రియాంక గార్గ్. 'వే ఆఫ్ లైఫ్' పేరుతో బుక్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసి, ఉచితంగా పుస్తకాలను అందిస్తారా.. పేద పిల్లల చదువుల కోసం తన ఇంటినే లైబ్రరీగా మార్చేశారు హరియాణాలోని పరీదాబాద్‌కు చెందిన ప్రియాంక గార్గ్, వృత్తి రీత్యా చార్టర్డ్ అకౌంటెంట్ మన దేశంలో చాలామంది విద్యార్థుల పాఠశాల స్థాయిలోనే చదువు మానేస్తున్నారు. పుస్తకాలు కొనుక్కునే స్థోమత లేక చదువుకి దూరం అవుతున్న వాళ్లూ చాలామందే. ప్రియాంకాకి కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైంది. తన ఇంట్లో పనిచేసే మహిళ పిల్లలకు పుస్తకాలు కొనేందుకు డబ్బులు లేవు అని అడిగిందట. నా పిల్లలు పెద్దవాళ్లు, నీ పిల్లలు చిన్నవాళ్లు. ఇద్దరి తరగతులు వేరు. ఆ పుస్తకాలు నా దగ్గర లేవు. బయట కొని తెస్తా అన్నారట. అంతలోనే ప్రియాంక ఉంటున్న హౌసింగ్ సొసైటీ వాట్సాప్ గ్రూప్‌లో ఖీమా ఇంట్లో పనిచేసే మహిళ పిల్లలకు పాఠ్య పుస్తకాలు కావాలి. ఎవరి దగ్గరైనా పుస్తకాలుంటే చెప్పండి అంటూ మెసేజ్ పెట్టారట. అది మొదలు సొసైటీ సభ్యుల నుంచి అలాంటి మెసేజ్‌లు ఇచ్చారట. అది చూసి ప్రియాంక ఇలా బుక్స్ అవసరం అయిన వారందరికీ సాయం చేయాలను కున్నారు. అందుకే 2018లో 'వే ఆఫ్ లైఫ్' పేరుతో ఉచిత బుక్ బ్యాంక్‌ను ఏర్పాటుచేశారు ఆమె.

**విద్యాదానం చేయమన్నా:** ఈ బుక్ బ్యాంక్ కోసం ప్రియాంక చాలా కష్టపడ్డారు. మొదట్లో తన హౌసింగ్ సొసైటీలో ఇంటిం టికీ తిరిగి పాత టెక్స్ట్ బుక్స్, స్టడీ మెరి యల్స్ సేకరించారు. తరవాత నుంచి పాత పుస్తకాలను సేకరించేందుకు నగరంలో ప్రచారాలు చేపట్టి, శిబిరాలను ఏర్పాటు చేశారు. సోషల్ మీడియా లోనూ వే ఆఫ్ లైఫ్ ప్రాముఖ్యతను వివరిస్తూ పెద్దఎత్తున ప్రచారాలు చేశారు. పాత టెక్స్ట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్ అమ్మ కండి వాటిని మాకు అందించి విద్యా దానం చేయమని కోరాను. దాంతో ఎంతోమంది దాతలు పాత పుస్తకాల్ని వే ఆఫ్ లైఫ్ ఆఫీస్‌కి పంపిం చడం మొదలు పెట్టారు. ఢిల్లీ నుంచి ఏటా ఎంతోమంది పాత పుస్తకాలను, మెటీ రియల్స్ ని డొనెట్ చేస్తున్నారు. ఆ విధంగానే ఈ వే ఆఫ్ లైఫ్‌ని పెద్ద బుక్ బ్యాంక్‌గా మార్చగలిగారు. ఇక్కడ కేజీ నుంచి పీజీ వరకూ అన్ని తరగతుల పుస్తకాలు... రైల్వే, ఎస్సై, నీట్, యూపీఎస్సీ వంటి అన్ని పోటీపరీక్షల స్టడీ మెటీరియల్స్ ఇక్కడ ఉన్నాయి. దొరుకు తాయి. పిల్లలకు కథల పుస్తకాలనీ ఉంచాం. మొత్తంగా మా ఇంటినే పుస్తక బ్యాంక్‌గా మార్చేశా అంటున్నారు ప్రియాంక. తల్లిదండ్రులూ వస్తున్నారు..

"నేను బుక్ బ్యాంక్ను మొదలు పెట్టినప్పుడు పేదపిల్లలు మాత్రమే వస్తారనుకున్నా. కానీ ప్రైవేటు స్కూల్స్, ఇంటర్నేషనల్ పాఠశాలల తల్లిదండ్రులూ మా దగ్గరకి వస్తున్నారు. మాకు విదేశాల నుంచీ బుక్స్ కోసం కాల్స్ వస్తున్నాయి. వాళ్లకి పుస్తకాలను పంపాలంటే రవాణా ఛార్జీలను స్పాన్సర్ చేసే దాతలు మాకు కావాలి. అంతేకాదు, పుస్తకాల కొరత వల్ల ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదు. ఇదే నా లక్ష్యం. వందమందికి పైగా వాలంటీర్లు దీంట్లో పనిచేస్తున్నారు. ఉచిత పుస్తకాల పంపిణీకి కొన్ని స్వచ్ఛంద సంస్థల తోనూ పని చేస్తున్నాను. దీనికితోడు ప్రభుత్వ సాయం కూడా అందితే బాగుంటుంది అంటారు ప్రియాంక. □

## నైవేద్యం



ఒక విష్ణు భక్తుడు నిరంతరం నారాయణ జపంలో మునిగి తేలుతుంటాడు. ఆ తాదాత్మ్య స్థితికి ఆనందించి.. అతడి ఎదుట ప్రత్యక్షమయ్యాడు స్వామి. భగవానుడి రాకను ఊహించని భక్తుడు ఆశ్చర్యపోయి, ఆయనకు ఏం సమర్పించాలా అని చుట్టూ చూశాడు. ఒకే ఒక్క అరటిపండు కనిపించగా పరవశించాడు. చిత్రంగా పండును పడేసి, తొక్కను భగవంతుడి నోటికి అందించాడు స్వామి పరమానందంగా తిని, క్షణంలో మాయమయ్యాడు. కొంతసేపటికి తెలివిలోకి వచ్చిన భక్తుడు తన తికమక పనికి చింతిం చాడు. మరోసారి నారాయణుడు ప్రత్యక్షమైతే ఇచ్చేందుకు వందల పండ్లు తెచ్చి, స్వామి కోసం సిద్ధం చేసుకున్నాడు. అతడి భక్తి చూసి, స్వామి ఇంకోసారి దర్శనమిచ్చాడు. ఈ సారి భక్తుడు జాగ్రత్తగా తొక్కను పడేసి, అరటి పండును మాత్రమే నోటికి అందించాడు. స్వామి వెంటనే ఉమ్మేయగా, భక్తుడు విస్తుపోయాడు. ఇంతకుముందు నువ్వు పారవశ్యంలో ఉన్నావు గనుక. తొక్కే అందించినా ఎంతో రుచిగా ఉండి, తినేశాను. కానీ ఇప్పుడు పండు నుంచి తొక్కను వేరుచేసే సాధనలో ఉన్నావే గానీ భక్తి లేదు. వేగంగా తొక్క తీసి, జాగ్రత్తగా అందించగలను అనే అతిశయం వల్ల.. ఇందులో రుచి లేదు. భక్తుడు ఏది ఇస్తున్నాడని కాదు, ఏ భావనతో ఇస్తున్నాడని చూస్తుంటాను. భక్తితో నివేదించింది నీళ్లే అయినా అమృత సమానం. నేను కోరేది ఆడంబరాన్ని కాదు, అచంచల భక్తిని అనేసి అంతర్ధానమయ్యాడు. □

## అరటికాయ కబాబ్



కావలసినవి : అరటికాయ: ఒకటి, సెనగపప్పు: అరకప్పు, చాట్ మసాలా: చిటికెడు, ఆమ్‌చూర్: చిటికెడు, కొత్తిమీర: కొద్దిగా, ధనియాల పొడి: అర టీస్పూన్, జీలకర్ర పొడి: అర టీస్పూన్, గరం మసాలా: పావు టీస్పూన్, కారం: పావు టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా, ఉప్పు: తగినంత **తయారీ విధానం:** ముందుగా, అరటికాయను ఉడికించి తొక్క తీసి, ఒక గిన్నెలో వేసి చేత్తో మెదిపి ఉంచాలి. ఉడికించిన సెనగపప్పును కూడా మెత్తగా మెదిపి అందులో వేయాలి. సన్నగా తరిగిన కొత్తిమీర, చాట్ మసాలా, ఆమ్‌చూర్, గరం మసాలా, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో చిన్న చిన్న ఉండలు చేసుకుని.. పొడవుగా కానీ, వెడల్పుగా కానీ వత్తుకుని వేడి నూనెలో వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించుకుంటే అరటికాయ కబాబ్ రెడీ. వీటిని టమాటా సాస్, పుదీనా చట్నీతో సర్వ్ చేసుకోవాలి.

## కారం రుచి

ఆరోగ్య భాగ్యం

ఆయుర్వేదంలో దీన్ని 'కటురసం' అని అంటారు. ఇది గాలి, అగ్ని మూలకాలతో కూడి ఉంటుంది. ఇది శరీరానికి వేడి, పొడి, కాంతి లక్షణాల్ని అందిస్తాయి. ఇది కఫాన్ని తగ్గించి, పిత్త, వాతాన్ని పెంచుతుంది. ఇది లాటిన్ పదం నుండి వచ్చింది. కారానినవ గర్తించే రుచి మొగ్గలు నాలుక మధ్య భాగంలో ఉండి రుచి మొగ్గల కన్నా సొమాటో సెన్సరీ నర్వ్స్ ద్వారానే గుర్తించబడతాయి. కారానికి దానిలోని రెసిన్స్, కొన్ని రకాల ఆయిల్స్, గ్లైకోసైడ్స్ వల్ల ఘాటైన వాసన, కారం రుచి వస్తుంది. కారానికి కడుపు, గుండె, రక్తం, ప98నరుత్పత్తి అవయవాలపై ప్రభావం ఎక్కువనే చెప్పాలి.

**ఆహార పదార్థాలు :** ఎండు మిరపకాయలు (1నన%) ఎండు కారం (75%), పచ్చిమిర్చి (50%) కారంఘాటుతో ఉంటామి.వేగాకన మిరియాలు, లవంగాలు, ఏలకలు అల్లం, వెల్లుల్లి తులసి, మెంతులు, ఆవాలు, ముల్లంగి, ఉల్లి, పచ్చిబల్చలి, స్పెల్ట్ బుక్వీల్, టర్నిఫ్, ఇంగువ, దురియన్ పండు వంటి ఆహార పదార్థాల్లో కూడా కారం ఉంటుంది.

**లక్షణాలు :** ఇది ఆహారాన్ని గ్రహించడంలో, ఆహారం, రుచిని మెరుగు పర్చడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది చెమట వంటి వ్యర్థపదార్థాల నిర్మూలనలో సహాయపడు తుంది. ఇది ఆహారం శోషణ ద్వారా ఆహారాన్ని గ్రహించడం లో సహాయం పడుతుంది. సైనస్‌ల్ని క్లియర్ చేసి, రక్తప్రసరణని, స్టిములేట్ చేస్తుంది. ఇది ముక్కు, కంటిలోని స్రావాల్ని పెంచి శుభ్రపరుస్తుంది. ఇది ఇంద్రియ అవయవాల్ని పదును పెడుతుంది. శరీరంలోని టాక్సిన్స్, వాపులు, బనరువుని తగ్గిస్తుంది. దురదలు, ఎలర్జీలు వంటి కొన్ని చర్మవ్యాధుల నుండి కాపాడుతుంది ఇది అల్సర్ల పెరుగుదలని తగ్గిస్తుంది. కడుపులోని క్రిముల్ని చంపుతుంది. శరీరంలోని ఛానెల్స్‌ని క్లియర్ చేస్తుంది. రక్తం స్రావాన్ని తగ్గిస్తుంది. కండరాల కణజాలాన్ని స్క్రాప్ చేస్తుంది. ఇది స్థూలకాయం, శరీరంలోని జిడ్డుదనాన్ని కల్గిస్తుంది ఇది మలవిసర్జనకం మంచిది, అంతే గాకుండా కఫం, కండరాల నొప్పుల్ని తగ్గిస్తుంది. కారం మితంగా తింటే గొంతు నొప్పి, 2వాపు, అజీర్ణం నేత్రరోగాల్ని తగ్గుతాయి. కారం ఎక్కువగా తింటే వేడి, శుక్లనష్టం, బలంతగ్గుతుంది. గొంతు శరీరంలో మంట, దాహం శరీరం, ముందుకు వంగడం మైకం, కష్మడం, స్పృహకోలోనపనవడం, సన్నబడ డం, నపుంసకత్వం, కాళ్ళు, చేతులు, వీపులో వాయు నొప్పులుండడం, వణుకుంచడం, బరువు తగ్గుతారు. నడుం, వెన్నునొప్పి, కుట్టునొప్పి, అలసట, మలబద్ధకం ఉంటుంది. ఇది మూత్ర ప్రవాహానికి ఆటంకం కల్గించడం వల్ల ఆందోళన కోపం, చిరాకు భ్రమల వంటి లక్షణాలు కల్గుతాయి.

**జాగ్రత్తలు :** ఆహారం చివర ఘాటైరనవి తీసుకోవాలి. రక్త స్రావం అయ్యేవారు మంటలు, అధిక జ్వరంతో బాధ పడేవారు పొట్టలో పుండ్లు, అధిక దాహం, ఉన్నవారు, లైంగిక వ్యాధులున్నవారు సన్నగా ఉన్నవారు, మందులు వాడేవారు షుగర్, లివర్ డిసీజెస్ ఉన్నవారు, కాఫీ, టీలు ఎక్కువగా త్రాగేవారు కారం మితంగా తీసుకోవాలి. □



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

## ఆత్మీయ సన్మానం



65 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో పనిచేస్తూ, నేటికీ పాత్రికేయ రచనలో నిమగ్నులైన వాశిరాజు ప్రకాశంకు ఇటీవల అగ్ర కథానాయకుడు చిరంజీవి తమ ఇంట్లో అరుదైన ఆత్మీయ సత్కారం చేసారు. వివిధ పత్రికల్లో సేవలు అందిస్తున్న పాత్రికేయులు కన్నులపండువగా జరిగిన ఈ వేడుకకు విచ్చేశారు. శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో వాశిరాజును చిరు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "65 ఏదేళ్లుగా పత్రికలే తమ లక్ష్యంగా, ఎంతో క్రమశిక్షణగా గడుపుతున్నారు వాశిరాజు. ఇన్నేళ్లుగా ఆయనతో నాకు వున్న అనుబంధాన్ని మాటలతో వర్ణించలేను. ఇది తీరని రుణం, బంధం అని చెప్పగలను" అని అన్నారు. అంతేకాకుండా వాశిరాజుతో తనకున్న అరుదైన జ్ఞాపకాలతో మెగాస్టార్ గుర్తు చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా "వందేళ్ల సినిమా చరిత్ర రచన తన లక్ష్యంగా" వున్నట్లు వాశిరాజు తెలిపారు. చిరంజీవి, అనిల్‌రావిపూడి కలయికలో రూపొందిన 'మన వరశంకరప్రసాద్ గారు' సినిమా అఖండ విజయం సాధించిన నేపథ్యంలో సీనియర్ పాత్రికేయులను చిరు సన్మానించారు..


## అంచనాలను పెంచిన 'టాక్సిక్' టీజర్



టాక్సిక్ టీజర్‌తో సరికొత్త సినిమాటిక్ యూనివర్స్‌ను పరిచయం చేసిన రాకింగ్ స్టార్ యశ్..ఇంటెన్సిటీతో అంచనాలను పెంచేస్తోన్న టీజర్2026లో సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న సినిమాల్లో"టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్ ఒకటి. పోస్టర్స్, గ్లింప్స్ అంటూ కొన్ని నెలలుగా సినిమా ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తోందో మనం చూస్తూనే ఉన్నాం. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టాక్సిక్ టీజర్‌ను గమనిస్తే.. ఒక విస్తృతమైన, గొప్పదైన సినిమాటిక్ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తోంది. ఇది ఒక వైపు చూడటానికి రంగుల ప్రపంచంలా కనిపిస్తూనే, హింసాత్మకమైన స్వరూపాన్ని కూడా ప్రదర్శిస్తుంది. ఈ టీజర్లో సినిమాటిక్ తుపాన్ కలకలానికి కేంద్రబిందువుగా రాకింగ్ స్టార్ యశ్ కనిపిస్తున్నారు. ఆయనలో కనిపిస్తున్న మార్పు కేవలం లుక్ మార్చడం మాత్రమే కాదు..పూర్తిగా కొత్త అవతారంలోకి మారినట్టుగా తెలుస్తోంది. సన్నగా, వేగంగా కదిలే శరీరాకృతి నుంచి యుద్ధాలకు సిద్ధమైన బలమైన, దృఢమైన ఆకారానికి మారడం వరకు ఆయన చూపించిన శరీరాకృతి లోని మార్పు ఈ సినిమాకి పెద్ద హైలైట్‌గా నిలుస్తోంది. చిత్రబృందం టీజర్ విడుదల సందర్భంగా "ఇట్స్ గాన్ గెట్ క్రేజీ" అంటూ ఒక ఉత్కంఠభరిత హెచ్చరికను ఇచ్చింది. టీజర్లో కనిపించిన భారీ దృశ్యాలు, భయనకమైన, ఉత్కంఠభరితమైన సీన్స్ చూస్తుంటే 2026 మార్చి 19న రాబోతున్న టాక్సిక్ మూవీపై ఉన్న అంచనాలను మించేలా ఉందనేది తెలుస్తోంది.



## CULTపవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్,



మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మరోసారి బౌండరీస్ ని దాటి ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. ఫలక్‌నుమా దాస్, దాస్ కా ధమ్కీ వంటి చిత్రాలతో హీరో, దర్శకుడు, నిర్మాత, రచయితగా ఆకట్టుకున్న విశ్వక్సేన్ ఇప్పుడు తన స్వీయ రచన, దర్శకత్వంలో దిగేలిగి తో రాబోతున్నారు. తారక్ సినిమాస్ బ్యానర్ పై సందీప్ కాకరాల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ సూట్ ధరించి, నోట్లో సిగరెట్‌తో ముందుకు నడుస్తూ కనిపిస్తున్నారు. అతని చేతిలో రక్తంతో తడిసిన గొడ్డలి ఉండగా, అతడు వేసే ప్రతి అడుగుతో రక్తం వ్యాపిస్తూ పోస్టర్‌కు డార్క్ టోన్‌ను తీసుకొచ్చింది. దిగేలిగితో విశ్వక్‌సేన్ మరో పెద్ద అడుగు వేస్తూ 40 మంది కొత్త నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. తరుణ్ భాస్కర్ డైలాగ్స్ రాస్తుండగా, రవి బస్రూర్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీకి అర్వింద్ విశ్వనాథన్, ఎడిటర్ రవితేజ గిరిజాల, ప్రొడక్షన్ డిజైన్‌కు అర్విండ్ ములే.

## 'బూకి'యూత్‌తో పాటు ఫ్యామిలీ సినిమా. నిర్మాత రామాంజనేయులు జవ్వాజీ



అజయ్ దిషన్, ధనుషా హీరో హీరోయిన్స్ గా గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'బూకి'. విజయ్ ఆంటోనీ సమర్పణలో శరవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. సునీల్, లక్ష్మి మంచు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే తమిల్ లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ ని అందుకుంది.

**ఈ సినిమా ఎలా ఉండబోతుంది?**
ప్రతి లవ్ స్టోరీ లో కథ ప్రేమతోనే మొదలవుతుంది. కానీ ఈ కథ మాత్రం బ్రేకప్‌తో మొదలవుతుంది.

**తమిళ్ లో ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?**
13న ఈ సినిమా తమిళ్లో రిలీజ్ చాలా అద్భుతంగా అద్భుతంగా వెళుతుంది. నిర్మాతలుగా చాలా హ్యాపీగా ఉన్నాం.

**విజయ్ ఆంటోనీ గారితో అసోసియేషన్ గురించి?**
2012లో నేను తమిళ్ లో బ్యాక్ టు బ్యాక్ డిస్ట్రిబ్యూషన్ చేస్తుండే వాడిని. ఆయన మ్యూజిక్ డైరెక్టర్ గా ఉండే సమయం నుంచి నాకు పరిచయం. ఫస్ట్ హీరోగా చేస్తున్నప్పుడు మా ఆఫీస్ కి వచ్చి హీరోగా పరిచయం అవుతున్నానని చెప్పారు. వారి ఫస్ట్ సినిమా కూడా మేము తెలుగులో రిలీజ్ చేయడం జరిగింది.

**డైరెక్ట్ గా తెలుగులో సినిమాలు చేయాలని ఆలోచన ఉందా?**
నాకు నేరుగా పెద్ద తెలుగు సినిమాలు చేయాలని ఉంది. కానీ దానికి100 టైం కేటాయించాలి. నేను పలు బిజినెస్ లో ఉన్నాను. మా ఫ్యామిలీ చెన్నైలో సెటిల్ అయింది. ఇప్పటికిప్పుడే హైదరాబాద్ షిఫ్ట్ అవ్వడం కుదరదు.

**మీ బ్యానర్ లో వస్తున్న కొత్త ప్రాజెక్టుల గురించి?**
సత్య దేవ్ గారితో ఒక సినిమా పూర్తయింది. అది తొందరలోనే రిలీజ్ చేస్తాం. అలాగే 100 దేవుళ్ళు సినిమా మేలో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. ఇంకో కథ చర్చల్లో ఉంది.

## బిత్తరి సత్తి పాడిన 'మింగలేక మంగళారాం' సాంగ్ రిలీజ్



శ్రీనాథ్ మాగంటి హీరోగా బాల సతీష్ దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం మెన్షన్ హౌస్ మల్లేష్. గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల హీరోయిన్స్. కనకమేడల ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలలై ఈ సినిమా ఫస్ట్ సింగిల్, టీజర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ మింగలేక మంగళారాం సాంగ్ రిలీజ్ చేశారు. సురేష్ బొబ్బిలి అందరికీ కనెక్ట్ అయ్యే ట్యూన్ ని కంపోజ్ చేశారు. బిత్తిరి సత్తి పెక్యులర్ వోకల్స్ సాంగ్ లో హైలెట్‌గా నిలిచింది. మల్లేష్ క్యారెక్టర్ గురించి ఎంటర్టైనింగ్ చెప్పిన విధానం అలరించింది. తరుణ్ సైదుల్ రిలిక్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, రాజ్ కుమార్ కసిరెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ అమ్మముత్తు, ఎడిటర్ గ్యారీ తీబీ. మెన్షన్ హౌస్ మల్లేష్ మార్చి 6న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తారాగణం: శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల, రాజేష్, మురళీధర్ గౌడ్, రాజ్ కుమార్ కసిరెడ్డి, సాయి ప్రసన్న, పద్మ నిమ్మనగోటి, హరి రెబెల్

## 'యస్ ఎల్ వి' నూతన చిత్రం !!



'మా ఊరి ప్రేమకథ' చిత్రంతో హీరోగా పరిచయం అయిన మంజునాథ్.. తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ మంచి పేరు, గుర్తింపు తెచ్చు కోవాలని .. వరుసగా సినిమాలు చేస్తూ.. ఇండస్ట్రీలో దూసుకుపోతున్నారు. రౌడీ విక్రమ్ పక్కా ప్రేమికుడు, చిత్రాలు షూటింగ్ చివరి దశలో ఉండగానే మరొక చిత్రానికి శ్రీకారం చుట్టారు.. హీరో మంజునాథ్. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి క్రియేషన్స్ (S L V) పతాకంపై నూతన దర్శకుడు అభిరామ్ గంటా దర్శకత్వంలో టాలెంటెడ్ యాక్టర్ మంజునాథ్ హీరోగా వి. లక్ష్మి దేవి నిర్మిస్తోన్న ప్రొడక్షన్ నంబర్ వన్ చిత్రం ఫిబ్రవరి 19న హైదరాబాద్ సంస్థ కార్యాలయం లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూ ర్తపు సన్నివేశానికి హీరో మంజునాథ్ క్లాప్ నివ్వగా డీవోపీ శేఖర్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సన్నివేశానికి చిత్ర దర్శకుడు అభిరామ్ గంటా గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం ... హీరో మంజునాథ్ మాట్లాడుతూ.. " నేను హీరోగా నటించిన మా ఊరి ప్రేమకథ చిత్రం మంచి హిట్ అయి హీరోగా నాకు మంచి పేరు తెచ్చింది. వెంటనే "రౌడీ విక్రమ్" సినిమా అవకాశం వచ్చింది. ఆ చిత్రం షూటింగ్ చివరి దశలో వుంది. ఇదిలా ఉండగా మరొక చిత్రం "పక్కా ప్రేమికుడు" సినిమా లో కూడా హీరోగా చేస్తున్నాను. ఈ చిత్రం తొంబై శాతం కంప్లీట్ అయింది. ఈ రెండు చిత్రాలు అండర్ ప్రొడక్షన్ లో ఉండగానే మరొక సినిమా చేసే అవకాశం వచ్చింది. చిత్ర దర్శకుడు అభిరామ్ గంటా మాట్లాడుతూ.. ఫస్ట్ నేను యూట్యూబర్ ని. ఆ తర్వాత కొన్ని వెబ్ సిరీస్ చేశాను. ఈ సినిమాకి దర్శకత్వం చేసే అవకాశాన్ని ఇచ్చిన మా నిర్మాత లక్ష్మి దేవి గారికి నా థాంక్స్. చిత్ర నిర్మాత వి. లక్ష్మి దేవి మాట్లాడుతూ.. " ఈ చిత్రంలో హీరో మంజునాథ్ సరసన ప్రముఖ హీరోయిన్ కథా నాయికగా నటించనుంది.

## బాప్టిస్ట్ చర్చ్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం



గరివిడి ఫిబ్రవరి,20 ప్రభాతవార్త

స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్‌లో చర్చ్ నిర్వాహకులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం లో 92 మంది నేత్ర రోగులకు నేత్ర వైద్యనిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 22 మంది నేత్ర రోగులకు క్యాట్ రేక్ట్ ఆపరేషన్లు కి ఎంపిక చేయగా, 39 మంది కి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చ్ కమిటీ అధ్యక్షుడు వై.ప్రసాద్, కార్యదర్శి గాంధీ,కోశాధికారి కిరణ్, వైకాపా నాయకులు బొంపల్లి వెంకట రావు, పి.కుమార్, సాగి భాస్కర రాజు, యర్రా ఈశ్వర రావులు పాల్గొనగా, నేత్ర వైద్య నిపుణులు పి.అనురాధ, పి.లిఖిత,ఎం.కల్పన,బి.నాగరాజులు నేత్ర రోగులకు పరీక్షలు నిర్వహించారు.

## రామభద్రపురంలో చిన్నమ్మతల్లి గ్రామ దేవత పండుగ

రామభద్రపురం,ఫిబ్రవరి,20 ప్రభాతవార్త



ఈనెల 23, 24, 25 తేదీల్లో జరగనున్న రామభద్రపురం చిన్నమ్మ తల్లి గ్రామ దేవత పండగను భక్తులంతా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సిఐ శ్రీనివాస్ ఎస్ఐ ప్రసాద్ రావులు తెలిపారు. రామభద్రపురంలో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు ఉపసర్పంచ్ చింతల రామకృష్ణ కమిటీ సభ్యులతో సిఐ సమావేశం నిర్వహించారు పండగలో ఎవరైనా గొడవలు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పండగకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామ పెద్ద చింతల రామకృష్ణ మాట్లాడుతూ చనమ్మ తల్లి పండగకు వచ్చే వేలాదిమంది భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు ఎండ తగలకుండా టెంట్లు తాగునీరు ప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో కమిటీ సభ్యులు వసంతుల సన్యాసి నాయుడు ఎం ప్రకాష్ ఎం కృష్ణమూర్తి పూడి రామనాయుడు రౌంగల్ తదితరులు పాల్గొన్నారు.



## "లేగ దూడల ప్రదర్శన"

రామభద్రపురం, ఫిబ్రవరి,20 ప్రభాతవార్త

రామభద్రపురం పశువైద్య కార్యాలయం ఆవరణలో శుక్రవారం లేక దూడల ప్రదర్శన కార్యక్రమం జరిగింది ఈ శిబిరాన్ని తెదేపా కార్య నిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి కోటము ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఆయన అన్నారు బొబ్బిలి పశువర్ధక శాఖ ఏడి విష్ణు రామభద్రపురం పశు వైద్య అధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి రైతు పాడి ఆవులను పెంపకం చేస్తే మంచి ఆదాయం వస్తుందని ఆయన అన్నారు లేక దూడలను బాగా పెంచిన రామభద్రపురం గ్రామానికి చెందిన పాడే రైతు పూడి సత్యంకు మొదటి బహుమతిని చింతల రామకృష్ణ విష్ణు అప్పలనాయుడు రవ ఈశ్వరరావు పూడి రామనాయుడు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ప్రతి రైతుకు బహుమతులను అందజేశారు.

## సినీ హీరోయిన్ చీపురుపల్లిలో సందడి..

చీపురుపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ప్రముఖ నటుడు సుమన్ నటించిన త్రిశంకు సినిమా రిలీజ్ సందర్భంగా చీపురుపల్లి నివాసి సినిమా డైరెక్టర్ గొర్ల కృష్ణ సారధ్యంలో శుక్రవారం నాడు సినిమాలో నటించిన హీరోయిన్ ప్రాచీ తెహలాన్, సంగీత దర్శకులు కనిష్క లు చీపురుపల్లిలోని అనురాగ్ థియేటర్ వద్ద సినిమా రిలీజ్ సందర్భంగా థియేటర్ వద్దకు చేరుకొని సందడి చేశారు. ఈ సినిమాలో ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు హీరోగా నటిస్తున్నగా సినిమాకు దర్శకత్వం వహించిన జి కృష్ణ చీపురుపల్లి వాసుడు కావడంతో చీపురుపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల నుండి అభిమానులు థియేటర్ వద్దకు చేరుకొని బాణాసంచాలు మేళతాళాలతో హీరోయిన్, సంగీత దర్శకులు, డైరెక్టర్ కృష్ణకు ఘన స్వాగతం పలికారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి తో పాటు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గవిడి సురేష్ సారాధ్యంలో స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా చీపురుపల్లి ప్రాంతం నుండి సినిమా పరిశ్రమలో ఎదుగుతున్న కృష్ణలాంటి వ్యక్తులకు సహకారం అందజేసి సినిమాను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ప్రాంతంలోని పలువురు అభిమానులు స్థానికులు పాల్గొని డైరెక్టర్ కృష్ణకు అభినందనలు తెలియజేశారు.

## భక్తులకు అసౌకర్యాలు కలగకుండా జాతర నిర్వహించాలి: టిడిపి రాష్ట్ర కార్యదర్శి మల్లిక్ నాయుడు..



చీపురుపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఈ నెల 22 23 24 తేదీలలో జరుగుతున్న చీపురు పల్లి శ్రీశ్రీశ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి జాతర మహో త్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా అధికారులు చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లికి నాయుడు అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు చీపురుపల్లిలోని అమ్మవారి జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.అమ్మవారి 28వ జాతరను కన్నుల పండువగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. మన జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి రానున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు, త్రాగునీరు, పారిశుద్ధ్య తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్వాహకులకు సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగే ఈ జాతరలో భక్తులు, ప్రజలు, టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీ కిమిడి రామ్ మల్లిక్ నాయుడు గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామ నాయుడు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు ఆలయ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నారి సర్వే సభ్యులు జీవనంపాధికు ఎంతో దోహదం: డిపిఎం శ్రీనివాసరావు

పాచిపెంట,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలో ఈనారి సర్వే మహిళా సంఘాల సభ్యులకు జీవనోపాదులకు ఎంతో ద్వాదపడుతుందని డిపిఎం శ్రీనివాస రావు తెలిపారు. మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు కార్యాలయంలో డిపిఎం సందర్శిం చారు. మహిళా సంఘాల సభ్యులు వివిధ పథకాలలో తీసుకొన్న రుణాలు ఏ జీవనోపాదులు నిర్వహిస్తున్నారో నేడి ఈ నారిలు ద్వారా చేపడుతున్న సర్వేను మన్యం జిల్లా డిఆర్డిఏ ఎల్. హెచ్ డీపీఎం పి. పరిశీలించారు. మండలంలో కర్రివలస, పాచిపెంట గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు జీవనోపాదుల వివరాలు పక్కగా నమోదు చేయాలన్నారు. సభ్యులకు ఎంత పెట్టుబడి పెట్టారు,ఎంత ఖర్చు అవుతుంది, ఎంత ఆదాయం వస్తుంది అనే వివరాలు నమోదు చేయాలన్నారు. ఆ కుటుంబాల్లో ఎంత మంది ఆదాయం వచ్చినా అంతమందిని యాడ్ చెయ్యాలని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తప్పనిసరి ఏ వ్యాపారాలు ఇంట్రస్ట్ ఉన్నది లేనిది యాడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రెడ్డి శ్రీరాములు, సీసీ పోలిష్ పాల్గొన్నారు.

## మహాదేవుడే మనకు దారి చూపిస్తాడు..

శృంగవరపుకోట,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



మనం నిరంతరం మహాదేవుడును స్మరించుకోవాలని అప్పుడే మనకు మంచి భవిష్యత్తును ప్రసాదిస్తాడని ఎస్.కోట బ్రహ్మ కుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం శాఖ సెంటర్ ఇంచార్జ్ బికె శైలజ తెలిపారు.శుక్రవారం మండలంలోని పెద్దఖండేపల్లి గ్రామంలో శివ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆమె పాల్గొని శివ పరమాత్మ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం శివరాత్రి ఆధ్యాత్మిక రహస్యాన్ని ఆమె వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఉప్పు రమణ, ఎంపీటీసీ బోడల దేముడు,మాజీ సర్పంచ్ పెంపురెడ్డి అప్పారావుకు శివలింగం చిత్రాన్ని కానుకగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు బ్రహ్మ కుమారీలు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలి.. జనసేన ఇంచార్జ్ వబ్బిన

శృంగవరపుకోట,ఫిబ్రవరి20,ప్రభాతవార్త

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ పిలుపునిచ్చారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ఈనెల 26వ తేదీ నుంచి నియోజక వర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 19వ తేదీన పిఠాపురంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారని పార్టీకి ఆయన మందునూరు రెండు కోట్ల రూపాయలు విరాళం అందజేశారని తెలిపారు. పార్టీ అధినేత ఆదేశాలు మేరకు ఈసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టాలని నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి సమన్వయంతో పనిచేయాలని సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేసేందుకు జనసేనాని కృషి చేయాలని పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించాలి... మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్..

కొండపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

సమాజంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించాలన్నదే సోషల్ జస్టిస్ యొక్క ముఖ్య ఉద్దేశం అని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బాడంగిపేట ఫంక్షన్ హాల్ లో సోషల్ జస్టిస్ (సామాజిక న్యాయం) దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులం మతం, లింగ్ ,వర్గ భేదాలు లేకుండా సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు, అవకాశాలు, వనరులు కల్పించబడ్డాయన్నారు. న్యాయబద్ధమైన సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.

## కౌలు రైతుల సంఘం మూడవ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి



పాచిపెంట ఫిబ్రవరి,20 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం సుందరయ్య భవనంలో కౌలు రైతుల సంఘం కార్యక్రమం ను జయప్రదం చేయాలనిపాచిపెంట మండల నాయకులు దండి రమణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పాచిపెంట మండల కేంద్రంలో శుక్రవారం కరపత్రం విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయం పార్వతీపురం మన్యం జిల్లా చాలా కీలకమైనదని మన జిల్లాలో కౌలు రైతులు సమీకరించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకుని అన్నదాత సుఖీభవ కోసం వారికి ప్రత్యేకించి ఆదుకోవాలని అన్నారు. కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా ఇస్తామని ప్రభుత్వం చెప్పిన ప్రకారంగా గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి ఆదుకోవాలన్నారు. వ్యవసాయ రంగం నుంచి రైతులందరూ భూములు కోల్పోయి కూలీలుగా మారుతున్నారని అక్కడక్కడ కౌలకు చేసుకుని బతుకుతున్న కూలీలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. ఈ సమస్యలన్నీ చర్చించేందుకు వచ్చేనెల మూడవ తేదీన కౌలు రైతుల సంఘం మూడవ జిల్లా మహాసభలు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం సుందరయ్య భవనంలో జరుగుతున్నాయని కౌలు రైతు సోదరులంతా కూడా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బోను గౌర్నాయుడు జి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఒక రూల్ బడాబాబులకు ఒక రూల్ : జన సైనికులు

సాలూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



పేదల పన్నులపై కఠినంగా వ్యవహరించే అధికారులు బడాబాబులకు కోమ్ముకాసి లక్షలాది రూపాయలు పన్నులు రద్దు చేస్తే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదని జనసైనికులు హెచ్చరించారు. గత కొద్దిరోజులుగా పట్టణ మున్సిపాల్టీకి రావలసిన పన్ను బకాయిలు అక్రమరద్దు విషయమై వినిపిస్తున్న వార్తలు నేపథ్యంలో వివరణ కోరుతూ జనసేన పార్టీ తరఫున పత్రిక ముఖంగా పార్టీ అధ్యక్షుడు శివకృష్ణ ప్రశ్నించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతు పట్టణానికి చెందిన బడాబాబుల లక్షల రూపాయల పన్ను బకాయిరద్దు విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు.అలాగే ఇందులో ఏ పార్టీ వారు ఇంకా ఎంత పెద్దవారు ఉన్న ఊరుకునేది లేదని తెగేసిచెప్పారు. అంతేకాకుండా ఈ విషయం మినిస్టర్ ఇంకా డిసీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని స్పష్టం చేశారు.పార్టీ లీడర్లు మీసాల నవీన్,రవి,సతీష్, హేమంత్,మురళి,మోహన్,చంటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి.



కురుపాం,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.

గిరిజన అభివృద్ధికి ప్రభుత్వము అనేక పథకాలను మంజూరు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్ చంద్ర దేవ్ అన్నారు. గురువారం కురుపాం నియోజకవర్గంలో గల మారుమూల గిరిజన ప్రాంతమైన కుశ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న కుశ లోవ జలపాతాన్ని సందర్శించి ఇటువంటి జలపాతము మారుమూల గ్రామంలో ఉండడం ఎంతో విశేషమని అన్నారు. గ్రామస్తులతో మాట్లాడుతూ అనేక పథకాలను, మారుమూల ప్రాంతాలకు రహదారులు సౌకర్యాలను ప్రభుత్వము కల్పిస్తుందని ఆయన అన్నారు. ఆయనతోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర ఒడిస్సా సరిహద్దులలో ఎక్సైజ్ పోలీసులు సంయుక్త దాడులు

కురుపాం, ఫిబ్రవరి20 ప్రభాతవార్త



కురుపాం ఎక్సైజ్ శాఖ ఒరిస్సా ఎక్సైజ్ పోలీస్ సంయుక్తంగా ఒరిస్సా సరిహద్దుల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. గురువారం నవోద యం 2.0 కార్యక్రమంలో భాగంగా పార్వతీ పురం మన్యం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ బి.శ్రీనాథుడు ఆదేశములు మేరకు ఎ.ఇ.ఎస్. ఎ.సంతోష్ ఆధ్వర్యం లోఆంధ్రా - ఒడిస్సా సరిహద్దులో గల నాటు సారా తయారీ స్థావరాలు కలిగిన సులువా, అనిజ, బోర్ వలవ గ్రామాల లో ఒడిస్సా ఎక్సైజ్ శాఖ తో కలిసి సంయుక్త దాడులు నిర్వహించారు. నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 16,600 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామని, రవాణాకు సిద్ధంగా ఉంచిన 850 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడుల్లో పార్వతీపురం టాస్క్ ఫోర్స్ఇన్స్పెక్టర్ వి వి ఎస్ శేఖర్ బాబు, పాలకొండ, సాలూరు బోర్డర్ మొబైల్ పార్టీ రాజాం, చీపురుపల్లి, ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది, విజయనగరం ఎన్ఫోర్స్ మెంట్ రాజేశ్వరి, కురుపాం ఎక్సైజ్ ఎస్ ఐ.జె రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.నాటు సారాపై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామని ఈ క్రమంలో ప్రజలు నాటు సారా తయారీ - రవాణా - అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు 6302936599 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని ఎక్సైజ్ సి ఐ శ్రీనివాసరావు తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు.

## అంగన్వాడి వేతనాల పెంపుపై చర్చ జరపాలని వినతి



సాలూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో పేద గర్భిణీలు,బాలింతలు అలాగే చిన్నారులకు ఎన్నోసేవలు అందిస్తున్న అంగన్వాడీ వర్కర్స్ జీతాలు పెంచాలని అలాగే మినీసెంటర్స్ ను మెయిన్ సెంటర్స్‌గా మార్చాలని బడ్జెట్ సమావేశాల్లో చర్చలు జరపాలని శుక్రవారం అంగన్వాడీలు స్త్రీ శిశు సంక్షేమశాఖ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు కనీసవేతనం 26 వేలుగా పెంచాలని ఇంకా గ్రాడ్యూటీ అమలకు గైడ్ లైన్స్ రూపొందించాలని,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని కోరారు. అలాగే సంక్షేమ పథకాలు అర్బన్ రూరల్ అనే తేడా లేకుండా అంగన్వాడీలు అందరికీ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంతేకాకుండా మే నెల అంతా సెలవులు జీవో వెంటనే ప్రకటించాలని పలు సమస్యలు తెలియజేశారు.

## ఎటువంటి మస్టర్ అప్లోడ్ చేయకుండా చెరువు పనులు చేపట్టిన ఎపివోపై కూలీలు ఆందోళన

రామభద్రపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



జన్ని వలస గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా 16 గ్రూపులకు గాను కూలీలు చెరువు పనులు కొరకు దరఖాస్తు చేసుకోగా నాలుగు గ్రూపులకే పనులు కల్పించి ఎటువంటి మస్టర్ సెల్లో అప్లోడ్ చేయకుండా నాలుగు రోజులు ఉచితంగా పని చేపట్టిన కూలీలు పేమెంట్ లు ఎవరిస్తారని ఉపాధి హామీ పథకం ఏపీవోను చుట్టిముట్టి ఆందోళనకు దిగారు. మరల వాని బందచెరువు పనులు మొదటివారం చేపట్టికొలతలు కొలిసి పేమెంట్ కు ఇబ్బందులు లేకుండా నేనున్నానని పతివాడ సత్యం, కోరాడ రాము, పత్తి గుల్ల అప్పలనాయుడు తదితరకూలీలు తెలియజేశారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ ను ఏ విధంగా తొలగించారో తెలియజేయాలని అడగ్గా జిల్లా అధికారులు దగ్గర సమాధానం ఉంది నేనేమీ చేయలేదని కూలీలకు తెలిపారు. డిమాండ్ పత్రాలను పరిశీలించగా నాలుగు గ్రూపులకే పని కల్పించినట్లు విలేకరుల పరిశీలనలో వెల్లడయింది. మస్టర్లు పేపర్లు పై అనాముకుడైన పత్తి గుల్ల రామకృష్ణ సంతకం కనిపించింది. కూలీలు అన్ని గ్రూపులకు పని కల్పించకుండా నాలుగు గ్రూపులకే ఎటువంటి మస్టర్ లేకుండా ఉచితంగా పని చేపట్టి కూలీలను ఆవేదనకు గురి చేశాడని ఏపీవో ముఖం చూడకుండా నానా మాట్లాడారు. ఈ డిమాండ్ పత్రాలతో సోమవారం గ్రీవెన్స్ కు వెళ్లి పిడి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఎక్కువమంది ఎస్సీ కూలీలు ఈ పనులు కు వచ్చి ఉన్నారని చేసిన పనికి పేమెంట్లు ఎవరు చేస్తారని గంటసేపు గందరగోళం చేశారు. అన్ని పంచాయతీల్లో డిమాండ్ ఇచ్చిన ప్రాప్తిన కూలీలకు మస్టర్ సోమవారము ఇవ్వవలసిన, బుధవారం, లేదా గురువారం మూడు రోజులు, నాలుగు రోజులు హాజరు ఫీల్డ్ అసిస్టెంట్లువేస్తున్నారని కూలీలు అంటున్నారు. అయితే జన్ని వలస గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడం వలన పనులు ఇవ్వడానికి ఇబ్బందికరంగా ఉందని ఏపీవో తెలియజేశారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం




### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్

మెరకముడిదాం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

2026-2027 విద్యా సంవత్సరమునకు గాను ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మోడల్ స్కూల్లలో ఆరవ తరగతిలో ప్రవేశం అయ్యేందుకు ప్రవేశ పరీక్ష కొరకు 12న నోటిఫికేషన్ పాఠశాల శాఖ విడుదల చేసింది అని ఈ పరీక్షను12-4-2026 తేదీన మండలంలో గల ఆయా మోడల్ స్కూల్ లో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ నిర్వహించనున్నట్లు ఎల్ కోట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలియజేశారు. ఈ పరీక్ష ఆన్లైన్ ద్వారా జరుగుతుంది 5వ తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఈ పరీక్ష నిర్వహించ బడుతుందని తెలిపారు. 5వ తరగతి విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ పాఠశాలలో బోధనా మాధ్యమం ఇంగ్లీషులోనే ఉంటుందని, బోధన కొరకు ఎటువంటి రుసుం పాఠశాలలో వసూలు చేయబడవని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్పష్టం చేసారు. ఓసి, బిసి కులాలకు చెందిన విద్యార్థులు 1-9-2014, 31-8-2016 మధ్య జన్మించి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అయితే 1-9-2012 నుండి 31-8-2016 మధ్య వయసు కలవారు ఉండాలన్నారు. దరఖాస్తు చేయగోరే విద్యార్థులు 2024 25- 2025- 26 సంవత్సరములలో గుర్తింపు పొందిన పాఠశాలలలో చదువుతూ 5వ తరగతి నుండి ప్రమోషన్ పొందే విద్యార్థులు అయి ఉండాలన్నారు. 23.2.2026 నుండి 3.3.2026 మధ్యలో www.cse.ap. gov.in, www.apms.aplss.inలో దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. బీసీ, ఓసి విద్యార్థులకు 200 రూపాయలు ప్రవేశము, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 125 రూపాయలను చెల్లించాలన్నారు. ఇతర వివరాల కొరకు జిల్లా లేదా మండల విద్యాశాఖ అధికారి వారిని సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయం



### జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరిక

కొమరాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

వినియోగదారులకు సరైన తూకాలు మరియు నాణ్యమైన సేవలు అందించాలని, లేకుంటే చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా గ్యాస్ ఏజెన్సీలు,పెట్రోల్ బంకులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జెసి మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని నిత్యావసర వస్తువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా సహించేది లేదన్నారు. నిరంతరం నిఘా ఉంచాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. మొదటగా లోకేష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీని జె.సి సందర్శించారు. ఈ సందర్భంగా గోడౌన్‌లోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, సిలిండర్ల నిల్వలను తనిఖీ చేశారు. నిర్ణీత ధర కంటే ఎక్కువ వసూలు చేసినా, తూకంలో తేడాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్‌తో పాటు మరికొన్ని పెట్రోల్ బంకులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జె.సి స్వయంగా పెట్రోల్, డీజిల్ నాణ్యతను మరియు తూకాలను పరీక్షించారు. ఇంధనంలో కల్తీ జరగకుండా ఎప్పటికప్పుడు డెన్సిటీ పరీక్షలు నిర్వహించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. బంకుల్లో వినియోగదారులకు అవసరమైన తాగునీరు, గాలి మరియు మరుగుదొడ్ల సౌకర్యం ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పౌరసరఫరాల శాఖ, తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంది

మక్కువ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని పలు అభివృద్ధి పనులకు మండల టిడిపి అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు శంకుస్థాపన చేశారు. మార్కొండ పుట్టి పంచాయతీ లో పాత గైసిల నుండి వీరడవలస వెళ్లే రహదారి 450 మీటర్లకు గాను 50 లక్షల రూపాయలతో, మార్కొండ పుట్టి తుండ ఆర్ అండ్ బి రహదారి నుండి కేంద్రుక గైసిల గ్రామం వరకు 270 మీటర్ల పొడుగు గల సిమెంట్ రహదారుకు సుమారు 30 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. మండల అధ్యక్షునితో పాటు స్థానిక ఎంపీటీసీ భాగ్యలక్ష్మి రహదారి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాడంగిలో స్కౌట్స్, గైడ్స్ సేవా స్ఫూర్తి ప్రదర్శన



బాడంగి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

స్థానిక బాడంగి పిఎంశ్రీ జడ్పీ పాఠశాలలో స్కౌట్స్ ఉద్యమ కారుడు రాబర్ట్ బడెన్ పావల్ జయంతి ఫిబ్రవరి 22న వరల్డ్ థింకింగ్ డే ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం స్కౌట్స్ మాస్టార్ కొల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో 3రోజులపాటు స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థులు సేవా స్ఫూర్తిని చాటుతూ వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు అందులో భాగంగా మొదటిరోజు ర్యాలీ, 2వరోజు వ్యాసరచన, డిబేట్ క్విజ్, 3వ రోజు సర్వమత ప్రార్థన నిర్వహించనున్నామని తెలిపారు మొదటి రోజు స్కౌట్స్ విద్యార్థులు బాడంగి ప్రధాన వీధులలో స్ట్రీట్ ర్యాలీ నిర్వహించి శాంతి, ఐక్యత, సామాజిక బాధ్యత వంటి సందేశాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. "సేవే మా లక్ష్యం దేశ సేవలో ముందుండాలి,బి ప్రిపేర్ వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. హెచ్ఎం సత్యన్నారాయణ మాట్లాడుతూ వరల్డ్ థింకింగ్ డే యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,సేవా మనోభావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి, సమాజ సేవలో ముందుంటామని విద్యార్థులు సంకల్పం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం : ఏఈ

లక్క వరపు కోట ఫిబ్రవరి 20 ప్రభాత వార్త

లక్క వరపు కోట మండలంలోని పలు గ్రామాలకు 21-02-2026 శనివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 13:00 వరకు విద్యుత్ మరమ్మత్తు కారణం గా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది అని ఎల్ కోట ఏ ఈ రామారావు తెలిపారు. జి సురేష్ బాబు . ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ ఆపరేషన్/విజయనగరం రూరల్ వారి ఆదేశాల మేరకు చెట్టు కొమ్మలు తొలగించడం మరియు కొత్త లైన్స్ 11కెవి గనివాడ ఫీడర్ మల్లీవీడు సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతుంది,అని కావున 11కేవీ గనివాడ ఫీడరు పై ఉన్నటువంటి విల్లేజ్ లకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది అని దీనివలన గనివాడ,రంగాపురం, దాసుళ్లపాలెం, వేచలపు వాణిపాలెం,జమ్మదేవిపేట మరియు గేడాలవాణిపాలెం గ్రామాలకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు ఏ ఈ తెలిపారు ప్రజలు అందరికి అంతరాయం కలుగును కావున సహకరించాలని ఏ ఈ తెలిపారు.

## ఏర్పాట్లు పరిశీలించిన ఉప కమిషనర్

మక్కువ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత రాష్ట్ర ప్రభుత్వ జాతరగా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి దేవస్థానం 2026 సంవత్సరం జాతర మహోత్సవంలు నాలుగు వారములు పూర్తి అయిన సందర్భంగా మిగతా 6 మంగళవారంలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవ కుండా తగు ముందస్తు జాగ్రత్తలు, తీసుకోవాలని విశాఖపట్నం దేవదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్ సుజాత తగుచూచనలును ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ కు తెలియజేశారు. శుక్రవారం ఉప కమిషనర్ చదురు గుడి, వనం గుడి ఆలయంలు సందర్శించి భక్తులకు దేవస్థానం కల్పిస్తున్న ఏర్పాట్లను పరిశీలించినారు. పటిష్ట మైన క్యూలైన్లు బారికెడులు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని తెలియజేశారు. ఆమెతోపాటు ఉప కమిషనర్ కార్యాలయం సూపరింటెండెంట్ విజయ్ కుమార్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి రాజారావు, ఆలయ చైర్మన్ నైదాన చిన తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో వాటర్ ట్యాంక్ మంజూరు



దత్తిరాజేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని పెదమానాపురం గ్రామ ఎస్సీ చర్చి కాలనీలో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని గ్రామ సర్పంచ్ గుటి వాడ సుందరమ్మ ఆర్డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణ్ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభిం చారు. గత డిసెంబర్ నెలలో పింఛన్ పంపిణీ కార్య క్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పెదమానా పురం గ్రామానికి విచ్చేసిన నేపథ్యంలో ఎస్సీ కాలనీవాసులు త్రాగునీటి సమస్య ఉందని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన రెండు నెలలోనే వాటర్ ట్యాంక్ మంజూరు చేశారని గ్రామస్తులు ఎస్సై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు మంత్రికీ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. మండల మహిళా అధ్యక్షురాలు గేదెల మంగ వేణి ఏఎంసి డైరెక్టర్ గంట వెంకట్ లక్ష్మి గ్రామ పార్టీ అధ్యక్షులు గాడి అప్పలనాయుడు యూనిట్ ఇన్చార్జి గేదెల రామసత్యం సీనియర్ నాయకులు గంట తులసినాయుడు గొట్టిపాటి వినోద్‌కుమార్ శివాజీ ప్రసాద్ పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలు అందించకుంటే చర్యలు తప్పవు

కొమరాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



వినియోగదారులకు సరైన తూకాలు మరియు నాణ్యమైన సేవలు అందించాలని, లేకుంటే చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొమరాడ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా గ్యాస్ ఏజెన్సీలు మరియు పెట్రోల్ బంకులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని నిత్యావసర వస్తువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా సహించేది లేదన్నారు. నిరంతరం నిఘా ఉంచాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. తూకంలో తేడాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంకుల్లో వినియోగదారులకు అవసరమైన తాగునీరు, గాలి మరియు మరుగుదొడ్ల సౌకర్యం ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం పెదకేర్జల,ఎండబద్ర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను కె ఆర్ బి పురం వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పౌరసరఫరాల శాఖ, తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెమీస్ కోసం 8 జట్ల సమరం

## నేటినుంచి సూపర్8 బిగ్‌ఫైట్ * సౌతాఫ్రికాతో భారత్ తొలిపోరు



ఆహ్మదాబాద్: టీ20 ప్రపంచకప్ సమరం సూపర్-8కు చేరుకుంది. జింబాబ్వే సంచలన విజయాలతో సూపర్8కు చేరుకోగా, ఫేవరెట్ జట్లలో ఒకటైన ఆస్ట్రేలియా అనూహ్యంగా ఇంటి దారి పట్టింది. ఈ ఒక్కటి తప్పితే గ్రూప్ స్టేజ్ పెద్దగా సంచలనాలు లేకుండా ముగిసింది. హాట్ ఫేవరేట్ జట్లన్నీ అలవోకగా సూపర్8కు చేరుకున్నాయి. ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్తాన్, నెదర్లాండ్స్ సంచలన విజయాలు సాధించలేక చతికిలపడ్డాయి. మిగతా క్రికెట్ కూనలు కెనడా, ఇటలీ, ఒమన్, యూఏఈ, ఐర్లాండ్, నేపాల్ లాంటి జట్లన్నీ గ్రూప్ స్టేజ్‌లోనే వెనుదిరిగాయి.

గ్రూప్-ఏ నుంచి హాట్ ఫేవరేట్ టీమిండియా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ నెగ్గింది. పాకిస్థాన్‌తో కలిసి సూపర్8 చేరింది. గ్రూప్-బి నుంచి జింబాబ్వే, శ్రీలంక.. గ్రూప్-సి నుంచి వెస్టిండీస్, ఇంగ్లాండ్... గ్రూప్-డి నుంచి దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు ముందంజ వేశాయి. గ్రూప్ స్టేజ్‌లో కొన్ని నామమాత్రపు మ్యాచ్‌లు టోర్నీకి హైప్ తీసుకురాలేకపోయాయి.

**నేటి నుంచి సూపర్8 మజా**

పొట్టి ప్రపంచకప్ సూపర్8కు చేరుకోవడంతో ఇక మ్యాచ్‌లన్నీ ఉత్కంఠ రేపనున్నాయి. ఈ మెగాటోర్నీలో అసలుసిసలైన టీ20 మజా నేటి నుంచి మొదలుకానుంది. సూపర్8కు చేరిన ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. సూపర్8 గ్రూప్-1లో భారత్‌తో పాటు సౌతాఫ్రికా, జింబాబ్వే, వెస్టిండీస్... సూపర్8 గ్రూప్-2లో శ్రీలంకతో సహా పాకిస్థాన్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్లు ఉన్నాయి. గ్రూప్-1 మ్యాచ్‌లు భారత్‌లో, గ్రూప్-2 మ్యాచ్‌లు శ్రీలంకలో జరుగుతాయి. గ్రూప్‌లో ఒక్కో జట్టు మూడు మ్యాచ్‌లు ఆడుతుంది. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్ చేరుతాయి.

**సౌతాఫ్రికాతో తొలి సమరం**

ఇవాళ కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో పాకిస్థాన్, న్యూజిలాండ్ మ్యాచ్‌తో సూపర్8 స్టేజ్ అసలుసిసలు పోరు మొదలుకానుంది. అతిథ్య భారత్..సూపర్8 తొలి మ్యాచ్‌లో ఆహ్మదాబాద్ వేదికగా ఆదివారం దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఫిబ్రవరి 26న చెన్నైలో జింబాబ్వేతో, మార్చి 1న కోల్‌కతాలో వెస్టిండీస్‌తో టీమిండియా తలపడనుంది.

**సెమీస్ వరకు పాక్‌తో ఫైట్ లేనట్లే**

చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ జట్లు మరోసారి తలపడితే చూడాలని ఇరుజట్ల అభిమానులు కోరుకుంటున్నారు. అయితే సూపర్8లో ఆ ఛాన్స్ లేదు. రెండు జట్లు వేర్వేరు గ్రూపుల్లో ఉండడమే దీనికి కారణం. సెమీస్‌కు భారత్, పాకిస్థాన్ చేరుకుని తమ గ్రూపుల్లో ఒకటి టాప్ ప్లేస్, మరోటి సెకండ్ ప్లేస్‌లో ఉంటేనే సాధ్యమవుతుంది.

**భారత్‌కు అసలైన సవాళ్లు**

డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా గ్రూప్ స్టేజ్‌లో ఇరగదీసింది. అమెరికాతో కాస్త చెమటోడ్చడం మినహాయిస్తే మిగతా మ్యాచ్‌లన్నీ ఈజీ విక్టరీలతో ముగించింది. ప్రస్తుత టీమిండియా ఫామ్ చూస్తే సెమీస్‌లోకి చేరడం ఈజీగానే కనబడుతోంది. అయితే సూపర్8 గ్రూప్-1లో సౌతాఫ్రికా, జింబాబ్వే, వెస్టిండీస్‌ల నుంచి అసలు సిసలు పరీక్ష ఎదురు చూసింది. ఇటు బ్యాటింగ్, అటు బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన కొనసాగించాల్సి ఉంటుంది. అయితే ఓ మ్యాచ్‌లో తడబడ్డా మరో రెండు మ్యాచ్‌ల్లో విజృంభిస్తే సెమీస్ ఛాన్స్ ఉంటుంది.

సెమీఫైనల్ చేరే జట్లపై మాజీ క్రికెటర్లు భిన్నమైన అంచనాలు వేస్తున్నారు. యుజ్వేంద్ర చాహల్, మహమ్మద్ కైఫ్ వంటి వారు భారత్, సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్లు టాప్ 4లో ఉంటాయని జోస్యం చెప్పారు.



# ఆసీస్ గెలుపు

పల్లీకల్: టీ20 ప్రపంచకప్ చివరి గ్రూప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాకు ఊరట విజయం లభించింది. ఒమన్‌పై 9 వికెట్లతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఒమన్ 16.2 ఓవర్లలోనే 104 రన్స్‌కు ఆలౌటైంది. వాసీమ్ అలీ 32 పరుగులతో ఒమన్ జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆడమ్ జంపా 4వికెట్లు.. గ్జేవియం, మాక్స్‌వెల్ రెండేసి వికెట్లతో కుల్చ కూల్చారు. 109 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ఒక వికెట్ కోల్పోయి మరో 62 బంతులుండగానే గెలుపొందింది. తొలి వికెట్‌కు కెప్టెన్ మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ ధాటిగా ఆడుతూ 93 పరుగుల భాగస్వామ్యం అందించారు. ఈ క్రమంలో మిచెల్ మార్ష్(33 బంతుల్లో 64 రన్స్) అర్ధ సెంచరీ సాధించాడు.ట్రావిస్ హెడ్ 19 బంతుల్లో 32 రన్స్ చేసి అవుటయ్యాడు. జోస్ ఇంగ్లీష్ అండగా మరో వికెట్ కోల్పోకుండా మిచెల్ మార్ష్ ఆసీస్‌కు విజయాన్ని అందించాడు. ఇప్పటికే టోర్నీకి దూరమైన ఆస్ట్రేలియా... 4మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో మూడో స్థానం పొందింది.



# దుబాయ్ ఓపెన్ టెన్నిస్ రుతుజా జోడీ ఓటమి

దుబాయ్: భారత మహిళల టెన్నిస్ డబుల్స్ నెంబర్‌వన్ రుతుజా భోస్తే.. దుబాయ్ ఓపెన్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. థాయ్ లాండ్ ప్లేయర్ పీంగ్‌టార్న్ జోడీగా బరిలోకి దిగిన రుతుజా... ప్రి క్వార్టర్ ఫైనల్లో కజకిస్తాన్-సెర్బియా జోడీ డానిలినా, క్రునిక్ చేతిలో పోరాడి ఓడారు. తొలి సెట్‌ను 3-6తో చేజార్చుకున్న రుతుజా జోడీ... రెండో సెట్‌లో నువ్వానేనా అన్నట్లుగా పోరాడింది. ట్రైబేకర్ వరకు జరిగిన రెండో సెట్‌లో ఒత్తిడికి లోనై 6-7తో ఓడింది. అంతకుముందు తొలి రౌండ్‌లో రుతుజా జోడీ 7-5, 6-2తో జపాన్-చైనీస్ తైపీ జోడీపై గెలుపొందింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిన రుతుజా జోడీకి 15లక్షల ప్రైజ్‌మనీతో పాటు 120 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# న్యూజిలాండ్, పాకిస్థాన్ సూపర్ ఫైట్





కొలంబో: టీ20 ప్రపంచకప్ సూపర్8 సమరంలో నేడు న్యూజిలాండ్‌తో పాకిస్థాన్ తలపడనుంది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియం ఈ మ్యాచ్‌కు వేదికకానుంది. రెండు జట్లు కూడా తమ తమ గ్రూప్‌ల్లో రెండో స్థానంతో సూపర్8కు వచ్చాయి.గ్రూప్ దశలో తక్కువ ర్యాంక్ జట్లపై సులభంగా గెలిచినా, ఎదురైన ఏకైక బలమైన జట్ల చేతుల్లో ఘోరంగా విఫలమయ్యాయి.

పాకిస్థాన్ జట్టు తమ మ్యాచ్‌లన్నీ శ్రీలంక వేదికగా ఆడడం ఆజట్టుకు అనుకూలించే అంశం. న్యూజిలాండ్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లన్నీ భారత్‌లో ఆడింది. వేదిక మార్పు ప్రధాన సవాలుగా నిలువనుంది. స్పిన్నర్లకు అనుకూలించే ప్రేమదాస స్టేడియంలో కివీస్‌లు చెమటోడ్చాల్సి ఉంటుంది. పాకిస్తాన్ తమ మ్యాచ్‌ల్లో స్పిన్నర్లను సమర్థంగా ఉపయోగించుకుంది. సాంట్నర్ నాయకత్వంలోని న్యూజిలాండ్ జట్టు బ్యాటింగ్‌లో పెద్ద మార్పులు చేయలేదు, ఫిన్ అలెన్, టిమ్ సైఫర్ట్, రచిన్ రవీంద్ర, ఫిలిప్స్ బ్యాటింగ్‌లో రాణిస్తే న్యూజిలాండ్‌కు తిరుగుండదు.

ఇక పాకిస్తాన్ టాప్ ఆర్డర్‌లో భారీ స్కోర్లు చేసే సామర్థ్యం ఉంది, బాబర్ ఆజమ్, సయీమ్ అయూబ్ ఫామ్‌లో లేకపోవడం సమస్యగా మారింది. మరోవైపు సాహిబ్‌జాదా ఫర్హాన్ పవర్‌ప్లేలో పరుగుల బాధ్యతను తీసుకున్నారు. మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ వైఫల్యం పాక్‌ను వెంటాడుతోంది. అబ్రార్ అహ్మద్ సూపర్8లో తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. సూపర్8 కీలక దశల్లో పాకిస్తాన్‌కు అత్యుత్తమ ప్రదర్శన అవసరం.

**జట్లు(అంచనా): పాకిస్తాన్:**ఫర్హాన్, సయీమ్, సల్మాన్‌ఆఘా (కెప్టెన్),బాబర్ ఆజమ్, నఫాయ్, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), నవాజ్/అష్రఫ్, సల్మాన్, ఉస్మాన్ తారిక్, అబ్రార్ అహ్మద్; **న్యూజిలాండ్:** సైఫర్ట్ (వికెట్ కీపర్), ఫిన్ అలెన్, రచిన్, గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్మన్, డారిల్ మిచెల్, సాంట్నర్ (కెప్టెన్),నీషమ్, మ్యాట్ హెన్రీ, ఇష్ సోదీ, జేకబ్ డఫీ.

# శివమ్ దూబే అసలైన క్లాస్

ముంబై: టీమిండియా ఆల్‌రౌండర్ శివమ్ దూబే జట్టు విజయాల్లో కీరోల్ పోషిస్తున్నాడు. ముఖ్యంగా జట్టు బ్యాటింగ్‌లో విఫలమైనపుడు జోరుచూపుతూ ఆదుకుంటున్నాడు.స్లాగ్ ఓవర్లలో పరుగుల వరద పారిస్తున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో మెరుపు బ్యాటింగ్‌తో అలరిస్తూ విలువైన బాట్స్‌మెన్‌గా ఎదిగాడు. ఎంతగా అంటే శివమ్ దూబే క్రీజ్‌లోకి వచ్చాడంటో మెరుపులు మెరిపిస్తాడు అన్నంతగా.

అహ్మదాబాద్ వేదికగా నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో శివమ్ దూబే 31 బంతుల్లోనే 4 ఫోర్లు, 6సిక్స్‌లతో 66 పరుగులతో చెలరేగాడు. సహచరులు రన్స్ చేయడానికి ఇబ్బంది పడిన వికెట్‌పై దూబే మాత్రం అలవోకగా పరుగులు సాధించాడు. బౌలింగ్‌లోనూ రెండు వికెట్లు పడగొట్టి ఆల్‌రౌండ్ షో చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు.పాక్‌తో మ్యాచ్‌లోనూ ఈ లెఫ్టాండ్ బ్యాట్స్‌మెన్ స్కోరు వేగం పెంచాడు. స్పిన్నర్లకు అనుకూలించిన ప్రేమదాస వికెట్‌పై చెలరేగాడు.17 బంతుల్లో 3 ఫోర్లు, ఓ సిక్స్‌తో 27 రన్స్ సాధించాడు. జట్టు స్కోరును 175కు చేర్చాడు. ఇదే పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అలాగే నమీబియాపై కూడా 16 బంతుల్లో ఓ ఫోర్, ఓ సిక్స్‌తో 23 విలువైన పరుగులు రాబట్టాడు. టీ20 ప్రపంచకప్‌కు ముందు సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లోని వైజాగ్ మ్యాచ్‌లో సిక్సర్ల జడివాన కురిపిస్తూ 23బంతుల్లోనే వాయువేగంతో 65రన్స్ చేశాడు.



సవాలుతో కూడిన పరిస్థితుల్లో బ్యాటింగ్ చేయడానికి ఇష్టపడతానంటున్న శివమ్ దూబే... ఒత్తిడిని పటాపంచలు చేస్తున్నాడు. సిక్సర్లు కొట్టడం ఇష్ట మైనప్పటికీ, పరిస్థితులను పట్టించుకోకుండా గుడ్డిగా ఆడలేనని శివమ్ దూబే స్పష్టం చేస్తున్నాడు. బౌలర్ మంచి బంతులు వేస్తున్నప్పుడు అంతే కసిగా ఆడడం తనకిష్టమని చెబుతున్నాడు.



# ఫ్యాషన్ దిగ్గజం ఎస్‌వోఎస్ యజమాని అనుమానాస్పద మృతి

బ్యాంకాక్, ఫిబ్రవరి 20: ఫ్యాషన్ దిగ్గజం ఏఎస్‌ఓఎస్ సహ వ్యవస్థాపకుడు క్వెంటిన్ గ్రిఫిత్స్ థాయ్‌లాండ్‌లో ఓ అపార్టుమెంట్‌లోని 17వ అంతస్తు బాల్కనీ నుంచి కిందపడి మృతి చెందారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు. పట్టాయాలోని అపార్ట్ మెంట్ నుంచి అనుమానాస్పద స్థితిలో కిందపడి మృతి చెందారు. పోలీసులు, మెడికల్ సిబ్బంది, ఎమర్జెన్సీ సర్వీస్ అధికారులు వచ్చి చూసేసరికి ఆయన నేలపై విగతజీవుడిలా కనిపించారు. ఆయన మరణానికి ముందు అపార్ట్ మెంట్‌లో ఎలాంటి ఘర్షణ లేదా గందరగోళ వాతావరణం కనిపించలేదని అధికారులు వెల్లడించారు. అయితే కుట్ర కోణాన్ని వారు తోసిపుచ్చలేదు. పోస్టుమార్టం నివేదిక అనంతరం ఆయన మృతికి కచ్చితమైన కారణం తెలుస్తుందని వెల్లడించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని పోలీసు అధికారులు వెల్లడించారు. క్వెంటిన్ గ్రిఫిత్స్ అదే అపార్ట్ మెంట్‌లో ఉంటున్నారు. 2000 సంవత్సరంలో ప్రారంభమైన ఏఎస్‌ఓఎస్ సంస్థ వ్యవస్థాపకుల్లో క్వెంటిన్ గ్రిఫిత్స్ ఒకరు. తర్వాత అది బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదిగింది. ఈ సంస్థ ఫ్యాషన్ ఉత్పత్తులను వినియోగించే వారిలో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా భార్య మిచెల్ ఒబామా కూడా ఉన్నారు. క్వెంటిన్ తన మొదటి భార్య నుంచి విడాకులు తీసుకున్న తర్వాత 2007లో థాయ్‌లాండ్‌కు మకాం మార్చారు.

ఆ తర్వాత థాయ్ మహిళను వివాహం చేసుకున్నారు. కొద్దికాలానికి ఆమెతో విడిపోయారు. క్వెంటిన్ గ్రిఫిత్స్‌కు ముగ్గురు సంతానం ఉన్నారు.

# ఎఐ టూల్స్‌పై పట్టులేని ఉద్యోగులకు ప్రమోషన్లు కట్

## ఎంప్లాయిస్‌కి యాక్సెంచర్‌సంస్థ డేంజర్ సిగ్నల్స్




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ప్రముఖ గ్లోబల్ కన్సల్టింగ్ దిగ్గజం యాక్సెంచర్, ప్రమోషన్ల అర్హతలో కృత్రిమ మేధ (ఏఐ)ను క్రమం తప్పకుండా ఉపయోగించడం ఒక కీలకమైన అంశంగా మార్చింది. సీనియర్ ఉద్యోగులు ఏఐ టూల్స్‌ను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని యాక్సెంచర్ సూచించింది. వాటి వినియోగం ఆధారంగా కూడా లీడర్‌షిప్ రోల్స్ అందుకుంటారని, లేదంటే ప్రమోషన్లు ఉండవని సంకేతాలు ఇచ్చింది. కంపెనీలు డిజిటల్ మార్పును వేగవంతంగా అందిపుచ్చుకుంటున్నాయి. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగం ఏఐని అందిపుచ్చుకుని మెరుగైన పనితీరును కనబరచాలని టెక్నాలజీ సంస్థలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో యాక్సెంచర్ ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించి ఈ కీలక సూచన చేసింది. సీనియర్ మేనేజర్లు, అసోసియేట్ డైరెక్టర్లకు కంపెనీ మెయిల్ ద్వారా ఈ సందేశం పంపించినట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. లీడర్‌షిప్ పాత్రలో ఎదగడానికి ఏఐ సాధనాలను క్రమం తప్పకుండా ఉపయోగించాలని స్పష్టం చేసింది. క్లయింట్లకు అత్యుత్తమ, వేగవంతమైన సేవలు అందించడానికి ఇది అవసరమని యాక్సెంచర్ భావిస్తోంది. యాక్సెంచర్ కొంతకాలంగా ఏఐపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఏఐతో రీస్కిల్ చేయడం సాధ్యంకాని ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. మరోవైపు, కంపెనీ ఏఐ ప్రణాళికలకు సిద్ధంగా లేని ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేయాలని గూగుల్ ఇటీవల తెలిపింది. ఇందుకోసం విరమణ ప్యాకేజీని కూడా ప్రకటించింది. అమెజాన్, మెటా, మైక్రోసాఫ్ట్ తదితర టెక్ దిగ్గజాలు కూడా గూగుల్ బాటలోనే పయనించాయి.

## వాణిజ్యం



# ఏప్రిల్‌నుంచి అమలులోకి ఇండోఅమెరికా ట్రేడ్‌డీల్!

## కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: భారత్ అమెరికాలమధ్య జరిగిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందం సంతకాలు మార్చిలో జరుగుతాయని, వచ్చే ఏప్రిల్ నుంచి అమలులోకి వస్తుందని వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్ పేర్కొన్నారు. అంతేకాకుండా భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పం దాలు ఇతర దేశాలతో కూడా చేసుకుందని, బ్రిటన్, ఒమన్ దేశాలతో జరిగిన ఒప్పందాలు కూడా ఏప్రిల్‌నుంచే అమలులోకి వస్తాయన్నారు. న్యూజిలాండ్‌తో జరిగిన ఒప్పందం మాత్రం ఈ ఏడాదిసెప్టెంబరునుంచి అమలవుతుందని కేంద్ర మంత్రి స్పష్టంచేసారు. ఈనెల 23నుంచి ఈ ఒప్పందంపరిధిలోని న్యాయపరంగా వచ్చే సమస్యలు,సవాళ్లను అధిగమించేందుకు వీలుగా ఉభయతారకంగా చర్చించేందుకు అమెరికా ప్రతినిధిబృందంతో చర్చలు జరుగుతాయన్నారు. అంతకుముందు ఈనెలలోనే భారత్ అమెరికాలు రెండు కూడా తాత్కాలిక వాణిజ్య ఒప్పందం నిర్మాణ క్రమంరూపకల్పన జరుగుతున్నదని, ఒప్పందం ఖరారయిందని ప్రకటించాయి. ఇందుకోసం అమెరికా మంత్రి మార్కో రుబియో కూడా భారత పర్యటనకు రానున్నట్లు తెలిపారు.

# ఎనిమిది కీలకరంగాల వృద్ధి 4% మాత్రమే

ముంబయి, ఫిబ్రవరి 20: భారత్‌లోని ఎనిమిది కీలకరంగాల సమిష్టి వృద్ధి జనవరిలో నాలుగుశాతానికి నమోదయింది. అంతకు ముందునెలలో 4.7శాతంనుంచి స్వల్పంగా తగ్గిందని వాణిజ్యమంత్రిత్వ శాఖప్రకటించింది. విద్యుత్ ఉత్పత్తి వృద్ధిలో మందగమనమే ఇందుకుకారణమని, డిసెంబరులో 6.3శాతం ఉంటే జనవరిలో 3.8శాతానికి పడిపోయిందని వాణిజ్యశాఖ తెలిపింది. సిమెంట్ ఉత్పత్తి 10.7శాతం పెరిగింది. దీనివల్ల నిర్మాణరంగ కార్యకలాపాలుపెరిగాయి. అంతకుముందునెలలో 13.5శాతంవరకూ ఉన్నప్పటికీ జనవరిలో తగ్గినా నిర్మాణరంగం ఊపందుకుంది. ఇక ఉక్కు ఉత్పత్తి 6.9శాతంనుంచి 9.9శాతానికి పెరిగింది. బొగ్గురంగం కూడా 3.6 గతనెలలోపెరిగితే జనవరిలో 3.1శాతం వరకూ ఉత్పత్తిని సాధించింది. ఇక ఎరువుల ఉత్పత్తివిభాగంలో కూడా 4.1శాతంనుంచి జనవరిలో 3.7శాతానికి పడిపోయింది. పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు నిలకడగా కొనసాగాయి. అంతకుముందునెలలో ఒకటిశాతం క్షీణించిన తర్వాత జనవరిలో మాత్రం బ్రేక్‌ఈవెన్ దిశగా కొనసాగడం కొంత ఊరటనిచ్చింది. అలాగే హెచ్‌ఎస్‌బిసి సేవలరంగ పిఎంఐ సూచీ 58.5పాయింట్లకుపెరిగింది. డిసెంబరు 58 పాయింట్లు మాత్రమే ఉన్న సేవలరంగ సూచీ జనవరిలో 58.5 పాయింట్లుగా నమోదయింది. కొత్త బిజినెస్‌లు, సుస్థిర దేశీయ అంతర్జాతీయడిమాండ్ పెరగడమే దీనికి కారణం. ఇక ఉద్యోగ నియామకాలు కూడా సేవలరంగ సంస్థలు పెంచాయి. బిజినెస్ విశ్వాసం కూడా మూడునెలల గరిష్టానికి పెరిగింది. ఫైనాన్స్, బీమారంగాలు వృద్ధికారకాలుగా నిలిచాయి. వీటికితోడు డిజిటల్ సేవలరంగం కూడా వృద్ధిలోకి వచ్చింది. అమెరికాలోఐఎస్‌ఎం సర్వీసెస్ పీఎంఐ జనవరి నెలకుగాను 53.8శాతంగా ఉంది.

# వారాంతంలో భారీ లాభాలతో సెన్సెక్స్,నిఫ్టీ



ముంబయి, ఫిబ్రవరి 20: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంకులు, మెటల్ రంగ షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడంతో సూచీలు రాణించాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 316 పాయింట్లు లాభపడి 82,814 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 116 పాయింట్లు పెరిగి 25,571 వద్ద ముగిసింది. రంగాల వారీగా చూస్తే, ఐటీ, మీడియా మినహా మిగిలినవన్నీ సెక్టార్లన్నీ లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ సూచీ 0.98 శాతం నష్టపోగా, పీఎస్‌యూ బ్యాంకింగ్ సూచీ 1.68 శాతం, మెటల్ సూచీ 1.25 శాతం చొప్పున లాభ పడ్డాయి. పవర్, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్‌ఎంసీజీ స్టాక్స్‌లో కూడా కొనుగోళ్ల ఆసక్తి పెరిగింది. మార్కెట్ ధోరణి మాత్రం ప్రతికూలంగా ఉంది. బిఎస్‌ఇలో 1917 షేర్లు లాభపడితే 2265 షేర్లు నష్టాల్లో ముగిశాయి. రోజు ప్రారంభంలో ఒడిదొడుకులకు లోనైన ప్పటికీ, తక్కువ స్థాయిల వద్ద నాణ్యమైన షేర్లను కొనుగోలు చేసేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడంతో మార్కెట్లు పుంజుకుయి. అమెరికా ఇరాన్ మధ్య భౌగోళిక ఉద్రిక్తతలు, మిశ్రమ అంతర్జాతీయ సంకేతాల కారణంగా సమీప భవిష్యత్తులో మార్కెట్ కొంత రేంజ్‌బౌండ్‌లోనే ఉండవచ్చని వారు అంచనా వేస్తున్నారు. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.02 శాతం బలపడి 90.99 వద్ద ముగిసింది. హిందాల్కో ఇండస్ట్రీస్ 3.21శాతం, ఎన్టీపీసి 2.64శాతం, ఎల్‌అండ్‌టి 2.33శాతం వంటివి నిఫ్టీలో మంచి బూస్ట్ ఇచ్చాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.44శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.19శాతం క్షీణించాయి. పాక్స్ సిలికా కూటమిలో భారత్ చేరినట్లు ప్రకటన వెలువడగానే టెక్నాలజీ షేర్లు ఊపందు కున్నాయి. విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 90.95గా నిలిచాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు 1.06శాతంపెరిగి రూ.1,56,441గా కొనసాగింది. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు ఏప్రిల్ సెటిల్‌మెంట్లు 41సెంట్లుపెరిగి 71.25డాలర్లుగా కొనసాగింది. ఇక కంపెనీలపరంగా నోవార్టిస్ 20శాతం, ఎబిబి ఇండియా 4.72శాతం, డీ డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ 13శాతం, సిఐఇ ఆటోమోటివ్ ఇండియా 1.68శాం, జైడస్ లైఫ్ సైన్సెస్ 0.08శాతం, పేస్ డిజిటెక్ 2.82శాతం, ఐఎఫ్‌జిఎల్ రిఫ్రాక్టరీస్ 0.20శాం పెరిగాయి.



# విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

## 725 బిలియన్ డాలర్లకు పెరిగిన నిల్వలు

ముంబయి, ఫిబ్రవరి 20: భారత్ విదేశీ కరెన్సీ ఖజానాకు భారీగా విదేశీ నిధులు వచ్చిపడ్డాయి. దీనితో 14.595 బిలియన్ డాలర్లు పెరిగాయి. మొత్తంగాచూస్తే విదేశీ కరెన్సీ ఖజాని 725 బిలియన్ డాలర్లుగా ఉందని ఆర్బీఐ ప్రకటించింది. జనవరి 30వ తేదీతో ముగిసినవారానికి సంబంధించి గణాంకాలను ఆర్బీఐ విడుదలచేసింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఔన్స్ బంగారం 5600 డాలర్లు చేరుతున్న దశలో బంగారం కొనుగోళ్లు కూడా ఆర్బీఐ భారీగానే జరిపింది. భారత్‌వద్దప్రస్తుతం 810 టన్నులకుపైగా బంగారం రిజర్వులున్నాయి. ఎక్కువశాతం భారతీయకుటుంబాలవద్దనే పసిడినిల్వలున్నట్లు ప్రపంచ పసిడిమండలిసైతం పేర్కొంది. భారత్ విదేశీ కరెన్సీ ఖజానాపరంగా ఐదో అతిపెద్దఫోరెక్స్ నిల్వలున్న దేశంగా నిలిచింది. ఫోరెక్స్ నిల్వలు ఆల్‌టైమ్ గరిష్టానికి అంటే 14.361 బిలియన్ డాలర్లు పెరిగి 723.774 బిలియన్ డాలర్లకు చేరాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.